


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## 18 నుంచి ఎమ్మెల్యేలకు క్రీడలు

- 20న సీఎం చేతులమీదుగా బహుమతులు
- స్పీకర్ అయ్యన్నతో చర్చించిన మంత్రి మండిపల్లి

5

# ఏపీ భూ ఆక్రమణ నిషేధ బిల్లు ఆమోదించండి

## గత ప్రభుత్వ భూదందాపై కేంద్రానికి సీఎం నివేదిక



- అమరావతికి 8 వరుసల ఔటర్ రింగ్ రోడ్డు
- వృధా జలాల వినియోగానికి అనుమతించండి
- కేంద్రాన్ని కోరిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ఒకేరోజు ముగ్గురు కేంద్ర మంత్రులతో సమావేశం
- రాష్ట్రంలో సమస్యలు వివరించి పరిష్కరించాలని విజ్ఞప్తి

2

*గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో చోటుచేసుకున్న భూఆక్రమణలు, అక్రమాల దందాను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాం. రాష్ట్రంలో పది కేసులు నమోదైతే అందులో ఆరు కేసులు భూవివాదాలకు సంబంధించినవేనన్న విషయాన్ని కేంద్రానికి వివరించాం. భూవివరాల కంప్యూటరీకరణ ప్రక్రియలో సరైన తనిఖీ, నియంత్రణ లేకపోవడంవల్ల పెద్దఎత్తున ఆక్రమణలు చోటుచేసుకున్నాయి. ప్రయివేట్ భూములను సైతం 22ఏ కింద చేర్చిన వైనాన్ని కేంద్రం దృష్టిలో పెట్టాం. ఈ పరిస్థితులను చక్కదిద్దడానికే -ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ (ప్రొహిబిషన్) యాక్ట్‌ను త్వరగా ఆమోదించాలని కోరాం. గుజరాత్‌లో ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు విజయవంతమైంది. ఏపీ రూపొందించిన ల్యాండ్ గ్రాబింగ్ బిల్లునూ త్వరగా ఆమోదించమని కోరాం. అలాగే రాష్ట్ర సమస్యలు, వివిధ అంశాలకు సంబంధించి కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమై పరిస్థితిని వివరించాం.*

- సీఎం చంద్రబాబు నాయుడు

## జిల్లాకో వర్సిటీ మా లక్ష్యం

- కలికిరి ఇంజనీరింగ్ కళాశాలకు యూనివర్సిటీ హోదాపై పరిశీలిస్తాం
- వన్‌మ్యాన్ కమిటీ రిపోర్టు వచ్చాక అధ్యాపక పోస్టుల భర్తీ
- అసెంబ్లీలో మంత్రి లోకేష్

## చదువుకునే బిడ్డలందరికీ తల్లికి వందనం

- మంత్రి నారా లోకేష్ స్పష్టీకరణ

4

## ఎవరెక్కడుండాలో నిర్ణయించేది ప్రజలే

- సాక్షి పత్రికలో స్పీకర్‌పై తప్పుడు రాతలు బాధాకరం
- శాసనసభలో మంత్రి నారా లోకేష్

## అహంకారానికి ప్యాంట్ షర్ట్ వేస్తే..

# అదే.. జగన్‌రెడ్డి!




- చట్టాన్ని ఉల్లంఘించి ప్రతిపక్ష హోదా ఇవ్వాలా?
- సీఎం, డిప్యూటీని కించపరిస్తే సహించేది లేదు
- విలువల గురించి విపక్షం మాట్లాడటం సిగ్గుచేటు
- సీఎంగా పనిచేసిన వ్యక్తి హుందాగా మాట్లాడాలి
- జగన్‌పై విరుచుకుపడిన ఐటీ మంత్రి లోకేష్
- అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి వ్యాఖ్యలు

3

*ప్రభుత్వం, బడ్జెట్, ఉపముఖ్యమంత్రి పవన్‌పై జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారా లోకేష్ మండిపడ్డారు. ఒక వ్యక్తిని కించపరిచేలా చేసిన వ్యాఖ్యలు చూసిన తర్వాత ఆయనకు విలువలు లేవని అర్థమైందని వ్యాఖ్యానించారు.*

## పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టండి

- ఐటీబీ బెర్లిన్ సదస్సులో మంత్రి కందుల దుర్గేష్
- ఏపీ పర్యాటకాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపు
- రెండోరోజూ తన బృందంతో జర్మనీలో బిజీ బిజీ

6




## నిరుపేదల మోములో చిరునవ్వు ఎన్టీఆర్ ట్రస్ట్

- తెలుగు రాష్ట్రాల్లో సేవా కార్యక్రమాలు
- ఏపీలోనూ మరింత చేరువయ్యేలా నూతన భవనం
- నేడు విజయవాడలో నిర్మాణానికి శంకుస్థాపన
- పాల్గొననున్న మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి
- తలసేమియా కేర్ సెంటర్, బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు

7

## సహజ వనరులను సద్వినియోగం చేసుకుందాం

- ఆర్థిక వ్యవస్థకు మైనింగే కీలకం
- తూర్పు కనుమలు, సీమలో అపార నిక్షేపాలు
- నిపుణులు, వర్సిటీ ప్రొఫెసర్లతో అడ్వైజరీ కమిటీ ఏర్పాటు
- ఏయూ జియాలజీ ప్రొఫెసర్లతో భేటీలో మంత్రి కొల్లు

7

# ఏపీ భూ ఆక్రమణ నిషేధ బిల్లు ఆమోదించండి

- గత ప్రభుత్వ భూదందాపై కేంద్రానికి సీఎం నివేదిక
- అమరావతికి 8 వరుసల అవుటర్ రింగ్ రోడ్డు
- వృధా జలాల వినియోగానికి అనుమతించండి
- కేంద్రాన్ని కోరిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ఒకేరోజు ముగ్గురు కేంద్ర మంత్రులతో సమావేశం
- రాష్ట్రంలో సమస్యలు వివరించి పరిష్కరించాలని విజ్ఞప్తి



న్యూఢిల్లీ (చైతన్య రథం): గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో చోటుచేసుకున్న భూఆక్రమణలు, అక్రమాల దందాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రం దృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్రంలోని పది కేసులు నమోదైతే అందులో 6 కేసులు భూవివాదాలకు సంబంధించినవే ఉంటున్నాయని ముఖ్యమంత్రి కేంద్రానికి విన్నవించారు. భూవివరాల కంప్యూటరీకరణ ప్రక్రియలో సరైన తనిఖీ, నియంత్రణ లేకపోవడంవల్ల పెద్దఎత్తున ఆక్రమణలు చోటుచేసుకున్నాయని, ప్రయివేట్ భూములను సైతం 22ఏ కింద చేర్చారని కేంద్రానికి నివేదించారు. బుధవారం ఢిల్లీలో పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అయ్యారు. రాష్ట్ర సమస్యలకు సంబంధించి కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రోడ్డు రవాణా– రహదారుల మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమై చర్చించారు. అనంతరం ఢిల్లీలో మీడియాతో సమావేశమై పలు అంశాలను వివరించారు. అమిత్ షాతో రాష్ట్రంలో గంజాయి రవాణాపై చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. గంజాయి సాగును సమర్థవంతంగా నియంత్రించేందుకు ఈగల్ దళాన్ని ఏర్పాటు చేసినట్టు వివరించగా..హోంమంత్రి అమిత్ షా ప్రశంసించినట్టు తెలిపారు. ఏపీ రాజకీయ పరిణామాలపై అమిత్ షాతో చర్చించానని,ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్డీయే ఎలాముందుకెళ్లాలనే అంశం ప్రధానంగా ప్రస్తావనకు వచ్చినట్టు చెప్పారు.ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు అంశంపై చర్చ జరిగిందన్నారు. గుజరాత్‌లో ల్యాండ్ గ్రాబింగ్ బిల్లును విజయవంతంగా అమలు చేశారని, ఏపీ రూపొందించిన ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు త్వరగా ఆమోదించాలని కోరినట్టు చెప్పారు. గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు మరో బిల్లు తీసుకువస్తున్నట్టు తెలిపారు. రెండు బిల్లుల గురించి చర్చించారు.

## ఆర్థిక పునరుజ్జీవనం

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిపై నిర్మలా సీతారామన్‌తో చర్చించానని, గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల రుణాలు, బకాయిల భారం తమపై వేసిందని చెప్పారు. అయినా రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వృద్ధి రేటు ఎలా పుంజుకుంది అనే అంశాన్ని ప్రస్తావించారు. మొత్తంమ్మీద వృద్ధి 12.94 శాతం ఉంటే అందులో ఒక్క వ్యవసాయ రంగంలోనే 15.86శాతం వృద్ధిని నమోదు చేసినట్టు నివేదించారు. సేవారంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, రుణాలపై ఆధారపడకుండా సంపదను సృష్టించడానికి స్థిరంగా 15 శాతం వృద్ధిరేటును సాధించాల్సిన అవసరాన్ని కేంద్రానికి వివరించామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.



## నదుల అనుసంధానంతో నీటి భద్రత

జలవనరుల నిర్వహణ చర్చల్లో మరో ముఖ్యమైన అంశంగా చంద్రబాబు వెల్లడించారు. నీటి వృధాను నివారించడానికి, రాయలసీమవంటి కరువు ప్రాంతాలకు సాగునీటిని అందించడానికి నదుల అనుసంధానం యొక్క ప్రాముఖ్యతను ముఖ్యమంత్రి కేంద్రమంత్రులకు వివరించారు. సమర్థవంతమైన నీటి పంపిణీని నిర్ధారించడం కోసం వంశధార, నాగావళి, గోదావరి, కృష్ణా పెన్నా నదులతోపాటు పోలవరం నుంచి గోదావరి జలాలను బనకచర్లకు అనుసంధానించాలని కేంద్రానికి ప్రతిపాదించారు.ప్రస్తుతం వృధాగా పోతున్న 200టీఎంసీ నీటిని వ్యవసాయం, తాగునీటి అవసరాలకు మళ్లించవచ్చని కేంద్రానికి నివేదించినట్టు చెప్పారు.

## తీరప్రాంత అనుసంధానం

మౌలిక సదుపాయాల అభివృద్ధిగురించి చర్చల్లో ప్రాధాన్యత లభించింది. 189కి.మీ. విస్తీర్ణంలో ఉన్న అమరావతి ఔటర్‌రింగ్ రోడ్డు పనులు చేపట్టి పూర్తిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరారు. హైదరాబాద్‌లో నిర్మించిన అవుటర్ రింగ్ రోడ్డు మాదిరిగానే 8వరుసల ఓఆర్ఆర్ అవసరమని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో తూర్పు బైపాస్ రోడ్డు యొక్క ప్రాముఖ్యతను చర్చించారు.శ్రీశైలంవద్ద ట్రాఫిక్ రద్దీని పరిష్కరించడానికి ఎలివేటెడ్ రోడ్ల నిర్మాణంతో సహా వివిధ పరిష్కారమార్గాలను ప్రతిపాదించారు. అలాగే వైజాగ్‌నుంచి మూలపేట తీరప్రాంత రహదారి, హైదరాబాద్‌నుంచి మచిలీపట్నం పోర్టుకు నేరుగా రహదారి నిర్మించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ప్రస్తుతం డీపీఆర్ సిద్ధం చేస్తున్నామన్నారు.

## అస్థవ్యస్థంగా గత ప్రభుత్వంలో పాలన

మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి గత ప్రభుత్వ పాలనలో తప్పిదాలను ఎత్తిచూపారు.మద్యం ఆదాయాన్ని 25సంవత్సరాలుగా తాకట్టు పెట్టారని విమర్శించారు. దక్షిణ భారతదేశంలో వృద్ధుల శాతం పెరగడం సవాలుగా మారిందని, ఇదే సమయంలో ఉత్తరప్రదేశ్, బీహార్‌వంటి రాష్ట్రాల్లో యువత జనాభా పెరగడం ఆయా రాష్ట్రాలకు అనుకూల అంశమని... జనాభా ధోరణులపై ఆందోళన వ్యక్తంచేశారు. జనాభా నియంత్రణకంటే దీర్ఘకాలిక జనాభా నిర్వహణ అవసరమన్నారు. ఎక్కువ మంది పిల్లలను కలిగిన కుటుంబాలకు ప్రోత్సాహకాలను ముఖ్యమంత్రి సమర్థించారు. హిందీ కమ్యూనికేషన్ ఒక సాధనంగా ఉండాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. కేంద్రం అనుసరిస్తున్న త్రిభాషా సూత్రానికి మద్దతు పలికారు. ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎనర్జీహబ్‌గా ఉందని,ఈ రంగంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయని చెప్పారు.కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకున్నారని, రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలను కైవసం చేసుకున్నామని చెప్పారు. ప్రజలు తమవైపే ఉన్నారనేందుకు ఈ ఫలితాలే నిదర్శనమన్నారు. అభివృద్ధి సంక్షేమం తమ ప్రధాన ధ్యేయమని, సంపద సృష్టించలేని వారికి సంక్షేమం పేరుతో పంచే హక్కు లేదన్నారు.





# చంద్రబాబును కలిసిన ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ



అమరావతి(చైతన్యరథం): ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీగా విజయం సాధించిన గాదె శ్రీనివాసులు నాయుడు బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబును ఉండవల్లిలోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తన విజయానికి అన్నివిధాలా సహకరించినందుకు సీఎంకు, కూటమికి శ్రీనివాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం ఆయనను అభినందించారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడంతోపాటు వారిని అన్నివేళలా గౌరవిస్తామని తెలిపారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి మంత్రి నారా లోకేష్ విశేషంగా కృషి చేస్తున్నారని, ప్రభుత్వ పాలసీల రూపకల్పన విషయంలో ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాకే నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, నాణ్యమైన బోధనకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు.

సీఎంను కలిసిన వారిలో బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ మాధవ్, పీఆర్‌టీ యూ రాష్ట్ర అధ్యక్షుడు మిట్టా కృష్ణయ్య, ఏపీ ఉపాధ్యా య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.బాలాజీ, ఆప్టా రాష్ట్ర అధ్యక్షుడు ఎ.జి.ఎస్.గణపతిరావు, ఎస్టీయూ విశాఖ జిల్లా కార్యదర్శి ఇ.పైడిరాజు, ఏపీటీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఎస్.సదాశివరావు, ఏపీటీఎఫ్ 1938 రాష్ట్ర సీపీఎస్ కన్వీనర్ గుజ్జల తిరుపాల్, గుంటూరు జిల్లా పీఆర్‌టీయూ అధ్యక్షుడు జీవీఎస్ రామకృష్ణ, రిటైర్డ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాశీవిశ్వేశ్వరరావు తదితరులు ఉన్నారు.



చైతన్యరథం

## అహంకారానికి ప్యాంట్ షర్ట్ వేస్తే..

# అదే.. జగన్‌రెడ్డి!

- చట్టాన్ని ఉల్లంఘించి ప్రతిపక్ష హోదా ఇవ్వాలా?
- సీఎం, డిప్యూటీని కించపరిస్తే సహించేది లేదు
- విలువల గురించి విపక్షం మాట్లాడటం సిగ్గుచేటు
- సీఎంగా పనిచేసిన వ్యక్తి హుందాగా మాట్లాడాలి
- జగన్‌పై విరుచుకుపడిన ఐటీ మంత్రి లోకేష్
- అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి వ్యాఖ్యలు



అమరావతి(చైతన్యరథం): అహంకారానికి ప్యాంట్, షర్ట్ వేస్తే జగన్‌రెడ్డిలా ఉంటుందని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ మండిపడ్డారు.అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. జగన్మోహన్‌రెడ్డి బాగా ఫ్రస్టేషన్‌లో ఉన్నారని నాకుఅర్థమైంది. అధికారంలో ఉన్నప్పుడు దౌర్జన్యాలు, అవినీతితో అడ్డగోలుగా వ్యవహరించారు. ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత నీతులు,విలువలు గురించి మాట్లాడటం ఆశ్చర్యంగా ఉంది. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి హుందాగా వాస్తవాలు మాట్లాడతారని మేం భావించాం. ఒక వ్యక్తిని కించ పరిచేవిధంగా జగన్‌రెడ్డి మాట్లాడారు. జగన్‌రెడ్డి వ్యాఖ్యలు చూసిన తర్వాత ఆయనకు విలువలు లేవని, ఏదీ రాదని అర్థమైంది. అధికారంలో ఉన్నప్పుడు ప్రజల్ని కలవలేదు. ప్రతిపక్షం లోకి వచ్చిన తర్వాత అసెంబ్లీకి రారు. ఎప్పుడూ దూరం గా బతకాలని కోరుకునే వ్యక్తి జగన్‌రెడ్డి అని మంత్రి లోకేష్ వ్యాఖ్యానించారు.

### పదవి కోసం తండ్రి శవం దగ్గరే సంతకాల సేకరణ

ముఖ్యమంత్రి పదవి కోసం తండ్రి శవాన్ని పక్కన పెట్టుకుని సంతకాలు సేకరించిన వ్యక్తి జగన్‌రెడ్డి. 2019 ఎన్నికల్లో సొంత బాబాయిని లేపేసి మాపై నిందమోపారు. ఈ రోజు ప్రభుత్వంపైన, బడ్జెట్‌పైన, ఉపముఖ్యమంత్రి పవన్‌పైన మాట్లాడినమాటలు చూస్తే చాలా ఆశ్చర్యంగా ఉంది. ఈ రోజు పరదాల ప్రభుత్వం పోయింది. బూతులు తిట్టే ఎమ్మెల్యేలూ పోయారు. ఎన్నడూ లేనివిధంగా ప్రజలు కోరుకున్నట్లు, ప్రజలకు అవసరమైన వాటిని బడ్జెట్‌లో పెట్టాం. ఎన్నికలకు ముందు వైనాట్ 175 అని పదేపదే చెప్పిన వ్యక్తికి ప్రజలు 11స్థానాలు కట్టబెట్టారు. ప్రజలే మీకు ప్రతిపక్ష హోదా ఇవ్వకూడదని నిర్ణయించుకున్నారు. అది ఇప్పటికీ ఆయన తెలుసుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. జగన్‌రెడ్డి వన్ డే ఎమ్మెల్యే. అసెంబ్లీ సమావేశాల మొదటి రోజు వచ్చి ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలని చెప్పి వెళ్లిపోతారు. మళ్లెప్పుడూ కనిపించరు.

### డిప్యూటీ సీఎంను జగన్ కించపర్చారు..

జగన్‌రెడ్డికి ప్రజలు ఎందుకు 11 స్థానాలిచ్చారో ఆలోచించాలి. సొంత చెల్లి, తల్లి, కార్యకర్తలే నమ్మడం లేదని ఆయన ఆలోచించుకోవాలి. బ్యాలెట్ ఎన్నికల్లో కూడా 67శాతం ఓట్లు కూటమి అభ్యర్థులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, రాజశేఖర్‌కు వచ్చాయి. ఈవీఎం అయినా బ్యాలెట్ అయినా గెలుపు కూటమిదే. అలాంటిది ఇవాళ ఉపముఖ్యమంత్రిని కించపరిచే విధంగా ఆయన మాట్లాడారు. మొన్నటి ఎన్నికల్లో జగన్‌రెడ్డికి వచ్చిన మెజార్టీ ఎంత, పవన్ మెజారిటీ ఎంత? వైసీపీ ఎన్ని సీట్లు వచ్చాయి, జనసేనకు ఎన్ని సీట్లు వచ్చాయో జగన్‌రెడ్డి ఆలోచించాలి. నోరుంది కదా అని తాను అనుకున్నదే కరెక్ట్, అధికారంలో ఉన్నవారిని కించపరిచే విధంగా మాట్లాడతాను, ఎగతాళి చేసేలా మాట్లాడతానని అనడం గర్హనీయమని లోకేష్ అన్నారు.

### గత ప్రభుత్వం రోడ్లపై గుంతలు పూడ్చలేదు

ఎన్నడూ లేనివిధంగా మనం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించుకున్నాం. ఎప్పుడూ రానివిధంగా ఏపీకి పెట్టుబడులు వస్తున్నాయి. టీసీఎస్, ఆర్సెల్లర్ మిట్టల్, ఎన్టీపీసీ గ్రీన్, రిలయన్స్ సీబీజీ ప్రాజెక్టులు కానీ.. ఇలా అనేక పెట్టుబడులు వస్తున్నాయి. గత ప్రభుత్వం కనీసం రోడ్లపై గుంతలు కూడా పూడ్చలేదు. ఎన్నడూ లేని సంక్షేమం కూడా చేస్తున్నాం. రూ.200 పెన్షన్‌ను రూ.2వేలు చేశాం. గత ప్రభుత్వం వెయ్యి పెంచేందుకు ఐదేళ్ల సమయం తీసుకుంటే.. మేం మొదటి నెలలోనే వెయ్యి పెంచాం. వికలాంగులకు రూ.6వేల పెన్షన్ అందిస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి నెలకు రూ.15వేలు కూటమి ప్రభుత్వం అందిస్తోంది. మూసేసిన అన్న క్యాంటీన్లు 198 ప్రారంభించాం. కోటి గ్యాస్ సిలిండర్లు కూటమి ప్రభుత్వం ఉచితంగా అందజేసింది. ఉచితంగా ఇసుక ఇస్తున్నాం. కేవలం లోడింగ్, రవాణ ఛార్జీలు మాత్రమే తీసుకుంటున్నారు. మధ్యాహ్న భోజన పథకం, సంక్షేమ హాస్టల్స్‌లో ఫైన్ రైస్ అమలు చేయబోతున్నాం. మే నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకం అమలుచేయనున్నామని లోకేష్ సమాధానమిచ్చారు.

### సీఎం,డిప్యూటీ సీఎంను కించపరిస్తే సహించేది లేదు

వైసీపీ ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ నిర్వహించ లేదు. డీఎస్సీపై మాట్లాడే అర్హత వైసీపీకి లేదు. గ్రాడ్యుయేట్ ఎన్నికల తర్వాత మాపైబాధ్యత పెరిగింది. వన్ మ్యాన్ కమిటీ నివేదిక వచ్చిన వెంటనే ఈ నెలలోనే డీఎస్సీ ప్రక్రియ ప్రారంభిస్తాం. ఇచ్చిన ప్రతి హామీ పద్ధతి ప్రకారం అమలుచేస్తున్నాం. ఇప్పటికైనా జగన్‌రెడ్డి వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి.ఎందుకు 11 సీట్లు వచ్చాయో బేరీజు వేసుకోవాలి. కార్యకర్తల వద్దకు వెళ్లితప్పులు తెలుసుకోవాలి. ఉప ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి గురించి మాట్లాడేప్పుడు ఆలోచించి మాట్లాడాలి. ప్రజలు వారిని గెలిపించారు. ఎవరికీ రాని మెజార్టీలతో గెలిచి ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రిగా ఉన్నారు. వారిని కించపరిచేలా మాట్లాడితే మేం సహించబోం. మేంకూడా గట్టిగానే మాట్లాడతాం. మేం మిమ్మల్ని వదిలిపెట్టేది లేదు. గౌరవం ఇచ్చిపుచ్చుకోవాలి. ఏదంటే అది మాట్లాడితే వినేది లేదని లోకేష్ హెచ్చరించారు.

### వైసీపీ హయాంలో ప్రభుత్వ పాఠశాలలకు 12 లక్షలమంది దూరం

అధికారంలో ఉన్నప్పుడు హెలికాప్టర్లలో తిరిగిన జగన్‌రెడ్డికి వాస్తవాలు తెలియదు. వైసీపీ హయాంలో 12 లక్షలమంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి దూరమయ్యారు. దీనిపై సమాధానం చెప్పాలి. ఐబీ స్కూల్స్ ఎక్కడా ఏర్పాటు చేయలేదు. వారి నుంచి రిపోర్ట్ తీసుకునేందుకు రూ.5 కోట్లు దుర్వినియోగం చేశారు. టోఫెల్ ఎక్కడా సక్రమంగా అమలు చేయలేదు. సీబీఎస్ఈ స్కూల్స్ తీసుకురాలేదు. సీబీఎస్ఈ పరీక్షల కోసం విద్యార్థులకు మాక్ టెస్టులు నిర్వహిస్తే 90శాతం మంది ఫెయిల్ అయ్యారు. దీంతో నేను భయపడ్డాను. మూడేళ్లు వాయిదా వేసి పిల్లలను సిద్ధం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. వాస్తవాలను జగన్‌రెడ్డి తెలుసుకోవాలి. చర్చ జరగాలంటే శాసనసభకు రావొచ్చు కదా అని హితవు పలికారు.

### చట్టాన్ని ఉల్లంఘించి ప్రతిపక్ష హోదా ఇవ్వాలా?

నేడు అసెంబ్లీ పరిసరాల్లో పోలీసులసంఖ్య తగ్గింది. ఎక్కడా పరదాలులేవు.ఎవరైనా ప్రశాంతంగా రావొచ్చు. పులివెందుల ఎమ్మెల్యేగా జగన్‌రెడ్డికి ఉన్న హక్కులు వినియోగించుకోవచ్చు. హౌస్‌కు రావొచ్చు. ప్రజా సమస్యలను ప్రస్తావించవచ్చు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి గెలిచిన తర్వాత ఆయనకు భయం పట్టుకుంది. బెంగుళూరు నుంచి ప్రత్యేక విమానంలో పరిగెత్తుకుంటూ వచ్చి ప్రెస్‌మీట్ పెట్టారు. రెండు రోజుల్లో మళ్లీ బెంగుళూరు వెళ్లిపోతారు. చట్టాన్ని ఉల్లంఘించి ప్రతిపక్ష హోదాఇవ్వమంటారా? జగన్‌రెడ్డికి చట్టాన్ని ఉల్లంఘించడం బాగా అలవాటు. అందుకే ఆయనపై అన్ని కేసులు ఉన్నాయి. పార్లమెంట్, అసెంబ్లీ రూల్ బుక్‌లో చాలా స్పష్టంగా 10శాతం సభ్యులు ఉండాలని చెప్తోంది. గతంలో జగన్‌రెడ్డి కూడా ఐదుగురు ఎమ్మెల్యేలను లాగేస్తే చంద్రబాబు గారికి ప్రతిపక్ష హోదా ఉండదని చెప్పారు కదా. శాసనసభలో వైసీపీకి రోల్ 11 కేటాయించాం. రోల్ 11లో 11 మంది కూర్చోవచ్చు. రమ్మనండి, చర్చిద్దాం. ప్రజలు నిర్ణయించిన సంఖ్య ప్రకారం వారికి టైం ఇస్తారు. మాట్లాడొచ్చు. ప్రతి సభ్యుడికీ స్పీకర్,డిప్యూటీ స్పీకర్ మైక్ ఇస్తున్నారని లోకేష్ స్పష్టం చేశారు.

### సొంత పార్టీ కార్యకర్తలనే జగన్‌రెడ్డి కలవడం లేదు

నేను కూడా పాదయాత్ర చేశా. నిరంతరం ప్రజల్లో ఉండాలని కోరుకుంటా. ఐదేళ్ల పాలనలో జగన్‌రెడ్డిని దాదాపు 20మంది వైసీపీ ఎమ్మెల్యేలే కలవలేక పోయారు. ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత కూడా సొంత కార్యకర్తలనే కలవడం లేదని ఎద్దేవా చేశారు.

### వైసీపీ పాలనలో 40 లక్షల మందికి ఉద్యోగాలిచ్చింది ఎక్కడ?

ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మేం హామీ ఇచ్చాం. ఇప్పటికే 6 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకున్నాం. తద్వారా 4లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పాం. నా స్పీచ్‌లో కూడా మాట్లాడటం జరిగింది. కౌన్సిల్‌లో కూడా చూపించడం జరిగింది. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఎన్నికంపెనీలు తీసుకు వచ్చారు, ఎంతమందికి ఉద్యోగాలు కల్పించారో సమాధానం చెప్పాలి. చెప్పుకునే స్థాయిలో ఒక్క కంపెనీ కూడా తీసుకురాలేదు. 40లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తే నిరుద్యోగ సమస్య ఎందుకుం టుంది? ఎవరికి, ఎక్కడ కల్పించారో వివరాలు ఇవ్వ గలరా? గాలి లెక్కలు చెబితే ఎలా? జగన్‌రెడ్డి పాలనలో కడప స్టీల్ ప్లాంట్ పనులు,పోలవరం పనులు, అమరావతి పనులు ఎందుకు ముందుకెళ్లలేదు? దీనిపై సమాధానం చెప్పాలి. ఎన్నడూ లేనివిధంగా ఏపీకి పెట్టుబడులు వస్తున్నాయి. మళ్లీ ఇన్వెస్ట్‌మెంట్ మ్యాప్‌పైకి ఏపీ వచ్చింది. ఒక్కో కంపెనీ గ్రౌండ్ చేసుకుంటూ వెళు‌న్నామని లోకేష్ స్పష్టం చేశారు.

### వాళ్లు చేసిన తప్పులే మెడకు చుట్టుకుంటున్నాయి

మేం ఎవరిపైన దాడి చేశామో జగన్‌రెడ్డి చెప్పాలి. జగన్‌రెడ్డి ఏపీలో స్వేచ్ఛగానే తిరుగుతున్నారు కదా. ఆయన గేటుకు మేం తాడు కట్టలేదు. ఆయన వాహనాలపై చెప్పులు వేయలేదు. ఆనాడు చంద్రబాబు పల్నాడు ప్రాంతానికి వెళ్తుంటే గేటుకు తాడు కట్టారు. మేం అందరం అమరావతిని సందర్శించేందుకు బస్సులో వెళ్తుంటే బస్సుపైకి వైసీపీ కార్యకర్త చెప్పు విసిరేశారు. ఫ్రీడమ్ ఆఫ్ ఎక్స్‌ప్రెషన్ అని డీజీపీ చెప్పారు. వారు చేసిన తప్పులే వారికి చుట్టుకుంటున్నాయి. దానికి మేమేం చేస్తాం? చట్టం తనపని తాను చేసుకుంటూ వెళ్తోందని లోకేష్ స్పష్టం చేశారు.

### జగన్‌కు ఛాన్సిస్తే సీబీఐని, సీఐడీని రద్దు చేస్తారు

వైసీపీని ప్రజలు ప్రతిపక్షంలో కూర్చొబెట్టారు. వారు హౌస్‌కు రావొచ్చు.మేం ప్రతిపక్షాలను ఎందుకు గుర్తించలేదు? చట్టాలను ఉల్లంఘించి ప్రతిపక్ష నేతగా గుర్తించాలని అనుకోవడం లేదు. రూల్స్‌పై మాకు గౌరవం ఉంది. జగన్‌రెడ్డికి ఛాన్స్ ఇస్తే ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్ తీసేస్తారు. సీబీఐని రద్దు చేస్తారు, సీఐడీని మూసేస్తారు. ఎందుకంటే ఆయన దందాకు అడ్డువస్తున్నారు కాబట్టి. రూల్ బుక్ ప్రకారం ప్రతిపక్ష హోదాకు 10శాతం సభ్యులుండాలి. ఒక్క ఓటుతో గెలిచినా గెలిచినట్లే. ప్రజలు నిర్ణయిస్తారు. 40శాతం ఓట్లు వచ్చాయి కాబట్టి హౌస్‌లోకి వస్తానంటే ఎలా? వ్యవస్థను అందరూ గౌరవించాలి కదా అని లోకేష్ ప్రశ్నించారు.

### ఆదాయం లేదని జగన్‌కు ఏ ఆత్మ చెప్పింది?

రాష్ట్రానికి ఆదాయం రావడం లేదని జగన్‌రెడ్డికి ఏ ఆత్మ చెప్పింది. ఆయనకు ఆత్మలతో మాట్లాడటం ఇష్టం. రాత్రికి ఆత్మలతో మాట్లాడి ఉదయం నిర్ణయం తీసుకుంటారు. వైసీపీ విధ్వంసం వల్ల ఆదాయం పడిపోయింది. దారితప్పిన రాష్ట్రాన్ని మేం తిరిగి గాడిలో పెట్టాం. ఇవాళ ఆదాయం పెరుగుతోంది. ఒకదాని తర్వాత ఒకటి సరిచేసుకుంటూ వస్తున్నాం. అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టు. కేంద్రం అమరావతికి రూ.15 వేలకోట్ల నిధులు కేటాయించింది. ఆ నిధులు మేం ఖర్చుపెడుతున్నాం. దానిపై వడ్డీగాని, టర్మ్ పేమెంట్‌గాని కేంద్రం చేస్తుంది. పోలవరానికి నిధులు మంజూరయ్యాయి. వైసీపీ హయాంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అవుతుందని చెప్పారు. ఈ రోజు కూటమి ప్రభుత్వం కలిసికట్టుగా పోరాడి విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ జరగకుండా చేసుకున్నాం. అదీ మా చిత్తశుద్ధి. కేంద్రం రూ.11వేల కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.2,800 కోట్లు వెచ్చించి విశాఖ ఉక్కును కాపాడుకున్నాం.అమరావతిపై జగన్‌రెడ్డి విధానమేంటో చెప్పాలి. ఒక రాజధానికి కట్టుబడి ఉన్నారా? లేక మూడు ముక్కలాట ఆడుతున్నారా? అని జగన్ రెడ్డిని సూటిగా ప్రశ్నించాలి.

### మద్యంలో అవినీతి చేయలేదని సొంత బిడ్డలపై జగన్‌రెడ్డి ప్రమాణం చేయగలరా?

గవర్నర్ స్పీచ్‌పైనా వైసీపీ సభ్యులు దుష్ప్రచారం చేశారు. అవాస్తవాలు చెప్పడం మాకు అలవాటు లేదు. సీపీఎస్‌ను జగన్‌రెడ్డి ఎందుకు రద్దు చేయ లేదు? సంపూర్ణ మద్యపాన నిషేధం హామీ ఎందుకు అమలు చేయలేదు? సొంత బినామీలను పెట్టుకుని అడ్డగోలుగా మద్యంపై డబ్బు సంపాదించారు. మద్యంలో అవినీతి చేయలేదని సొంత బిడ్డలపై జగన్‌రెడ్డి ప్రమాణం చేయగలరా? నేను సవాల్ చేస్తున్నా. పోలవరం విషయంలో ఎత్తు తగ్గిస్తున్నామని కేంద్రం ఎక్కడా చెప్పలేదు. 45.72 మీటర్లకే కట్టుబడి ఉన్నాం. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఎగ్గొట్టేందుకు పోలవరం ఎత్తు తగ్గించాలని వైసీపీ ప్రయత్నించిందని మంత్రి లోకేష్ వివరించారు.

### మేం ఎక్కడా పరదాలు కట్టుకుని తిరగడం లేదు

మేం ఎక్కడా పరదాలు కట్టుకుని తిరగడం లేదు. జగన్‌రెడ్డి మాదిరిగా 144 సెక్షన్ పెట్టుకుని బతకడం లేదు. నిరంతరం ప్రజల్లో ఉంటున్నాం. ప్రజాప్రతినిధులుగాని,సంఘాలుగానీ, ప్రజలు ఎవరైనా మమ్మల్ని కలిసే అవకాశం కల్పిస్తున్నాం. ప్రజాదర్బార్‌లు నిర్వహించి ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు అహర్నిశలు కృషిచేస్తున్నాం. ప్రతిపక్షంలో కూడా జగన్‌రెడ్డి సొంత కార్యకర్తలను కలవకుండా మాకు నీతులు చెబుతున్నారు. గ్రూప్-2 విషయంలో టైం కావాలని అడుగుతున్నారని ప్రభుత్వ బాధ్యతగా లేఖ రాశాం. షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తామని ఏపీపీ ఎస్సీ తెలిపింది. ఏపీపీ ఎస్సీ స్వతంత్ర ప్రతిపత్తిగల రాజ్యాంగబద్ధ సంస్థ. వారు నిర్ణయం తీసుకున్నారని మంత్రి లోకేష్ వెల్లడించారు.

# జిల్లాకో వర్సిటీ మా లక్ష్యం

- కలికిరి ఇంజనీరింగ్‌కు యూనివర్సిటీ హోదాపై పరిశీలిస్తాం
- వన్ మ్యాన్ కమిటీ రిపోర్టు వచ్చాక అధ్యాపక పోస్టుల భర్తీ
- అసెంబ్లీలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి లోకేష్

అమరావతి (చైతన్య రథం): ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు గతవైభవం తేవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి సంకల్పం. వచ్చే ఐదేళ్లలో ప్రపంచంలో టాప్ -100లో ఏపీ వర్సిటీ ఉండాలని నాకు టార్గెట్ ఇచ్చారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో 9వస్థానం నుంచి 3వస్థానానికి తేవాలని చెప్పారని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శాసనసభలో పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ... కలికిరిలో సుమారు రూ.650కోట్లతో ఇంజనీరింగ్ కళాశాల భవనాలు నిర్మించడం జరిగింది. హైవే నెం.75పై పెద్దఎత్తున ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంది. కలికిరి ఇంజనీరింగ్ కాలేజీని యూనివర్సిటీ స్థాయికి పెంచాలి. పూర్వం అన్ని యూనివర్సిటీలు తిరుపతిలో కట్టారు. కుప్పంలో ద్రవిడ యూనివర్సిటీ ఉందని తెలిపారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ... నెల్లూరు జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల లేదు. ఇంజనీరింగ్, ఫార్మా కాలేజీలు పెట్టి తమ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలని కోరారు. నెల్లూరులో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటుచేసి, ఆర్ట్స్ కోర్సులను ప్రవేశపెట్టండి. నెల్లూరు విక్రమసింహపురి యూనివర్సిటీలో 130 టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కొరత ఉంది. యూనివర్సిటీలో తాగునీటి సమస్య పరిష్కరించండి. హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. మంత్రి లోకేష్ సమాధానమిస్తూ... పీలేరులో పాదయాత్ర చేసినపుడు కిషోర్‌కుమార్‌రెడ్డి అక్కడ ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్న మౌలిక సదుపాయాలను చూపించారు. దీనిపై అధికారులతో చర్చించాం. అక్కడ యూనివర్సిటీ హోదా ఇచ్చే అంశాన్ని కిశోర్‌కుమార్‌రెడ్డితో చర్చించి ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటాం. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో జిల్లాకు ఒక యూనివర్సిటీ ఉండాలని మేం భావిస్తున్నాం. ఎఫిలియేషన్స్ ఎలా చేయాలనే విషయమై పూర్తిస్థాయి చర్చ అవసరం. పాఠశాల విద్యలో ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపడుతోంది. ఉన్నత విద్యలో పెద్దఎత్తున సంస్కరణలు తేవాలని భావిస్తున్నాం. యూనిఫైడ్ రూల్స్ తెస్తే ఎలా ఉంటుందనే విషయమై చర్చిస్తున్నాం. రూల్ ఆఫ్ కమిషనరేట్, ఉన్నత విద్యామండలి, కరికులమ్ ప్రక్షాళనపై లోతుగా అధ్యయనం చేస్తున్నామని చెప్పారు.

ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ... ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ



కళాశాలల్లో అడ్మిషన్లు తక్కువగా ఉన్నాయి. వీటిని బలోపేతం చేసి ఇండస్ట్రీ కనెక్ట్ ఎలా తీసుకురావాలనే అంశంపై దృష్టిసారించాం. మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు, ఆర్ట్స్ కోర్సులు ఎలా అమలు చేయాలనే విషయాన్ని చర్చిస్తాం. ప్రత్యేకించి ఆర్ట్స్ కోర్సుల్లో అడ్మిషన్లు, ప్లేస్‌మెంట్స్ తక్కువగా ఉన్నాయి. కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ కాకుండా ఇతర కోర్సుల్లో కూడా ఇండస్ట్రీ కనెక్ట్ చేసి ప్లేస్‌మెంట్ వచ్చేలా కృషిచేస్తాం. ఎయిడెడ్ విద్యాసంస్థల పరిరక్షణకు ప్రతిపక్షంలో ఉన్నపుడు మేం పెద్దఎత్తున పోరాడాం. గత ప్రభుత్వం ఎయిడెడ్ వ్యవస్థ రద్దు చేయాలని ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంది. దీనిపై విద్యార్థులు, ప్రజాసంఘాలు ధర్నాలు చేపడితే డిగ్రీ కాలేజీలోకి పోలీసులను పంపి లాఠీచార్జి చేయించారు. ఎంతోమంది ప్రముఖులతో పాటు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కూడా ఎయిడెడ్ కళాశాలలోనే చదివారు. వైసీపీ ప్రభుత్వ నిర్ణయంపై నాడు మేం పోరాటంవల్లే మూడు ఆప్షన్స్ ఇచ్చారు. అప్పుడు కూడా ఎయిడ్ అడగవద్దని చెప్పారు. ఎయిడెడ్ కాలేజీలకు ఒక ప్రత్యేకమైన పాలసీని తెచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం. దీనికి శాశ్వతమైన పరిష్కారం చూపాల్సి ఉంది. యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్స్, అసోసియేట్ ప్రొఫెసర్స్, ప్రొఫెసర్స్ కలిపి 4330మంది అధ్యాపక పోస్టులకుగాను ప్రస్తుతం 1048 మాత్రమే ఉన్నారు. 3282 ఖాళీలను భర్తీచేయాల్సి ఉంది. ర్యాంకింగ్స్ మెరుగుపడాలంటే ఖాళీలను భర్తీ చేయాల్సి ఉంది. వన్ మ్యాన్ కమిటీ రిపోర్టు వచ్చిన వెంటనే న్యాయపరమైన చిక్కులను తొలగించి ఖాళీలను భర్తీచేస్తామని మంత్రి లోకేష్ చెప్పారు. ఎయిడెడ్ విద్యాసంస్థల్లో పోస్టులు అమ్మకానికి పెట్టకుండా చర్యలు తీసుకోవాలని బుచ్చయ్యచౌదరి కోరగా, ప్రభుత్వ రిక్రూట్‌మెంట్ తర్వాత కొత్త ఎయిడెడ్ పాలసీలో అటువంటివి జరగకుండా చూస్తామని మంత్రి లోకేష్ చెప్పారు.

## ఎవరెక్కడుండాలో నిర్ణయించేది ప్రజలే

- సాక్షి పత్రికలో స్పీకర్‌పై తప్పుడు రాతలు బాధాకరం
- శాసనసభలో విద్య, ఐటిశాఖల మంత్రి నారా లోకేష్

అమరావతి (చైతన్య రథం): చట్టసభలు చూస్తూ పెరిగినవాణ్ని. చిన్నవయసులో చట్టసభలను చూశాను. అప్పట్లో వ్యక్తిగత దూషణలు ఉండేవి కావు. ప్రజలకు ఏమి కావాలో దానిపైనే చర్చలు జరిగేవని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. వైసీపీకి ప్రతిపక్ష హోదా అంశంలో సాక్షి తప్పుడు రాతలపై మంత్రి లోకేష్ స్పందిస్తూ... చట్టసభల్లో ఇది నాకు రెండో అవకాశం. తొలిసారి శాసనసభకు వచ్చా. ఇటీవల ప్రతిపక్ష సభ్యులు బాధ్యత చూపకుండా గవర్నర్ ప్రసంగాన్ని డిస్టర్బ్ చేసి వెళ్లారు. గతంలో మేం నిరసన తెలియజేసినపుడు బెంచిలవద్దే ఉండి ధర్నా చేశాం. పోడియం వద్దకు రాలేదు. మేం ఎప్పుడూ లక్ష్మణరేఖ దాటలేదు. నేను అసెంబ్లీలో కొత్త మెంబర్‌ని. పార్లమెంటులోని 121సి నిబంధన ప్రకారం ప్రతిపక్ష హోదాకు టోటల్ నెం.లో 1/10 ఉండాలని స్పష్టంగా ఉంది. అసెంబ్లీ కండీషన్స్ ఫర్ రికగ్నిషన్‌లో కూడా ఈ విషయం పొందుపర్చారు. జగన్మోహన్‌రెడ్డి 13, జూన్, 2019న అసెంబ్లీలో మాట్లాడుతూ... చంద్రబాబుకు 23మంది సభ్యులున్నారు. 5గుర్ని లాగేస్తే ఆయనకు ప్రతిపక్ష స్టేటస్



కూడా ఉండదని సభ సాక్షిగా వ్యాఖ్యానించారు. స్పీకర్‌పై వ్యక్తిగత ఆరోపణలు చేయడం హౌస్ పరువు తగ్గిస్తుంది. సాక్షి పత్రికలో తప్పుడు రాతలు బాధాకరం. ఎవరు ఎక్కడ ఉండాలో ప్రజలే నిర్ణయిస్తారు. ప్రజాప్రతినిధులుగా ప్రజలు తరపున పోరాడాల్సి ఉంది. జగన్మోహన్‌రెడ్డికి ఉప ముఖ్యమంత్రి కంటే ఎక్కువగా జడ్ ప్లస్ సెక్యూరిటీ ఇచ్చాం. ప్రభుత్వం ఎక్కడా వ్యక్తిగత కక్షలకు వెళ్లడం లేదు. చట్టాన్ని ఉల్లంఘించడం, దానిని హౌస్‌పైన రుద్దడం బాధాకారం. ఎవరు అధికారంలో ఉన్నా ఇది కరెక్టు కాదు. చట్టసభల్లో అర్థవంతమైన చర్చలు జరిగితేనే ప్రజలకు మేలు జరుగుతుందని మంత్రి లోకేష్ అన్నారు.

## చదువుకునే బిడ్డలందరికీ తల్లికి వందనం

శాసనసభలో మంత్రి నారా లోకేష్ స్పష్టీకరణ

అమరావతి (చైతన్య రథం): తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతోందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శాసనసభలో వైసీపీ సభ్యులు పంపిన ప్రశ్నకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ... తల్లికి వందనం పథకానికి సంబంధించిన గైడ్ లైన్స్ త్వరలో ఇస్తాం. బడ్జెట్‌లో రూ.9407 కోట్లు ఈ పథకానికి కేటాయించాం. గత ప్రభుత్వంలో వారు ఏడాదికి రూ.5,540 కోట్లు కేటాయించారు, గతంతో పోలిస్తే ఇది 50శాతం అధికం. ఎన్నికలకు ముందుకు బాబు సూపర్ -6 అనే కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాం. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తల్లికి వందనం పథకాన్ని ఆనాడు చంద్రబాబు ప్రకటించారు. భారతదేశంలో రీప్లేస్‌మెంట్ రేట్‌లో తమిళనాడు తర్వాత స్థానంలో ఏపీలో ఉంది. మే నెలలో తప్పనిసరిగా ఇంటిలో ఎంతమంది చదువుకునే బిడ్డలుంటే అంతమందికీ పథకాన్ని వర్తింపజేస్తామని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కుమారుడి వివాహ వేడుకకు హాజరైన బాబు, లోకేష్

విజయవాడ (చైతన్య రథం): పెనమలూరు టీడీపీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కుమారుడి వివాహ వేడుకకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ వేర్వేరుగా హాజరయ్యారు. విజయవాడ కానూరులోని వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన రిసెప్షన్‌కు హాజరై నూతన వధూవరులు వెంకట్రామ్, రితికలను ఆశీర్వదించారు. వైవాహిక జీవితంలోకి అడుగుపెడుతున్న నూతన దంపతులకు ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆశీర్వాదం అందించారు. ఐటీ మంత్రి నారా లోకేష్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.









# పారిశ్రామిక వర్గాల్లో కూటమిపై ప్రగాఢ విశ్వాసం

## అసెంబ్లీ, కౌన్సిల్‌లో మంత్రి టీజీ భరత్

అమరావతి(చైతన్యరథం): పారిశ్రామిక వర్గాల్లో తమ ప్రభుత్వం బలమైననమ్మకాన్ని కలిగించిందని మంత్రి టీజీ భరత్ అన్నారు. అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే ఏ విషయంపైనైనా ముందుకువెళ్లే ఆస్కారం దొరికిందని పారిశ్రామికవేత్తలే చెప్పారన్నారు. ఇండియాలో ఎక్కడైనా పరిశ్రమలు పెట్టండి కానీ, ఏపీలో పెట్టవద్దని ప్యారిస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో గత పాలకులు మాట్లాడటం సిగ్గుచేటన్నారు. గత ఎనిమిది నెలల్లో పారిశ్రామికవర్గాల్లో తమ ప్రభుత్వం విశ్వాసాన్ని కలిగించిందన్నారు. సుమారు 6.5 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారన్నారు. లక్షల ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయన్నారు. చాలామంది సభ్యులు పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పించాలని, పరిశ్రమలు తెప్పించాలని కోరుతున్నారన్నారు. సభ్యులు విజయ్ కుమార్‌రాజు, యార్లగడ్డ వెంకట్రావు, కృష్ణ చైతన్య, ఈశ్వరరావు



చెప్పిన అంశాలను తాను, తమ ప్రిన్సిపల్ సెక్రెటరీ నోట్ చేసుకున్నామని.. దాన్ని పారిశ్రామికవేత్తలతోనూ, మా సమీక్షలలో కచ్చితంగా చర్చించి ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటామని మంత్రి టీజీ భరత్ స్పష్టం చేశారు.

అంతకుముందు శాసన మండలిలో భరత్ మాట్లాడారు. ముందుగా ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. కేంద్ర ప్రభుత్వ మౌలిక సదుపాయాల అభివృద్ధిగ్రాంటుక్రింద రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటును విడుదల చేయకపోవడంవల్ల పెండింగ్‌లో ఉన్న కొన సాగుతున్న పనుల వివరాలు ఏంటని అడిగారు. అలాంటివి ఏమీలేవని మంత్రి తెలిపారు. దీంతోపాటు పశ్చిమ గోదావరి జిల్లాలోని తణుకు(టెట్లీ) ఇండస్ట్రీయల్ ఎస్టేట్ పనులు మధ్యలో నిలిచిపోయాయా? అని అడగ్గా.. మొత్తం ప్రాజెక్ట్ వ్యయం రూ.10.10 కోట్లని, ఇప్పటివరకు రూ.3.17కోట్లు వెచ్చించామని, పనులు జరుగుతున్నాయన్నారు. పెట్టుబడిదారులకు భూముల కేటాయింపు విషయంలో ప్రభుత్వం తరుపున పూర్తిసహకారం ఉందన్నారు. ఇప్పటికే ఉన్న కంపెనీలకు సైతం ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని అడిగి తెలుసుకొని పరిష్కరించే విధంగా తాము ముందుకు వెళ్తున్నట్టు భరత్ వెల్లడించారు.

# 18 నుంచి ఎమ్మెల్యేలకు క్రీడలు, సాంస్కృతిక పోటీలు

- 20న సీఎం చేతులమీదుగా బహుమతులు
- స్పీకర్ అయ్యన్నతో చర్చించిన మండిపల్లి



అమరావతి(చైతన్యరథం): స్పీకర్ అయ్యన్నపాత్రుడితో ఆయన చాంబర్‌లో రవాణా, యువజన, క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, శాప్‌చైర్మన్ రవి నాయుడు, ఎండీ గిరీషా సమావేశమయ్యారు. ఈనెల 18 నుంచి 20 వరకు ఎమ్మెల్యేలకు క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణపై చర్చించారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా మార్చి 18, 19, 20తేదీల్లో ఎమ్మెల్యేల కోసం క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలనే ఉద్దేశంతో పాత సంప్రదాయాన్ని పునరుద్ధరించనున్నట్లు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ సందర్భంగా తెలిపారు. ఈ పోటీలు రాజకీయ ఒత్తిడిని తగ్గించడంతో పాటు సభ్యుల్లో స్నేహభావాన్ని పెంపొందించేందుకు ఉపయోగపడతాయన్నారు. పురుష ఎమ్మెల్యేల కోసం క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ పోటీలు, మహిళా ఎమ్మెల్యేల కోసం బ్యాడ్మింటన్, త్రో బాల్, టెన్నీకాయిట్, టగ్ ఆఫ్ వార్, వంద మీటర్ల పరుగు పందెం వంటి క్రీడలు నిర్వహించడంపై చర్చించారు. అలాగే పాటలు, నాటకాలు, స్కిట్లు, నృత్యం, ఏకపాత్రాభినయం వంటి సాంస్కృతిక కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. మార్చి 20న సీఎం చంద్రబాబు చేతులమీదుగా బహుమతుల ప్రదానం చేయాలని నిర్ణయించారు. ఈ పోటీలు ఉత్సాహభరితంగా సాగాలని, ప్రతి ఒక్క ఎమ్మెల్యేపాల్గొనాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కోరారు. ఈ సమావేశం లో విప్ గణబాబు, ఎమ్మెల్యేలు కె.ఎస్. ఎన్.ఎస్. రాజు, ఆదిరెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆ ఖర్చంతా విజయసాయి కుమార్తెనుంచి రాబట్టాలి

## భీమిలి బీచ్ వ్యవహారంపై హైకోర్టు ఆదేశం




అమరావతి (చైతన్య రథం) విశాఖపట్నంలోని భీమిలి బీచ్ వద్ద అక్రమ నిర్మాణాలపై ఏపీ హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. సీఆర్‌జెడ్ నిబంధనలకు విరుద్ధంగా గోడ నిర్మాణం చేపట్టడంపై ఉన్నత న్యాయస్థానం ఆగ్రహించింది. విజయసాయి కుమార్తె నేహారెడ్డి వ్యాపార భాగస్వామిగా ఉన్న కంపెనీపైనా న్యాయస్థానం మండిపడింది. కంపెనీపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని అధికారులను ఆదేశించిన న్యాయమూర్తి.. అలా చేస్తేనే క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి వీలుంటుందని పేర్కొన్నారు.

బీచ్‌లో గోడ తొలగించి ఆరు అడుగుల పునాదిని అలాగే వదిలేయడం సరికాదు. గోడవల్ల కలిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలి. గోడ కూల్చివేత ఖర్చు, పర్యావరణ నష్టం నేహారెడ్డి కంపెనీ నుంచి రాబట్టాలి అని న్యాయమూర్తి ఆదేశించారు. భీమిలి వద్ద 4 రెస్ట్రో బార్ల అక్రమ నిర్వహణపై దాఖలైన పిల్‌పైనా హైకోర్టులో విచారణ జరిగింది. బార్లపై సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. తదుపరి విచారణను న్యాయస్థానం మూడు వారాలకు వాయిదా వేసింది.

## అమరావతి నిర్మాణంలో

# ప్రజలపై భారం ఉండదు

### స్పష్టం చేసిన మంత్రి నారాయణ



అమరావతి (చైతన్యరథం): రాజధానిపై వైకాపా అధినేత జగన్ వ్యాఖ్యలు వింతగా ఉన్నాయని మంత్రి నారాయణ అన్నారు. రూ.63వేల కోట్లతో రాజధాని అమరావతి నిర్మాణం చేపట్టనున్నట్టు మంత్రి తెలిపారు. రాజధాని నిర్మాణానికి బడ్జెట్‌లో రూ.6వేల కోట్లు కేటాయించినట్టు చెప్పారు. 1200 ఎకరాలు వివిధ సంస్థలకు కేటాయిస్తున్నట్టు తెలిపారు. రాజధాని నిర్మాణంలో ప్రజలపై భారం ఉండదని, వైకాపా నేతల మాటలు ప్రజలు నమ్మొద్దని విజ్ఞప్తిచేశారు. ప్రపంచంలోని అత్యుత్తమ ఐదు నగరాల్లో ఒకటిగా అమరావతిని తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. రూ.64 వేల కోట్లతో ఐదు వేల ఎకరాలలో రాజధాని నిర్మిస్తామని, ఇప్పటికే రూ.50వేల కోట్ల పనులకు టెండర్లు పిలిచామన్నారు. 217 కిలో మీటర్లలో నిర్మించే రాజధానిలో ప్రజలపై ఎలాంటి భారం ఉండదన్నారు. 5 వేల ఎకరాలను లాండ్ పూలింగ్ ద్వారా సేకరించామని, రాజధాని నిర్మాణానికి హడ్కో, ప్రపంచ బ్యాంక్, ఏడీబీ తదితర బ్యాంక్‌ల నుండి అప్పు తీసుకుంటామన్నారు. వెయ్యినుంచి 1200 ఎకరాలు అంతర్జాతీయ యూనివర్శిటీలు, పాఠశాలలు, సంస్థలకు కేటాయించామని, రాజధాని విషయంలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా ఉంటామని నారాయణ స్పష్టం చేశారు.

# రూ.5.50 కోట్ల డైట్ బకాయిలు విడుదల

- మైనారిటీ సంక్షేమ వసతిగృహాలకు చెల్లింపు
- న్యాయ, మైనార్టీ సంక్షేమ మంత్రి ఫరూక్



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలోని మైనారిటీ సంక్షేమ వసతిగృహాలకు సంబంధించి పెండింగ్ డైట్ బకాయిల చెల్లింపులు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.5.50 కోట్లు విడుదల చేసిందని న్యాయ, మైనార్టీ సంక్షేమ మంత్రి ఫరూక్ ఒక ప్రకటనలో తెలిపారు. 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి డైట్ బకాయిల చెల్లింపులకోసం నిధులను విడుదల చేసినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి చెల్లింపులు ఏపీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా చెల్లించడం జరుగుతుందని వివరించారు.

# ఎంపీహెచ్‌ఏలపై సానుకూల వైఖరి

- సుప్రీంకోర్టు తీర్పు అనుసరించే తుది నిర్ణయం
- మండలిలో మంత్రి సత్యకుమార్ యాదవ్



అమరావతి(చైతన్యరథం): వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖలో ఒప్పంద ప్రాతి పదికపై నియమించిన ఎంపీహెచ్ఏ (మేల్) పారామెడికల్ సిబ్బంది తొలగింపు వ్యవహారంలో ప్రభుత్వం సుప్రీంకోర్ట్ తుది తీర్పునకు లోబడి వ్యవహరిస్తుందని వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. బుధవారం మండలిలో సభ్యులు పాల వలస విక్రాంత్, ఇసాక్ బాషా అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. మల్టీపర్పస్ హెల్త్ వర్కర్లు గత కొన్ని దశాబ్దాలుగా వైద్య ఆరోగ్య శాఖలో సేవలందిస్తూ ప్రజారోగ్య పరిరక్షణలో కీలక భూమిక పోషిస్తున్నారని చెప్పారు. వీరి విషయంలో ప్రభుత్వం కూడా సానుకూల వైఖరినే అనుసరిస్తుందని వివరించారు.

# వివేకా హత్యకేసులో కీలక సాక్షి రంగన్న మృతి

కడప (చైతన్య రథం): మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో ప్రత్యక్ష సాక్షి వాచ్‌మెన్ రంగన్న మృతి చెందారు. కడప రిమ్స్‌లో చికిత్స పొందుతూ బుధవారం కన్నుమూశారు. 85 ఏళ్ల రంగన్న వయసురీత్యా పలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇవాళ మధ్యాహ్నం తీవ్ర అస్వస్థతకు గురవడంతో పోలీసులు రంగన్నను ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు.

2019 మార్చి 15న పులివెందులలో వివేకానందరెడ్డి హత్యకు గురైన విషయం విదితమే. అప్పట్లో వివేకా ఇంటివద్ద వాచ్ మెన్‌గా పనిచేసిన రంగన్న సీబీఐకి వాంగ్మూలమిస్తూ పలుకీలక అంశాలు బయటపెట్టారు. హత్య కేసులో కీలక సాక్షిగా నమోదు చేసిన సీబీఐ ఛార్జిషీట్‌లో సైతం పలు అంశాలు పేర్కొంది. కేసు విచారణ సమయంలో కీలకంగా ఉప యోగపడే రంగన్న మృతి చెందడం తీవ్ర చర్చనీయాంశమైంది.

# జూన్ నాటికి కడప-రేణిగుంట హైవే పనులు

## అటవీ అనుమతుల్లో జాప్యంతోనే ఆలస్యం - మండలిలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సమాధానం

అమరావతి(చైతన్యరథం): శాసనమండలిలో కడప - రేణిగుంట నూతన జాతీయ రహదారుల పనుల విషయమై ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి, దువ్వారపు రామారావు, బి.తిరుమలనాయుడు అడిగిన ప్రశ్నలకు రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సమాధానమిచ్చారు. కడప రేణిగుంట కొత్త జాతీయ రహదారి పనులు ఇంకా ప్రారంభం కాలేదన్న మంత్రి.. అటవీ, వన్యప్రాణుల అనుమతులు పొందడంలో ఆలస్యం జరిగిందని వివరించారు. అటవీ అనుమతి (1వ దశ)ని వన్యప్రాణుల అనుమతి ఇవ్వడానికి లోబడి గత ఏడాది డిసెంబర్ 12న పొందడమైందని తెలిపారు. నాలుగు లేన్ల పనులు ప్రారంభంపై ప్రభావం చూపే వివిధ కారణాల వల్ల అటవీ /వన్య ప్రాణుల/ ఈఎస్‌జెడ్ అనుమతులు పొందడంలో ఆలస్యం అయిందని చెప్పారు. అటవీ శాఖ అనుమతి పొందడానికి ప్రభుత్వం గత ఏడాది డిసెంబర్ 21న వన్యప్రాణుల జాతీయ సంస్థ (ఎస్సీ-ఎన్‌బీడబ్ల్యూఎల్) స్థాయి కమిటీ వన్యప్రాణుల అనుమతి ప్రతిపాదనపై 81వ సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. ఆ చర్చల ప్రకారం పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు (ఎంఓఈఎఫ్ సీసీ) మంత్రిత్వ శాఖ, నేషనల్ టైగర్ కన్జర్వేటివ్ అథారిటీ (ఎన్టీసీఏ) భారత వన్యప్రాణుల సంస్థ (డబ్ల్యూ ఐఐ), ఏపీ అటవీ శాఖ, యూజర్ ఏజెన్సీ (ఎన్‌హెచ్ఐఐ) ప్రతినిధులతో కూడిన ఒక కమిటీ జంతువుల పాసేజ్ ప్లాన్ పరిశీలించడానికి ఫిబ్రవరి 24, 25 తేదీల్లో సైట్‌ను సందర్శించినట్లు చెప్పారు. వారి నివేదిక కోసం ఎదురు చూస్తున్నామని, ఆ నివేదికతో పాటు వన్యప్రాణుల అనుమతి ప్రతిపాదనను 82వ ఎస్సీ-ఎన్‌బీడబ్ల్యూఎల్ సమావేశం లో స్థాయి కమిటీ పరిశీలనకు ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్ నాటికి వన్యప్రాణుల అనుమతి వస్తుందని భావిస్తున్నట్లు వివరించారు. రెండు ప్యాకేజీలకు సం బంధించిన ఒప్పందాలు అనగా, ఎన్‌హెచ్-716లోని కడప చిన్నఓరంపాడు, చిన్న ఓరంపాడు - రేణిగుంట సెక్షన్ల 4 లేన్ల కోసం జనవరి 28న రాయితీదారులతో సంతకం చేయడం జరిగింది. రెండు ప్యాకేజీలను జూన్ చివరి నాటికి ప్రారంభం అయ్యే అవకా శం ఉందని భావిస్తున్నట్లు చెప్పారు. కడప-రేణిగుంట రోడ్డు పూర్తి చేయడానికి మా ప్రభుత్వంలో చిత్తశు ద్ధితో కృషి చేస్తున్నామన్నారు.. గుంతల రహిత రోడ్ల మరమ్మత్తుల్లో భాగంగా రూ.44 కోట్లు కేటాయించి పనులు పూర్తి చేశామన్నారు. నెలరోజుల్లోపు కడప-రేణిగుంట రోడ్డు మరమ్మతు పనులు పూర్తి చేయడానికి కృషి చేస్తున్నాం. ఈ రోడ్డు పూర్తిగా అటవీ అనుమతితో కూడి న వ్యవహారం అయినందున ఇప్పటికీ 3-4 సార్లు సంబంధిత అధికారులతో శాఖా పరమైన సమీక్షలు నిర్వహించడం, ఆ రోడ్డును స్వయంగా సందర్శించడం జరిగిందని చెప్పారు. అటవీ శాఖ అనుమతులపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి, అటవీ అనుమతులు క్లియరెన్స్ కోసం ప్రయత్నిస్తామని చెప్పారు. త్వరలోనే అన్ని అనుమతులు పూర్తి చేసి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి



చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలోని అన్ని రహ దారులు గుంతలమయమై పెట్టుబడుదారులు కూడా పారిపోయే పరిస్థితి తెచ్చారని మం డిపడ్డారు. నేడు కూటమి పాలనలో గుంతలమయమైన దాదాపు 22 వేల కి.మీ రాష్ట్ర రహదారుల్లో దాదాపు 18 వేల కి.మీ రోడ్లను 3 నెలల స్వల్ప వ్యవధిలోనే 85 శాతం రోడ్లను గుంత లరహితంగా తీర్చిదిద్దినట్లు వివరించారు. గత ప్రభుత్వం కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బకాయిలు సైతం చెల్లించడం జరిగిందని చెప్పారు. నాబార్డు ద్వారా గత ప్రభుత్వంలో చేయాల్సిన రోడ్ల పనులు సైతం గత ప్రభుత్వంలో ఒప్పందాలకే పరి మితమయ్యే దుస్థితి ఉందన్నారు. సొంత కుటుంబసభ్యులకు గత ఐదేళ్లలో కాంట్రాక్టులు కేటాయించి పనులు పూర్తి చేయకుండా దౌర్భగ్య పరిస్థితిలో రాష్ట్రాన్ని నెట్టారని విమ ర్శించారు.

### రోడ్ల మరమ్మతులకు ప్రతిపాదనలు

రోడ్లకు సంబంధించి ఎమ్మెల్యేలు, మంత్రులు నుంచి రూ.37 వేల కోట్ల వినతు లు వచ్చాయని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తెలిపారు. వీలైనంత వరకు అందరికీ సమ న్యాయం చేసేలా రోడ్లను రాష్ట్రంలో అభివృద్ధి చేస్తామన్నారు. ఉన్న బడ్జెట్‌లో వీలున్న మేరకు రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలోని రోడ్లకు మరమ్మతులు చేస్తున్నామని తెలి పారు. అతి త్వరలో రాష్ట్రంలోని అన్ని రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు.

### డిప్యూటీ స్పీకర్ రఘురామ సైతం..

సభాపతి స్థానంలో ఉన్న డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు సైతం తన నియోజకవర్గంలోని ఒక వంతెనకు సంబంధించి విషయం ప్రస్తావించారు. గతంలో వంతెన విషయం తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని మంత్రి జనార్దన్‌రెడ్డికి చెప్పగా మంత్రి సానుకూలంగా స్పందించారు. వంతెనను పూర్తి చేస్తామని తెలిపారు.

# పర్యాటక రంగంలో పెట్టుబడులకు పెట్టండి

- ఐటీబీ బెర్లిన్ సదస్సులో మంత్రి కందుల దుర్గేష్
- పర్యాటకాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపు
- రెండోరోజూ తన బృందంతో జర్మనీ పర్యటనలో బిజీ బిజీ
- భారత రాయబారితో కలిసి వరల్డ్ మీడియా కాన్ఫరెన్స్
- ప్రపంచ దిగ్గజ సంస్థల ప్రతినిధులతో ప్రత్యేక భేటీ



అమరావతి(చైతన్యరథం): ప్రపంచ పర్యాటకుల గమ్యస్థానంగా ఏపీని తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. జర్మనీ పర్యటనలో ఉన్న ఆయన ప్రముఖ ప్రయాణ వాణిజ్య ప్రదర్శన ఐటీబీ బెర్లిన్ 2025లో పాల్గొన్నారు. రెండోరోజూ తన బృందంతో పెట్టుబడుల కోసం విస్తృత ప్రయత్నాలు చేస్తున్నారు. మంత్రితో పాటు టూరిజం ఎండీ ఆమ్రపాలి విరామం లేకుండా వివిధ పారిశ్రామిక వేత్తలతో సమావేశమయ్యారు. పర్యాటకంలో అనుకూలమైన వాతావరణం, ప్రయాణ, ఆతిథ్యరంగంలో ఉన్న అవకాశాలను వివరించారు. ఏపీ ప్రభుత్వం వ్యాపారాన్ని సులభతరం చేయడానికి కట్టుబడి ఉం దని తెలిపారు. పెట్టుబడులు పెట్టి పర్యాటకాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రపంచ దిగ్గజ సంస్థల ప్రతినిధులకు ఆహ్వానం పలికారు. అనంతరం ఏపీ పర్యాటకాభివృద్ధికి ఉన్న అవకాశాలు, వనరులు, పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పన, నూతన పర్యాటక పాలసీ విధి విధానాలపై జర్మనీలోని భారత రాయబారి హెచ్.ఈ అజిత్ గుప్తేతో కలిసి వరల్డ్ మీడియా ప్రతినిధుల సమక్షంలో పలు అంశాలను వెల్లడించారు. స్థిరమైన, సాంకేతికత ఆధారిత పర్యాటక అభివృద్ధికి అపారమైన సామర్థ్యంతో అభివృద్ధి చెందుతున్న పర్యాటక కేంద్రంగా ఏపీని పేర్కొన్నారు. అంతర్జాతీయ పర్యాటకులకు ఆకర్షించే 1000 కి.మీ సుదీర్ఘ విశాల సముద్రతీరం, అందమైన బీచ్‌లు, ఎత్తయిన హిల్ ప్రదేశాలు, విభిన్న ప్రకృతి రమణీయ ప్రాంతాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, చారిత్రాత్మక కట్టడాల గురించి వివరించారు. పర్యావరణ పర్యాటకం, బీచ్ టూరిజం, వారసత్వ పర్యాటకం, లగ్జరీ హాస్పిటాలిటీ, స్మార్ట్ టూరిజం, మౌలిక సదుపాయాలలో పెట్టుబడులను ప్రభుత్వం ఆశిస్తుందన్నారు. భవిష్యత్ తరం ప్రయాణికులను ఆకర్షించడానికి ఏపీ ఏఐ-ఆధారిత పర్యాటక అనుభవాలు, డిజిటల్ గైడ్ వ్యవస్థలు, పర్యావరణ అనుకూల రిసార్ట్‌లను అభివృద్ధి చేస్తుందని తెలిపారు. సాంకేతికత, ఆవిష్కరణ, స్థిరమైన పద్ధతులను ఉపయోగించడం ద్వారా ఏపీ ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా ఉంచడమే తమ దార్శనికతగా పేర్కొన్నారు. అంతర్జాతీయ విమానాశ్రయాలు, ఓడరేవులు, హై-స్పీడ్ రోడ్ నెట్‌వర్క్‌లు ఏపీని ప్రపంచ పర్యాటకులకు గమ్యస్థానంగా చేరుస్తాయని ఆకాంక్షించారు. ఐటీబీ బెర్లిన్ సదస్సు సందర్భంగా గ్లోబల్ సహకారం, ఎంఓయూలు, డిజిటల్ టూరిజం, ఆతిథ్య పెట్టుబడులు, స్థిరమైన ప్రయాణ కార్యక్రమాలలో భాగస్వామ్యాల కోసం ఏపీ ప్రతినిధి బృందం యూరోపియన్ టూరిజం బోర్డులు, ప్రపంచ పెట్టుబడిదారులు, సాంకేతిక సంస్థలతో నిమగ్నమై ఉందన్నారు.

అంతర్జాతీయ పర్యాటకులకు ప్రధాన ప్రయాణ గమ్యస్థానంగా ఏపీని ప్రోత్సహించడానికి కీలక వాటాదారులతో అవగాహన ఒప్పందాల గురించి కూడా మంత్రి చర్చించారు. పన్ను ప్రయోజనాలు, భూమి కేటాయింపులలో సబ్సిడీలు, పర్యాటక పెట్టుబడులకు ఫాస్ట్‌ట్రాక్ అనుమతులను అందిస్తుందన్నారు. బీచ్ రిసార్ట్‌లు, హెరిటేజ్ కారిడార్ అభివృద్ధి, అడ్వెంచర్ టూరిజం హబ్‌లు లాభదాయకమైన అవకాశాలను అందిస్తాయని సూచించారు. దక్షిణ భారతదేశ పర్యాటకానికి ఏపీ ముఖ ద్వారమని వెల్లడిస్తూ అంతర్జాతీయ పర్యాటక పెట్టుబడులకు గమ్యస్థానంగా ఏపీని తీర్చి దిద్దేందుకు బెర్లిన్ సదస్సు ఉపకరిస్తుందని భావిస్తున్నామన్నారు. ప్రపంచ ప్రఖ్యాత తిరు మల వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఉందని, అత్యధిక పర్యాటకులు సందర్శించిన ప్రదే శంగా నిలిచిందని తెలిపారు. ఏపీలో అమరావతి, నాగార్జున కొండ లాంటి బుద్ధిజానికి ప్రతీకగా నిలిచిన అనేక ప్రదేశాలున్నాయని పేర్కొన్నారు. ఏపీలో రుషికొండ, రామకృష్ణ, మైపాడు, సూర్యలంక తదితర అందమైన బీచ్‌లు, లగ్జరీ రిసార్ట్స్, వెల్‌నెస్ కేంద్రాలు, సాహస, ఎకో పర్యాటక అభివృద్ధికి ఏపీలో అద్భుతమైన వనరులున్నాయని పేర్కొన్నారు. గ్రామీణ పర్యాటకాభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించినట్లు వివరించారు. గిరిజనుల జీవన విధానాన్ని కళ్లకు కట్టినట్లు చూపించే అరకు వ్యాలీ ప్రధాన పర్యాటక కేంద్రంగా ఉందని తెలిపారు. పర్యాటక ప్రాంతాల్లో పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు.






# నిరుపేదల మోములో చిరునవ్వు ఎన్టీఆర్ ట్రస్ట్

- తెలుగు రాష్ట్రాల్లో పలు సేవా కార్యక్రమాలు
- ఏపీలోనూ మరింత చేరువయ్యేలా నూతన భవనం
- నేడు విజయవాడలో నిర్మాణానికి శంకుస్థాపన
- పాల్గొననున్న మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి
- తలసేమియా కేర్ సెంటర్, బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు

విజయవాడ (చైతన్యరథం): ప్రజాసేవే ధ్యేయంగా, ఆపన్నులకు అండగా సమర్థ వంతమైన సేవలు అందిస్తున్న ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ నూతన భవనం విజ యవాడలో ఏర్పాటుకానుంది. ట్రస్ట్ స్థాపించాక హైదరాబాద్ కేంద్రంగా ఇప్పటివరకు వివిధ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సేవా కార్యక్రమాలను ఏపీ ప్రజలకు మరింత చేరువ చేసేందుకు వీలుగా ఇక్కడ నూతన భవనం నిర్మించబోతున్నారు. విజయవాడ టీచర్స్ కాలనీ, సాయిబాబా టెంపుల్ జం క్షన్ రోడ్డులో జీ 5 విధానంలో అధునాతన భవనాన్ని నిర్మించనున్నారు. ఈ నూతన భవన నిర్మాణానికి గురువారం ఉదయం 9.12 నిమిషాలకు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి శంకుస్థాపన చేయనున్నారు. ఇటీవల విజ యవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన యుఫోరియా మ్యూజికల్ నైట్‌లో భవన నిర్మాణం అంశాన్ని నారా భువనేశ్వరి వెల్లడించారు. ఆమె ప్రకటించిన అన తికాలంలోనే నిర్మాణానికి చర్యలు తీసుకోవడం గమనార్హం. ట్రస్ట్ భవన్ అందు బాటులోకి వస్తే పేద విద్యార్థులకు విద్య, పేదలకు వైద్యసాయానికి సంబంధించిన సేవా కార్యక్రమాలు ఇక్కడి నుంచే జరుగుతాయి. నూతనంగా నిర్మించే ఈ ట్రస్ట్ భవనంలో తలసేమియా కేర్ సెం టర్, బ్లడ్ బ్యాంక్ కూడా ఏర్పాటుకానున్నాయి. తలసేమియా రోగులకు అవసరమైన వైద్యసేవలు ట్రస్ట్ ద్వారా ఉచితంగా అందిస్తారు. తలసేమియా కేర్ సెంటర్ నుంచే వైద్యసేవలు, రక్తదానం, ఇతర సేవా కార్యక్రమాలు అందించేందుకు ఎన్టీఆర్ మెమోరియ ల్ ట్రస్ట్ సన్నాహాలు చేస్తోంది. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులను ట్రస్ట్ ఆహ్వానించింది.

# సభాపతిదే తుది నిర్ణయం

- జగన్ 'హోదా' వ్యవహారంపై ఎమ్మెల్యే సోమిరెడ్డి
- పింఛన్లను ప్రస్తావించే అర్హత జగన్‌కు లేదని వ్యాఖ్య




అమరావతి (చైతన్యరథం): ప్రతిపక్ష హోదాపై హైకోర్టును ఆశ్రయించిన జగన్‌రెడ్డి.. స్పీకర్‌కు హైకోర్టు నోటీసులిచ్చినట్లు వైసీపీ మీడియాలో ప్రచారం చేయడంపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు రూలింగ్ ఇచ్చారని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వెల్లడించారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ.. ప్రివిలేజ్ కమిటీవేసి నిర్ణయం తీసుకోవాలని కోరుతూ నిర్ణయాన్ని స్పీకర్‌కే వదిలిపెట్టామని పేర్కొన్నారు. ప్రతిపక్ష హోదా కోసం జగన్ కోర్టును ఆశ్రయించడమంత తెలివితక్కువ పని మరొకటి లేదని సోమిరెడ్డి ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలో 40లక్షల మందికి ఉద్యోగాలిచ్చినట్టు మీడియాముందు జగన్ ప్రకటించుకోవడం.. పచ్చి అబద్ధానికి ప్రచారం కల్పించడమేనన్నారు. గత ఐదేళ్ల పాలనలో అనేక పరిశ్రమలను బెదిరించి తరిమేసిన జగన్‌రెడ్డి.. తన దుర్మార్గాన్ని కూటమికి ఆపాదిస్తే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరన్నారు. విలువైన అసెంబ్లీ సమావేశాలు ఎగ్గొట్టి.. ప్యాలెస్‌లో కూర్చుని అబద్ధాలను ప్రచారం చేస్తున్న జగన్ వైఖరిని ఎమ్మెల్యే సోమిరెడ్డి దుయ్యబట్టారు. సామాజిక పింఛన్లపైనా అవగాహనలేని, అబద్ధాల లెక్కలను మీడియాకు చెప్పడం జగన్ నిస్సిగ్గు రాజకీయానికి పరాకాష్టగా సోమిరెడ్డి అభివర్ణించారు. పింఛన్ల గురించి మాట్లాడే అర్హత జగన్‌కు ఎక్కడిదని ప్రశ్నించారు. ప్రభుత్వ ప్రకటనలను వక్రీకరిస్తూ.. తప్పుడు సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అనైతిక రాజకీయాలకు దిగజారుతున్న జగన్‌కు చట్టసభ సభ్యుడికి ఉండాల్సిన లక్షణాలు లేవని దుయ్యబట్టారు. అసెంబ్లీకి వచ్చే దమ్ములేక ప్యాలెస్‌లో కూర్చుని ప్రెస్‌మీట్లు పెట్టి అబద్ధాలు ప్రచారం చేస్తున్న జగన్‌ను ప్రజలు ఎప్పటికీ నమ్మరన్నారు. జగన్ తప్పుడు వ్యవహారాలు అర్థం చేసుకునే మొన్నటి ఎన్నికలలో వైసీపీని 11 స్థానాలకు పరిమితం చేశారని అంటూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుతూనే.. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని ఎమ్మెల్యే సోమిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## సహజ వనరుల్ని

# సద్వినియోగం చేసుకుందాం

- ఆర్థిక వ్యవస్థకు మైనింగే కీలకం
- తూర్పు కనుమలు, సీమలో అపార నిక్షేపాలున్నాయి
- నిపుణులు, వర్శిటీ ప్రొఫెసర్లతో అడ్వైజరీ కమిటీ ఏర్పాటు
- ఏయూ జియాలజీ ప్రొఫెసర్లతో భేటీలో మంత్రి కొల్లు





అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు క్రిటికల్ మైన్స్, స్ట్రాటజికల్ మైన్స్ అత్యంత కీలకమని వాటిని సద్వినియోగం చేసుకునే దిశగా అడుగులు వేయాల్సిన అవసరముందని గనులు, భూగర్భ వనరుల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సచివాలయంలోని మూడో బ్లాకులో ఆంధ్రా యూనివర్సిటీ ప్రొఫెసర్లు యుగంధర్ రావు, శాంతారామ్ ఆధ్వర్యంలో మైనింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రాభివృద్ధి, ఆదాయ వృద్ధి లక్ష్యంగా ఖనిజ ఉత్పాదనకు ఉన్న అవకాశాలపై ఏయూ ప్రొఫెసర్లు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. తూర్పు కనుమల్లో గ్రాఫైట్, టంగ్‌స్టన్ సహా రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌లాంటి అరుదైన, విలువైన ఖనిజాలను వెలికి తీసేందుకు ఉన్న అవకాశాలను వివరించారు. మరోవైపు రాయలసీమలో బంగారు గనుల్లో ఉత్పత్తితో పాటుగా టంగ్‌స్టన్ దాని అనుబంధ మూలకాలను ఉత్పత్తికి ఉన్న అవకాశాలను తెలిపారు. రాష్ట్రంలో విస్తారంగా ఉన్న బీచ్ శాండ్ మినరల్స్ ద్వారా ఇల్యూమినేట్స్, మోనోజైట్‌లాంటి మూలకాలను వెలికి తీయడంతోపాటుగా వాల్యూయాడెడ్ పరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకోవడానికి ఉన్న అవకాశాలను ప్రజెంటేషన్లో ప్రస్తావించారు.

రాష్ట్ర ప్రభుత్వం కూడా మినరల్స్ విషయంలో ప్రత్యేక దృష్టి సారించిందని, వాటిని వెలికి తీసేందుకు ఉన్న అవకాశాలపైనా చర్చ జరుగుతోందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మైనింగ్ రంగంలో అనుభవం కలిగిన వ్యక్తులు, యూనివర్సిటీ ప్రొఫెసర్లు, సాంకేతిక నిపుణులతో కూడిన అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేయడం ద్వారా కలిగే ప్రయోజనాల గురించి ఆలోచించాలని అధికారులను సూచించారు. రాష్ట్రంలో ఉన్న విలువైన వనరుల్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవడానికి ఉండే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని వర్శిటీల్లో ఉండే జియాలజీ విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ కోసం ప్రత్యేకమైన శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

ఈ విషయంలో ప్రత్యేక వర్క్‌షాపుల నిర్వహణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. గతనెల కోణార్క్‌లో నిర్వహించిన అంతర్రాష్ట్ర మైనింగ్ కాన్ఫరెన్స్ లాంటివి కూడా మరిన్ని నిర్వహించడం ద్వారా అవగాహన పెంచుకునేందుకు వీలు కలుగుతోందని మంత్రి కొల్లు రవీంద్ర అధికారులకు వివరించారు.

# భవన నిర్మాణంలో సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

### ఏపీ కన్‌స్ట్రక్షన్ ఎక్స్‌పోలో ఎంపీ కేశినేని శివనాథ్




విజయవాడ (చైతన్యరథం): అమరావతి నిర్మాణ విషయంలో సీఎం చంద్రబాబు చాలా విజన్‌తో ముందుకు వెళుతున్నారు. అమరావతి రాజధాని నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయి. ఇందుకు సంబంధించిన టెండర్లు మరో మూడు నాలుగు రోజుల్లో ఓపెన్ చేయబోతున్నారు. ఈ సమయంలో బిల్డర్స్, కాంట్రాక్టర్స్‌కు కన్‌స్ట్రక్షన్ రంగంలో లేటెస్ట్ టెక్నాలజీపై అవగాహన పెంచే విధంగా ఏపీ కన్‌స్ట్రక్షన్ ఎక్స్‌పో నిర్వ హించటం చాలా సంతోషంగా ఉందని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. విజయ వాడలో ఎస్ఎస్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా మార్చి 4 నుంచి మూడురోజుల పాటు నిర్వహిస్తున్న ఏపీ కన్‌స్ట్రక్షన్ ఎక్స్‌పోను బుధవారం ఆయన సందర్శించారు. ఎక్స్‌పోకు వచ్చిన ఎంపీ కేశినేనికి నిర్వాహకులు, షైనీ గ్రూప్ అధినేత షేక్ బాజీ స్వాగతం పలికారు. ఈ ఎక్స్ పోలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కన్‌స్ట్రక్షన్ ఇండస్ట్రీ కాన్‌క్లేవ్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈజ్ ఆఫ్ డూ యింగ్ కన్‌స్ట్రక్షన్ బిజినెస్ విత్ యూజ్ టెక్నాలజీ ఎక్స్‌పో లక్ష్యమన్నారు. అమరావతి రాజధాని ప్రాంతంలో బిల్డర్స్‌కు నిర్మాణ రంగంలో టెక్నాలజీపై అవగాహన పెంచేందుకు ఈ ఎక్స్‌పో చాలా దోహదపడుతుందన్నారు. రాబోయే కాలంలో రాష్ట్రంలో ఇన్‌ఫ్రా ప్రాజెక్టులు మాత్రమే కాకుండా స్టేడియాలు, రెసిడెన్షియల్ ప్రాజెక్టులు రాబోతున్నాయ న్నారు. ఈ రంగంలో రాష్ట్రానికి హైదరాబాద్‌ను మించిన గుర్తింపు రావాలని ఆకా ంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఆర్‌డీఏ చీఫ్ ఇంజనీర్ ఎం.శ్రీనివాసరావు, ఐజీబీసీ చైర్మన్ సందీపని, సీఎఫ్ఐ వైస్ ప్రెసిడెంట్ కిరణ్‌బాబు, వింటర్స్ ప్రతినిధి ప్రీతిశర్మ, ఐఐఏ ప్రెసిడెంట్ వేణుగోపాల్, ఐసీఐ డైరెక్టర్ వి.జగదీష్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రఫీ, టీడీపీ నాయకుడు, మాజీ కార్పొరేటర్ కాకు మల్లిఖార్జున యాదవ్ పాల్గొన్నారు.

# తహసీల్దారు వివాహేతర సంబంధం

- తన పేరున రుణం తీసుకుని ఇల్లు కొనిపెట్టాడు
- ఇబ్బందులు పెడుతున్నాడని భార్య ఫిర్యాదు
- న్యాయం చేయాలని ప్రజావినతుల్లో ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన జవహర్, నూకసాని, నేతలు

మంగళగిరి (చైతన్యరథం): ప్రకాశం జిల్లా మార్కాపురం తహసీల్దార్‌గా పనిచేస్తున్న తన భర్త కొండారెడ్డి చిరంజీవి మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని తనను ఇబ్బందులు పెడుతున్నాడని భార్య ఆమె బంధువులతో కలిసి టీడీపీ కేంద్ర కార్యా లయంలో బుధవారం జరిగిన ప్రజా వినతుల్లో ఫిర్యాదు చేసింది. తన పేరు మీద బ్యాం క్‌లో రుణాలు తీసుకుని కిస్తీలు కట్టకుండా తనపై ఆర్థిక భారం మోపి ఆ మహిళకు సొంత ఇళ్లు కొనిపెట్టాడని వివరించింది. అతని ప్రవర్తన మారేలా చర్యలు తీసుకొని తనకు న్యాయం జరిగేలా చూడాలని కోరింది. మాజీ మంత్రి జవహర్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, టూరిజం





కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు అర్జీలు స్వీకరించారు.

– తన తల్లి పేరుపై ఉన్న భూమిని ఆన్‌లైన్ చేసి తమ పేరు మీద ఎక్కించమంట మండల సర్వేయర్ వైసీపీ నేతలకు అమ్ముడుపోయి తప్పుడు రిపోర్ట్ ఇచ్చారని కడప జిల్లా పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామానికి చెందిన చింతా సుధీర్ ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వైసీపీ నేతలు తమ స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తున్నారని వివరించాడు. మండల సర్వేయర్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకుని తమ భూమిని తమకు ఆన్‌లైన్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

– రామాని కృష్ణ అనే వ్యక్తి తమ పొలం పక్కన పొలం కొని తమకు అందులో భూమి ఉందని సాగు చేసుకోకుండా ఇబ్బంది పెడుతున్నాడని పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం పాతపాడు గ్రామానికి చెందిన మల్లాడి గోవిందరాజు ఫిర్యాదు చేశారు. అధికారులు సర్వే చేసి తమ భూ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశాడు.

– గురుకుల విద్యాలయాల్లో దాదాపు 20 సంవత్సరాల నుంచి బోధనేతర సిబ్బందిగా పనిచేస్తున్నామని.. తమ సమస్యలు పరిష్కరించి తమను రెగ్యులర్ చేయాలని పలువురు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.

– 2018 –2019లో తాము రూ.35 లక్షల విలువైన సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టామని.. వాటికి సంబంధించిన బిల్లులు నేటికి రాక ఇబ్బందులు పడుతున్నామని నెల్లూరు జిల్లా కలిగిరిగికి చెందిన బెజ్జం వెంకట కృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశాడు. దయ చేసి తమకు రావాల్సిన బిల్లులు ఇప్పించాలని అభ్యర్థించారు.

– తాను ఏలూరు జిల్లా టి.నరసాపురం మండలం బొర్రంపాలెంలో ఒక ఎకరా పొలాన్ని కొనుగోలు చేయగా మంతెన రామమూర్తి, నరసింహరావు, సాంబయ్య అనే వ్యక్తులు తన పొలాన్ని ఆక్రమించుకున్నారని గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన కటారి శ్రీనివాసరావు ఫిర్యాదు చేశాడు. వారిపై చర్యలు తీసుకుని తన పొలాన్ని కబ్జా నుంచి విడిపించాలని విజ్ఞప్తి చేశారు.



## కేసీ ఆయకట్టులో పంటలను కాపాడతాం

- మంత్రి నిమ్మల రామానాయుడు
- న్యాయ మంత్రి ఫరూక్‌కు వినతికి స్పందన

అమరావతి (చైతన్యరథం): ఉమ్మడి కర్నూలు జిల్లాలో కర్నూలు–కడప కెనాల్ ఆయ కట్టు కింద సాగు చేసిన పంటలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో రబీ సీజన్‌లో వివిధ రకాల పంటలను రైతుల సాగు చేశారు. అయితే కేసీ కెనాల్‌కు సాగునీటి విడుదల ఆగిపోయింది. దీంతో పంటలు సాగు చేసిన రైతులు ఆందోళన చెందుతున్న విషయాన్ని న్యాయ, మైనారిటీ సంక్షేమ మంత్రి ఫరూక్ బుధవారం నిమ్మల రామానాయుడు క్యాంపు కార్యాలయంలో కలిసి సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన నిమ్మల ఉమ్మడి కర్నూలు జిల్లా జలవనరుల అధికారులతో మాట్లాడి



ఆయకట్టులో పంట లు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పంటలను కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సమావేశంలో జలవనరుల ముఖ్యకార్యదర్శి సాయిప్రసాద్, కార్యదర్శి రామసుందర్‌రెడ్డి, ఈఎన్‌సీ వెంకటేశ్వరరావు ఉన్నారు.

## మిత్ర సంఘాల కూటమితో విజయం

- ప్రభుత్వం, ఉపాధ్యాయులకు వారధిలా పనిచేస్తా
- ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు



అమరావతి (చైతన్యరథం): ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో మిత్ర సంఘాల తరపున కూటమి అభ్యర్థిగానే తాను పోటీ చేసి విజయం సాధించినట్లు ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. మిత్రులందరూ తన గెలుపునకు సహాయ, సహకా రాలు అందించారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు మేలు చేయడంతో పాటు ప్రభుత్వానికి, ఉపాధ్యాయులకు వారధిగా పనిచేస్తానని తెలి పారు. ప్రభుత్వంతో సమన్వయంతో ఉండి ప్రతి సమస్య పరిష్కారానికి చొరవ తీసు కుంటానని వెల్లడించారు. ఉపాధ్యాయ సంఘాలతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసినట్లు చెప్పిన ఆయన గతంలోనూ సీఎంగా చంద్రబాబు ఉన్నప్పుడు తాను ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఉన్నట్లు గుర్తు చేశారు. తమ విన్నపాలతో ఏకీకృత సర్వీసుల్లో చంద్రబాబు స్పెషల్ ఆర్డర్ తీసుకొచ్చేందుకు కృషి చేశామని చెప్పారు. తర్వాత వచ్చిన ప్రభుత్వం దాన్ని నిలిపేసిందని తెలిపారు. మంత్రి నారా లోకేష్ సహ కారంతో వివిధ కేడర్ల వారికి పదోన్నతులు కల్పించే అంశంపై దృష్టిపెడతామని వివరించారు.

# ఏపీలో నిడ్జమ్ పోటీల నిర్వహణకు కసరత్తు

***శాప్ చైర్మన్, ఎండీలతో భేటీ అయిన ఏఎఫ్ఐ ప్రతినిధులు***



విజయవాడ (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ, అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పరస్పర సహకారంతో రాష్ట్రంలో అథ్లెటిక్స్ క్రీడల అభివృద్ధికి ప్రత్యేక కసరత్తు చేస్తున్నట్టు శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. విజయవాడలోని శాప్ కార్యాలయంలో అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు శాప్ ఛైర్మన్ రవినాయుడు, శాప్ ఎండీ పీఎస్.గిరీషాలతో బుధవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్ (నిడ్జమ్) నిర్వహించాలనే దిశగా చర్చించారు. శాప్ ఛైర్మన్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నారన్నారు. జాతీయ, అంతర్జాతీయ పోటీలను సైతం నిర్వహించుకునే దిశగా రాష్ట్రంలో అత్యుత్తమ క్రీడాసౌకర్యాలను కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఏపీలో క్రీడల అభివృద్ధికి సంబంధించి రాష్ట్రప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఏపీలో అథ్లెటిక్స్ అభివృద్ధి చేయాలని చేసిన విజ్ఞప్తిపై ఏఎఫ్ఐ సుముఖత వ్యక్తం చేయడం సంతోషకరమన్నారు. నిడ్జమ్ నిర్వహణకు అనుగుణంగా క్రీడాసౌకర్యాలు, వసతులు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అనంతరం ఏఎఫ్ఐ ప్రతినిధులు బదులిస్తూ క్రీడలకు, క్రీడాకారులకు పెద్దపీట వేస్తున్న ఏపీలో ఈ ఏడాది నిడ్జమ్ పోటీలను నిర్వహించేందుకు ఏఎఫ్ఐ సిద్ధంగా ఉందని, నిడ్జమ్ పోటీల నిర్వహణతో రాష్ట్రవ్యాప్తంగా అథ్లెటిక్స్‌లో మరింతమంది క్రీడాకారులు రాణించేందుకు దోహదపడుతుందన్నారు. నిడ్జమ్ పోటీల నిర్వహణలో దేశవ్యాప్తంగా 625 జిల్లాలనుంచి 7వేల మంది క్రీడాకారులు పాల్గొంటారని వివరించారు. కార్యక్రమంలో శాప్ ఏఓ ఆర్ వెంకటరమణ నాయక్, ఏఎఫ్ఐ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అంజీవ్‌బాబి జార్జి, సౌత్ ఏషియన్ అథ్లెటిక్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ రవీంద్ర చౌదరి, ఏఎఫ్ఐ ట్రెజరర్ స్టాండీ జోన్స్ తదితరులు పాల్గొన్నారు.

### *దండమూడి ఇండోర్ స్టేడియం పరిశీలన..*

ఈనెల 17 నుంచి 20 వరకూ విజయవాడ బందర్ రోడ్డులోని దండమూడి రాజగోపాల్ ఇండోర్ స్టేడియంలో ఏపీ అసెంబ్లీ స్పోర్ట్స్ మీట్ నిర్వహించనున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు మూడు రోజులపాటు సమావేశాలు ముగిసిన అనంతరం



ఆటవిడుపు కల్పించనున్నారు. సందర్భంగా పోటీలు నిర్వహించనున్న దండమూడి ఇండోర్ స్టేడియాన్ని శాప్ ఛైర్మన్ రవినాయుడు, శాప్ ఎండీ పీఎస్.గిరీషా, శాప్ ఏఓ ఆర్ వెంకటరమణ నాయక్‌లు బుధవారం పరిశీలించారు. పురుషులు, మహిళలు పోటీల్లో పాల్గొనే విధంగా ఏర్పాట్లు చేయాలని స్టేడియం నిర్వాహకులకు, మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారు లకు సూచించారు. స్టేడియంలో కల్పించాల్సిన సౌకర్యాలు, వసతులు, గ్యాలరీ, లైటింగ్, స్పోర్ట్స్ కోర్టుల ఏర్పాట్లపై చర్చించారు. క్రీడాపోటీలకు సంబంధించి శాప్ ఆధ్వర్యంలో పక్కాగా ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ జాయింట్ డైరెక్టర్ అమృత్, స్టేడియం సూపరింటెండెంట్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

హంద్రీనీవా పాపానికి, జాప్యానికి

# జగనే కారణం



పాలకొల్లు / అమరావతి (చైతన్యరథం): రాయలసీమ ముద్దు బిడ్డ అని చెప్పుకుంటూ ఈ ప్రాంత జీవనాడి అయిన హంద్రీనీవా ప్రాజెక్టును గాలికొదిలేసి జగన్ సీమ ద్రోహిగా మిగిలిపోయాడని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం అసెంబ్లీలో హంద్రీనీవా పనుల పురోగతి గురించి సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. రాష్ట్ర ఆర్దిక పరిస్దితి బాగోకపోయినా బడ్జెట్‌లో రాష్ట్రంలోని మిగతా ప్రాజెక్టుల కంటే అధికంగా రూ.3243 కోట్లు కేటాయించి, రాయలసీమ నాలుగు జిల్లాలకు సంబందించి జీవనాడి అయిన హంద్రీనీవా ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తనకున్న చిత్తశుద్దికి ఇదే నిదర్శనమని తెలిపారు. 2014-19 గత టీడీపీ పాలనలో హంద్రీనీవా ప్రాజెక్టుకు 4వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి 80శాతంకు పైగా పనులు పూర్తి చేస్తే, 2019-24 వైసీపీ పాలనలో ఒక్క శాతం పనులు కూడా చేయలేదని స్పష్టం చేశారు. రాయలసీమలోని ఉమ్మడి నాలుగు జిల్లాల్లో మొత్తం 40 నియోజకవర్గాల్లో సాగు, తాగు నీరందించే వరప్రదాయని హంద్రీనీవా అని, ఈ ప్రాజెక్టులో 3850 క్యూసెక్కుల సామర్ధ్యంతో మోటార్లు ఉంటే కనీసం పూర్తిస్దాయిలో కూడా వినియోగించుకోలేకపోయారని, మమ్మల్ని విమర్శిస్తున్న వైసీపీ నేతలు తాడేపల్లి జగన్ ప్యాలెస్ ముందు ధర్నా చేయాలని సూచించారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకరకంగానూ, అధికారంలో లేనప్పుడు మరో రకంగా వ్యవహిరిస్తున్న వైసీపీ నేతల ధోరణని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 193 చెరువులకు నీరందించేందుకు నాడు వైసీపీ ప్రభుత్వంలో 09-09-2022న 864 కోట్ల రూపాయలకు అగ్రిమెంట్ చేసుకుని మూడు ఏళ్ళలో పనులు పూర్తి చేయాల్సి ఉండగా, ఈ ప్రాజెక్టులో భాగంగా చేపట్టాల్సిన 9పంప్ హౌస్‌ల నిర్మాణం గానీ, గ్రావిటీ కెనాల్స్, స్ట్రక్చర్స్, భూసేకరణకు సంబందించి 1280 ఎకరాలు, ప్రెజర్ మెయిన్స్, ఇలా ఏ ఒక్క దానిలో కూడా రూపాయి పని కూడా చేయకుండా, వైసీపీ నేతలు ప్రాజెక్టు సైట్‌లోకి, పైపులు తీసుకొచ్చి 200 కోట్లు బిల్లులు మాత్రం తీసుకుని ప్రజలను దోచుకున్నారని విమర్శించారు. స్దానిక నాయుకులు, ప్రజల నుండి వస్తున్న వినతులను పరిగణనలోకి తీసుకుని ఆయా పనులు సైతం చేపట్టి వెంటనే పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల ప్రకారం రాయలసీమ ప్రాంతానికి సాగు, తాగు నీరందించేందుకు వీలుగా హంద్రీనీవా పంపులను పూర్తి స్దాయిలో వినియోగించుకునేలా వచ్చే సీజన్ నాటికి పనులు పూర్తి చేసే లక్ష్యంతో పని చేస్తున్నామని పేర్కొన్నారు.

## గోదావరి ప్రమాద బాధితులకు రూ.25 లక్షల పరిహారం

కొవ్వూరు (చైతన్యరథం): గోదావరిలో ప్రమాదవశాత్తు మృతి చెందిన ఐదుగురు యువకుల కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం జమ చేసిందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావు తెలిపారు. ఫిబ్రవరి 26న గోదావరిలో ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో వెలగపూడిలోని సచివాలయం వద్ద బుధవారం ఎమ్మెల్యే మాట్లాడారు. దురదృష్టవశాత్తు జరిగిన ఈ సంఘటనలో బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారాలోకేశ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. తక్షణమే వారు స్పందించి నిరుపేద కూలీపనులు చేసుకునే ఆ కుటుంబాలను ఆదుకునేలా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఒక్కో బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున ఐదు కుటుంబాలకు గాను రూ. 25 లక్షలు వారి ఖాతాలకు జమ చేశారని ఎమ్మెల్యే తెలిపారు. వారి కుటుంబాలను ఆదుకున్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటర్ విద్యార్థులకు అలర్ట్...




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి 1వ తేదీ నుంచి ప్రారంభమైన సంగతి తెలిసిందే. పరీక్షలకు వారం ముందు విద్యార్థుల మొబైల్ నంబర్లకు విద్యాశాఖ నేరుగా హాల్ టికెట్లను పంపింది. అయితే కొందరు విద్యార్థులు ఫోన్‌కే హాల్ టికెట్లు రావడంతో.. వారు రంగుల పేపర్లపై వాటిని డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షలకు హాజరవుతున్నారు. ఇలా రంగుల పేపర్లతో తీసుకువచ్చే హాల్‌టికెట్లను అనుమతించబోమని పరీక్షల నియంత్రణ అధికారి (సీఓఈ) సుబ్బారావు ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులందరూ తప్పనిసరిగా తెల్ల కాగితంపై హాల్ టికెట్లను ప్రింట్ తీసుకోవాలని, హాల్‌టికెట్లను వెబ్‌సైట్, వాట్సప్‌ల్లో అందుబాటులో ఉంచడంతో కొందరు రంగుల పేపర్లపై ప్రింట్లు తీసుకొని వస్తున్నారని పేర్కొన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులందరూ దీనిని పాటించాలని అన్నారు. కాగా మొత్తం 1535 కేంద్రాల్లో 26 జిల్లాల్లో దాదాపు 10,58,892 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాస్తున్నారు. మార్చి 19 వరకు ఫస్ట్ ఇయర్, మార్చి 20 వరకు సెకండ్ ఇయర్ పరీక్షలు జరగనున్న సంగతి తెలిసిందే.

# ఎన్నికలు ఏవైనా ప్రజల చూపు కూటమి వైపే

- జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ వెల్లడి



అరకు (చైతన్యరథం): ఎన్నికలు ఏవైనా సరే ప్రజల చూపు కూటమి పార్టీల వైపే ఉంటుందని రాష్ట్ర జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ వెల్లడించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం అందించిన పట్టభద్రులందరికి శ్రావణ్‌కుమార్ ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. ఈ మేరకు బుధవారం అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకు నియోజకవర్గం, అనంతగిరి మండలం, కొత్తూరు పంచాయతీ శివలింగ పురం గ్రామంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నిరుద్యోగులు ఉపాధి ఉద్యోగుల అవకాశాలు కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమని, ప్రజా సమస్యలు పరిష్కరించే సత్తా కూటమి ప్రభుత్వానికే ఉందని అన్నారు. నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం విజన్ ఉన్న నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని దావూస్ వెళ్లి కంపెనీలతో మాట్లాడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరాని అన్నారు. ఉద్యోగస్తుల సమస్యలు రైతులు నిరుద్యోగుల పరిష్కారం కావడానికి కూటమి ప్రభుత్వం నమ్మకం ఉంచి ఎమ్మెల్సీ అభ్యర్థిల గెలుపుకు ప్రతి ఒక్క పట్టా భద్రుడు కృషి చేశారు అని అన్నారు. వాళ్ల నమ్మకాన్ని వమ్ము చైయకుండా పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బుజ్జిబాబు, ప్రధాన కార్యదర్శి ఆనందరావు, వైస్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ అప్పారావు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ జోగులు, నిర్మల యూనిట్ ఇన్‌ఛార్జులు లక్ష్మణ్ దేముడు, సుందరరావు, నేగలీ సమర్ధి, దొన్ను హరి, బూత్‌ఇన్‌ఛార్జ్, మాజీ ఎంపీటీసీ దేముడు, మాజీ సర్పంచ్ దొన్ను, టీడీపీ నాయకులు వీరమల్లు శివ, సన్ని బాబు, తిరుపతిరావు, శ్యామ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్లలో 56 చెరువులు మాయం : విజయచంద్ర



పార్వతీపురం (చైతన్యరథం): నియోజకవర్గంలో గత ప్రభుత్వ పాలనలో చెరువులు ఆక్రమణకు గురై, స్థలాలు కబ్జా అయ్యాయని ఎమ్మెల్యే బి. విజయచంద్ర ఆరోపించారు. శాసనసభలో ఆక్రమణలపై మాట్లాడారు. నియోజకవర్గంలో ల్యాండ్ బ్యాంకు వివరాలు అధికారుల వద్ద లేకపోవడంతో ఆక్రమణలు జరిగాయన్నారు. 2019లో పట్టణంలో 70 చెరువులు ఉండగా ప్రస్తుతం 14 మాత్రమే మిగిలాయన్నారు. అయిదేళ్లలో వాటిని కప్పేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి పేదలకు అమ్మారని, అది తెలియక చాలా మంది నష్టపోయారని తెలియజేశారు. ఇందులో అప్పటి గత ఎమ్మెల్యే దందా కనిపిస్తోందని, దీనిపై విచారణకు కమిటీ వేయాలని సభాపతిని కోరారు. అప్పటి ఎమ్మెల్యే ఎమ్మార్వో సంతకం సైతం ఫోర్జరీ చేసి పట్టాలు సృష్టించారని, రాష్ట్రంలో మరెక్కడా ఇలాంటి పరిస్థితి లేదని సభలో ప్రస్తావించారు. జిల్లా అధికారులు కాకుండా వేరే జిల్లాల నుంచి ఆర్డీవో స్థాయి అధికారితో విచారణ జరిపించాలని సభాపతిని స్వయంగా కలిసి కోరినట్లు విజయచంద్ర తెలిపారు.

## షుగర్ ఫ్యాక్టరీ పునర్నిర్మాణం చేపట్టండి : కోళ్ల లలితకుమారి



ఎస్‌కోట (చైతన్యరథం): జయరామ గజపతి కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ పునర్నిర్మాణం మరియు ఉద్యోగుల కష్టాలను అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి... గజపతినగరం పరిధిలో గల విజయరామ గజపతి కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ ఎస్.కోట, నెల్లిమర్ల, చీపురుపల్లి, విజయనగరం భీమిలి నియోజకవర్గాల గల చెరుకు పండించే రైతులందరుకు ఈ చక్కెర కర్మాగారం జీవనాధారమని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఈ షుగర్ ఫ్యాక్టరీ మూసివేయబడి జరిగిందని, అందులో పని చేస్తున్న సుమారు 250 ఉద్యోగులు మరియు కార్మికులకు జీతభత్యాలు ఇవ్వకుండా కాలయాపనతో ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. భవిష్యత్తు రోజుల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ద్వారా ఈ చక్కెర కర్మాగార పునర్నిర్మాణానికి స్వీకారం చుట్టాలని అలాగే అందులో పనిచేసిన ఉద్యోగులు కార్మికుల జీతాలను పిఎఫ్ సకాలంలో చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాలని, చక్కెర కర్మాగారాన్ని పునరుద్ధించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మా ప్రాంత చక్కెర రైతుల సమస్యలను పరిష్కరించాలని కోళ్ల లలిత కుమారి కోరారు.

సీఆర్‌జెడ్ పరిధిలో నిర్మాణాల తొలగింపులో

# నిర్లక్ష్యంపై హైకోర్టు ఆగ్రహం

విశాఖపట్నం (చైతన్యరథం): భీమునిపట్నం ప్రాంతంలో కాంక్రీట్ నిర్మాణాలను పూర్తిగా తొలగించకపోవడంపై ఏపీ హైకోర్ట్ అసంతృప్తి వ్యక్తం చేసింది. సీఆర్‌జెడ్ నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణల తొలిగింపులో నిర్లక్ష్యంపై న్యాయస్థానం సీరియస్ అయ్యింది. వైసీపీ మాజీ నేత విజయసాయి రెడ్డి కుమార్తె నేహా రెడ్డి సీఆర్‌జెడ్ పరిధిలో చేపట్టిన నిర్మాణాలపై జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ హైకోర్ట్‌లో ప్రజాప్రయోజనాల వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై ఇప్పటికే పలుమార్లు విచారణ జరుగగా.. బుధవారం మరోసారి హైకోర్టులో విచారణకు విచారణకు వచ్చింది. కేవలం పైకి కనిపించే గోడను తొలగించి ఇసుక కింద ఉన్న గోడను తొలగించకపోవడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది కోర్టు. నివేదికలో ఈ విషయాన్ని చెప్పకపోవడంపై మండిపడింది. భూమి లోపల ఉన్న గోడను కూడా తొలగించాలని అధికారులకు న్యాయస్థానం ఆదేశించింది. అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు అయ్యే ఖర్చును మాజీ రాజ్యసభ సభ్యుడు విజయ సాయి రెడ్డి కుమార్తె నేహారెడ్డి కంపెనీ నుంచి వసూలు చేయాలని జీవీఎంసీకి ఆదేశించింది. కాంక్రీట్ నిర్మాణాలతో ప్రకృతికి జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కమిటీ వేయాలని కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖకు ఆదేశాలు జారీ చేసింది. ప్రకృతికి జరిగిన నష్టాన్ని అంచనా వేసి సొమ్మును కంపెనీ నుంచి వసూలు చేయాలని స్పష్టీకరించింది. ప్రైవేటు కంపెనీపై చర్యలు తీసుకునేందుకు పోలీసులకు ఫిర్యాదు చేయాలని సంబంధిదిత అధికారికి స్పష్టం చేసింది. భీమునిపట్నం సమీపంలోని సీఆర్‌జెడ్ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలు(రెస్టోబార్ల) విషయంలో కూడా సర్వే చేయాలని అధికారుల బృందానికి న్యాయస్థానం ఆదేశించింది. వచ్చే వాయిదా నాటికి సమాచారం తమ ముందు ఉంచాలని హైకోర్టు స్పష్టం చేసింది.



# పోలవరం ప్రాజెక్టు ఆలస్యంతో రైతులకు రూ.లక్ష కోట్ల నష్టం

**●అసెంబ్లీలో సాగునీటి ప్రాజెక్టులపై చర్చ సందర్భంగా మాట్లాడిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**



వినుకొండ (చైతన్యరథం): రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టుకు జగన్ నిర్లక్ష్యం, ఆ కారణంగా జరిగిన ఆలస్యంతో రైతులకు రూ.లక్ష కోట్ల నష్టం జరిగిందన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. తెలుగుదేశం గత ప్రభుత్వంలో 73% పూర్తయిన ప్రాజెక్టుపై జగన్ కాలయాపనతో నిర్మాణఖర్చు కూడా భారీగా పెరిగిందని, విద్యుదుత్పత్తి అవకాశాలూ కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ నష్టాలు సరిచేసేలా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్న జీవీ తలపెట్టిన ప్రతి ప్రాజెక్టు పూర్తి చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పంగా పెట్టుకున్నారని తెలిపారు. శాసనసభలో సాగునీటి ప్రాజెక్టులపై చర్చ సందర్భంగా బుధవారం ఈ మేరకు మాట్లాడారు చీఫ్ విప్ జీవీ. 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రాజెక్టులపై రూ. 68వేల కోట్లు ఖర్చు చేస్తే జగన్ హయాంలో అది రూ. 35వేల కోట్లుగానే ఉందని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం గత ప్రభుత్వంలో మొత్తం బడ్జెట్ రూ.7లక్షల కోట్లు ఉంటే అందులో 10.3%ప్రాజెక్టుల మీదనే ఖర్చు పెడితే వైకాపా హయాంలో అది 2శాతం మించలేదన్నారు. ఇచ్చిన రూ.35వేల కోట్లలో రూ.10 కోట్లు జీతాలకే పోతే ఇక ప్రాజెక్టు గతేం కావాలని ప్రశ్నించారు. నిజానికి 2019లో తెలుగుదేశం ప్రభుత్వమే మళ్లీ వచ్చి ఉంటే 2020కల్లా పోలవరం పూర్తయి ఉండేదని.. ఒక్కఛాన్స్ పేరుతో వచ్చి ఓటేసిన పాపానికి ప్రజలకు జగన్ తీరని అన్యాయం చేశాడన్నారు. చంద్రబాబు రూ.1600 కోట్లతో పట్టిసీమ చేపట్టి రూ.40వేల కోట్లు దిగుబడులు సాధిస్తే... జగన్ ప్రాజెక్టుల కనీస నిర్వహ ణ పట్టించుకోలేదని తూర్పారబట్టారు. 2014-19 మధ్య చంద్రబాబు 60 పైగా ప్రాజెక్టులు చేపట్టి 23ప్రాజెక్టులు పూర్తి చేసి 32లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించారని, లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు తెచ్చారన్నారు. రాయలసీమ ప్రాజెక్టులకే రూ.13వేల కోట్లు ఖర్చు చేశారని, అదే సీమ బిడ్డని అని చెప్పుకునే జగన్ మాత్రం కేవలం రూ.3వేల కోట్లే ఖర్చు చేశారని, ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయకుండా సీమద్రోహిగా మిగిలారని రైతులే అనుకుంటున్నారన్నారు. చంద్రబాబు ఉత్తరాంధ్ర నీటి ప్రాజెక్టులకు రూ.2వేల కోట్లు ఖర్చు పెడితే జగన్ ప్రభుత్వంలో అది రూ.500 కోట్లు కూడా దాటలేదన్నారు. జగన్ నిర్లక్ష్యం కారణంగా పులిచింతల గేటు కొట్టుకు పోయిందని, అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి 39 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. 2022లో, 2023లో గుండ్లకమ్మ 2 గేట్లు కొట్టుకుపోయాయని గుర్తు చేశారు.

# నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం) : అసెంబ్లీ జీరో అవర్‌లో గన్నవరం నియోజకవర్గ సమస్యలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ సభ దృష్టికి తీసుకువచ్చారు. గత ప్రభుత్వంలో గన్నవరంలో అక్రమ మైనింగ్‌పై విచారణకు ఆదేశించారని... విచారణ పురోగతి ఏమిటో తెలియజేయాలని ఆయన కోరారు. ప్రస్తుతం గ్రావెల్ అందుబాటులో ఉండటం లేదని ఇసుక పాలసీ తరహాలో గ్రావెల్‌కు కూడా నూతన పాలసీ తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. గన్నవరం నియోజకవర్గానికి ఎక్కువ డీఎంఎఫ్ ఫండ్ కేటాయిస్తే, ప్రభుత్వం సహాయంతో సంబంధం లేకుండా అభివృద్ధి చేపట్టేందుకు వీలవుతుందని చెప్పారు. గన్నవరం విమానాశ్రయం వద్ద పచ్చదనాన్ని పెంపొందించాలని గత అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించినప్పటికీ, ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. గన్నవరం విమానాశ్రయం నుండి హనుమాన్ జంక్షన్ వైపు 45 వేల చదరపు మీటర్ల గ్రీనరీ అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బెంగళూరు, చెన్నై విమానాశ్రయాలతో గన్నవరం పోటీపడాలంటే గ్రీనరీ అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ పేర్కొన్నారు.

# ఖాళీ స్థలాల నిర్వహణలో నిర్లక్ష్యం తగదు :ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గంలో జనావాసాల మధ్య ఖాళీ స్థలాల నిర్వహణ లోపంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని, దీని విషయములో తగిన నిర్ణయం తీసుకొని, సమస్య పరిష్కారానికి కృషి చేయాలని టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి మునిసిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణను కోరారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొని, జీరో అవర్‌లో ఈ అంశాన్ని లేవనెత్తారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... డంపింగ్ యార్డులు ఊరికి చివరన ఉంటాయని, కానీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఇళ్ళ మధ్యలో ఖాళీ స్థలాలు ఉండటం వలన అవి మినీ డంపింగ్ యార్డులు మాదిరిగా తయారు అయ్యి ప్రజలు అనారోగ్యానికి గురవ్వటమే కాక విష సర్పాలు చేరి, సమీప ఇళ్ళు, అపార్ట్ మెంట్లలోకి చేరుతున్నాయని, ఇదే కాకుండా పిచ్చి మొక్కలు ఏపుగా పెరగటం వలన అనేక మంది వ్యక్తులు ఖాళీ స్థలాలలో మద్యం సేవించటం, గంజాయి వంటివి మాదక ద్రవ్యాలు తీసుకొని ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఇదే విషయాన్ని గత అసెంబ్లీ సమావేశాలలో లేవనెత్తానని, ఖాళీ స్థలాల విషయంలో మునిసిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ వెంటనే నిర్ణయం తీసుకోవాలని మాధవి కోరారు.

# జగన్ ఆత్మపరిశీలన చేసుకోవాలి

**• మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సూచన**




మైలవరం (చైతన్యరథం) : వైసీపీ నాయకుడు జగన్ కళ్ళల్లో పైశాచిక ఆనందం కనబడుతుంది, 11 సీట్లు వచ్చాయన్న కనీస పశ్చాత్తాపం, ఆత్మపరిశీలన తనలో లేదని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ అనే భూతాన్ని ప్రజలు బిరడా కొట్టి భూస్థాపితం చేశారని, ఆ సీసా మూత తీయడానికి ఏ వర్గం కూడా సిద్ధంగా లేరని వ్యాఖ్యానించారు. తెలివి తక్కువ నిర్ణయాలతో పోలవరాన్ని దెబ్బతీశారని, పులివెందులలో ఒక ఎకరానికి నీళ్లు ఇవ్వడం చేతకాని నువ్వు ఇంకా విషం చెమ్మాలనే ప్రయత్నం చేస్తున్నావు అని మండిపడ్డారు. తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని ఊహా ప్రపంచంలో బతికి నేను బటన్ నొక్కాను 175 సీట్లు గెలుస్తానన్న భ్రమలో 11 సీట్లకి పరిమితమయ్యావని ఎద్దేవా చేశారు. మొదటి మూడు నెలలు ఈవీఎంలపై సోకాలు పెట్టావు... ప్రతివారం రెండు రోజులు ఫంక్షన్లో, ఒక ప్రెస్ మీట్‌లో విషం కక్కి నేను ఉన్నాను అని చెప్పడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నాడని మండిపడ్డారు. 72% పనులు జరిగిన పోలవరాన్ని పరుగులు పెట్టించినట్లయితే పోలవరం ఒక సంవత్సరంలో పూర్తయ్యేది. ఉద్దేశపూర్వకంగా రెండేళ్లు దుర్మార్గం చేయడం వల్ల మళ్లీ 1000 కోట్ల భారం పడిందన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఏ నీటి ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని, ప్రాజెక్టులపై పెట్టిన ఖర్చు అంతా దుర్వినియోగం చేసి ఏ అర్హత ఉందని మాట్లాడుతున్నావు అని నిలదీశారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ కోసం బడ్జెట్లో నిధులు పెట్టి మే, జూన్ నెలలో కూటమి ప్రభుత్వం ముందుకెళుతుంటే ఏడుపులు, పెడబొబ్బలు పెడుతూ కూటమిపై విషప్రచారం చేస్తున్నారని అన్నారు. సూపర్ సిక్స్, బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ చెప్పాం చేసి చూపిస్తామని దేవినేని ఉమా స్పష్టం చేశారు.

# అబద్ధాల బ్రహ్మనాయుడు భాష మార్చుకో : మక్కెన



వినుకొండ (చైతన్యరథం): మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అసత్యాలు మాట్లాడడం మాని భాష మార్చుకుని గౌరవప్రదంగా మాట్లాడాలని మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు సూచించారు. టీడీపీ కార్యాలయంలో బుధవారం రాత్రి జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఉమ్మడివరం గ్రామంలో షేక్ రఫీ అనే వ్యక్తి అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు విక్రయాలు చేస్తుండగా రెవిన్యూ అధికారులు దాడులు చేసి యంత్రాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అటువంటి వ్యక్తికి సపోర్ట్ చేస్తూ బొల్లా బ్రహ్మనాయుడు వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడడం సరైన విధానం కాదన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా బొల్లా బ్రహ్మనాయుడు చేసిన వ్యాఖ్యలను మక్కెన మల్లికార్జునరావు తీవ్రంగా ఖండించారు. స్థాయిని మరిచి నోటికొచ్చినట్లు మాట్లాడటం సబబు కాదన్నారు. క్యాబినెట్ హోదాలో ఉన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులుని స్థాయిని మరిచి బొల్లా బ్రహ్మనాయుడు విమర్శించడం తగదన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ గురించి బ్రహ్మనాయుడు విమర్శించడం హాస్యాస్పదం అన్నారు. వ్యక్తిగత రాజకీయ స్వార్థం కోసం ప్రశాంతంగా సోదర భావంతో కలిసి మెలిసి ఉంటున్న గ్రామాల్లో ప్రజల మధ్య బ్రహ్మనాయుడు చిచ్చు పెడుతున్నాడని అన్నారు. మాట్లాడే ముందు వాస్తవాలు తెలుసుకొని విధానపరంగా మాట్లాడవే తప్ప వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

# తనకు లేని అధికారాన్ని జగన్ కోరడమా? : మన్నవ




గుంటూరు (చైతన్యరథం): “చింత చచ్చినా పులుపు చావలేదన్నట్లుగా జగన్ వ్యవహారశైలీ ఉంది. ‘ప్రతిపక్షం మాకు కాకుండా ఇంకెవరికి ఇస్తారు?’ అంటూ జగన్ మీడియా ముందు మాట్లాడటం అతనిలోని అహంకారాన్ని బయటపెడుతుంది. లేదని, రాదని తెలిసి కూడా ప్రతిపక్ష హోదా కోరుతూ ఇంట్లో కూర్చుని ప్రెస్ మీట్‌లు పెట్టినంత మాత్రానా అబద్ధాలు నిజాలు కావాలేవన్న సంగతి ఆయన తెలుసుకోవాలి. డఅని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. అధికారం ప్రజలు ఇచ్చేది కానీ... దయాదాక్షిణ్యాలపై ఆధారపడేది కాదన్నారు. జగన్ ప్రజాస్వామ్యం, చట్టం, ధర్మం గురించి మాట్లాడుతుంటే ఆశ్చర్యం కలుగుతోందన్నారు. ఈ మేరకు బుధవారం వైసీపీ నాయకుడు జగన్ చేసిన వ్యాఖ్యలపై మన్నవ మోహనకృష్ణ గుంటూరులో స్పందించారు. అసెంబ్లీకి రాకుండా ఇంట్లో కూర్చొంటాను అంటే కుదరదని, ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని అసెంబ్లీకి రాకుండా ప్రజాప్రతినిధులు ఇంట్లో అలిగి కుర్చుంటారా? అని ప్రశ్నించారు. ప్రజా తీర్పును గౌరవించి ప్రజల కోసం పోరాడాల్సిన బాధ్యత పార్టీలేదనని... ఆ మాత్రం జ్ఞానం జగన్‌కు లేకపోవడం బాధాకరమన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని శాసనసభలన్నీ పార్లమెంట్ సంప్రదాయాలనే అనుసరిస్తున్నాయని సెక్షన్ 121సి ప్రకారం ఏదైనా సభలో సభ్యుల సంఖ్యలో పదో వంతు ప్రతిపక్షానికి ఉండాలనే అంశం లోక్‌సభ రూలింగ్ ఉందని ఈ విషయం వైసీపీ నాయకులు తెలుసుకోవాలన్నారు.

# పేదలపాలిట సీఎంఆర్ఎఫ్ వరం



వేమూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అమృతలూరు మండలం అమృతలూరు గ్రామానికి చెందిన నాన్నేపగా సువర్ణ, మోపర్రు గ్రామానికి చెందిన పెర్లి వెంకయ్య అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నారు. చికిత్స కోసం అయిన బిల్స్‌ను నియోజకవర్గ శాసనసభ్యులు నక్కా ఆనందబాబు రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కు రూపంలో నిధులు విడుదలయ్యాయి. మొత్తం రూ.47,515 లను మంజూరు చేయగా... ఆ మొత్తాన్ని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు బాధితులకు అందజేశారు. పేదలపాలిట సీఎంఆర్ఎఫ్ ఓవరంలా మారిందని ఆనందబాబు వ్యాఖ్యానించారు.

# అవగాహన లేని జగన్‌రెడ్డి

**వ్యవస్థలను నిర్వీర్యం చేశాడు**
**అమరావతి నిర్మాణ బాధ్యత ప్రభుత్వానిదే**
**ప్రజలపై ఒక్క పైసా భారం వెయ్యం**
**పురపాలక మంత్రి నారాయణ స్పష్టీకరణ**



నెల్లూరు, (చైతన్యరథం): అమరావతి నిర్మాణ బాధ్యత ప్రభుత్వానిదేనని పురపాలక మంత్రి డాక్టర్ పి నారాయణ పేర్కొన్నారు. దీనికి సంబంధించి ప్రజలపై ఒక్క పైసా భారం వెయ్యడం లేదని చెప్పారు. కలెక్టర్ ఓ ఆనంద్ జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ఆర్డీఓ వంశీకృష్ణ పలువురు ఉన్నతాధికారులతో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సమీక్ష నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి ప్రభుత్వంలోని జగన్మోహన్ రెడ్డికి ఏ వ్యవస్థ మీద అవగాహన లేదన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో 5 వేల, ఎకరాల్లో రాజధాని నిర్మాణానికి 64 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామన్నారు. ఇందులో ప్రజల కట్టే టాక్స్ నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. సీఎం ఆదేశాలతో అమరావతి నిర్మాణానికి ఆర్థికపరమైన జాగ్రత్తలతో చాలా చక్కటి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. సాక్షి పత్రికలో కోర్టు, జడ్జిల భవనాల నిర్మాణానికి రూ.10 వేలు చ.అడుగుఅని తప్పుడు రాతలు రాశారన్నారు. కావాల్సింది కేవలం రూ.4,600 మాత్రమేనన్నారు. అన్నీ ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారమే టెండర్లు పిలుస్తున్నామన్నారు. హడ్కో, వరల్డ్ బ్యాంక్ , ఏడీబీ 15 ఫైనాన్స్ కమిషన్ తదితర సంస్థల నుంచి అప్పుగా లభించే ఆర్థిక వనరులు పుష్కలంగా వస్తున్నాయన్నారు. నెల్లూరులో అన్ని శాఖల అధికారులతో మాట్లాడానన్నారు. పెన్నా బ్రిడ్జి నిర్వాసితుల కు కొందరికి టిడ్కో ఇల్లు మరికొందరికి రెండు సెంట్లు స్థలమిచ్చామన్నారు. ఎన్నికల ముందు వైసిపి ప్రభుత్వం ప్రజలకు దొంగ పట్టాలిచ్చిందన్నారు. వాటిపై అన్ని శాఖల ఉన్నతాధికారులతో సమగ్రంగా చర్చిస్తున్నామన్నారు.ఎలాంటి న్యాయపరమైన సమస్యలు లేకుంటే వాటిని అందరికీ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. నెల్లూరులోని 54 డివిజన్లో అందరికీ పట్టాలు అందేలా చూస్తామన్నారు.నెల్లూరు నగరంలో బీసీ భవన్ అంబేద్కర్ భవన్ కాపు భవన్‌లకు గత వైసీపీ ప్రభుత్వం శంకుస్థాపన చేసి ఐదేళ్లుగా పట్టించుకోలేదన్నారు. ఆయా భవన నిర్మాణాలను నేను పూర్తి చేసి చూపిస్తానన్నారు. జగన్మోహన్ రెడ్డి బీసీల ప్రభుత్వమని, ఎస్సీ ఎస్టీల ప్రభుత్వమని ముసలి కన్నీరు కార్చారన్నారు. ఆయా భవనాలను ఎందుకు పూర్తి చేయలేదో ప్రజలకు జగన్ సమాధానం చెప్పాలన్నారు. నెల్లూరు దోమల రోహిత నగరంగా మార్చేందుకు త్వరలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొస్తానన్నారు. రామిరెడ్డి కాలువ ఉయ్యాల కాల్వ వంటి వాటికి పైకప్పులు పూర్తి చేసి దోమలు రాకుండా చూస్తానన్నారు. 2014 -నెల్లూరులో 100 పార్కులను అభివృద్ధి చేసామన్నారు. వాటిని పట్టించుకోక పరికరాలన్నీ తుప్పుపట్టి మూలన పడ్డాయన్నారు. వీఆర్‌హై స్కూల్ ను వచ్చే విద్యా సంవత్సరం నుండి మళ్లీ ప్రారంభిస్తామని ప్రకటించారు. అత్యాధునిక హంగులతో వీఆర్ హై స్కూల్‌ను తిరిగి ప్రారంభిస్తామన్నారు. అందుకు అవసరమైన పనులు ఈనెల 15 నుండి ప్రారంభిస్తాన్నారు. మాది మాటల ప్రభుత్వము కాదు చేతల ప్రభుత్వమని నిరూపిస్తామన్నారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయండి

- వీఎస్‌యూలో మౌలిక సదుపాయాల కొరత
- శాసనసభలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి
- సానుకూలంగా స్పందించిన మంత్రి నారా లోకేష్
- నూతన కళాశాలల ఏర్పాటుకు కృషి చేస్తామని వెల్లడి



నెల్లూరు, (చైతన్యరథం): గత ప్రభుత్వం అనాలోచితంగా తీసుకొచ్చిన 42 జీవో వల్ల నెల్లూరు జిల్లాలో దశాబ్దాల చరిత్ర కలిగిన ఎన్నో ఎయిడెడ్ కళాశాలలు మూతపడ్డాయని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు.

బుధవారం ఆమె శాసనసభలో జిల్లాలోని పలు విద్యా సంబంధ సమస్యలను ప్రస్తావించారు. నెల్లూరు జిల్లా కేంద్రంలో మహిళా డిగ్రీ కళాశాల మాత్రమే ఉందని, పురుషుల డిగ్రీ కళాశాల లేకపోవడంతో ప్రైవేట్ విద్యా సంస్థల్లో చదవడం పేద విద్యార్థులకు భారంగా మారిందన్నారు. చాలా డిగ్రీ కళాశాలల్లో హిస్టరీ, ఎకనామిక్స్, కామర్స్ లాంటి ఆర్ట్స్ విభాగాలు లేకపోవడంతో గ్రూప్-1 లాంటి పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు సమస్యగా ఉందని ఆమె సభ దృష్టికి తెచ్చారు. జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల లేదని, విక్రమ సింహపురి యూనివర్సిటీలో ఇంజనీరింగ్, ఫార్మా కళాశాలలకు అనుమతులు వచ్చినా గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఏర్పాటు కాలేదన్నారు. విక్రమ సింహపురి యూనివర్సిటీలో ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలలను ఏర్పాటు చేసి జిల్లాలో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ఆమె విద్యా శాఖా మంత్రి నారా లోకేష్‌ను కోరారు. టీచింగ్, నాన్ టీచింగ్ విభాగాలలో ఖాళీలను భర్తీ చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. దాదాపు 2 వేల మంది విద్యార్థులు చదివే విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో తాగునీటి సమస్యను పరిష్కరించడంతో పాటు ఒక హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. దీనిపై మంత్రి లోకేశ్ స్పందిస్తూ త్వరలోనే ఉన్నత విద్యా రంగంలో సమూల మార్పులు చేసి సంస్కరణలు తీసుకొస్తామన్నారు. చాలా చోట్ల ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు తక్కువగా ఉన్నాయని, ప్రభుత్వ కళాశాలలను ఇండస్ట్రీలలో అనుసంధానం చేసి కొత్త కళాశాలల ఏర్పాటుతో పాటు అడ్మిషన్లు పెంచే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు సైతం ఎయిడెడ్ కళాశాల నుంచే గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన ఎయిడెడ్ వ్యవస్థకు పూర్వ వైభవం తీసుకువస్తామన్నారు. విక్రమ సింహపురి యూనివర్సిటీలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది నియామకాలను చేస్తామని హామీ ఇచ్చారు.

# పట్టు రైతులను ప్రోత్సహించాలి

***గళం వినిపించిన పలమనేరు ఎమ్మెల్యే అమర్***



పలమనేరు, (చైతన్యరథం): సిరికల్చర్ రైతులకు ప్రోత్సాహాన్ని ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొన్న ఆయన పట్టు రైతుల సమస్యలపై శాసనసభలో తన గళం వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు అప్పటి టీడీపీ ప్రభుత్వం పట్టు రైతులను అన్ని విధాలా ప్రోత్సహించి ఆదుకుందన్నారు. అప్పట్లో షెడ్లు, యంత్రాలు, ఎరువులు, పురుగుల మందులను సబ్సిడీ ధరలకు అందించడమే గాక పండించిన గూళ్లకు ప్రోత్సాహంగా ఇన్సెంటివ్ ఇచ్చి ప్రోత్సహించిందన్నారు. అయితే ఆ తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం పట్టు రైతులను అన్ని విధాల విస్మరించిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు గడుస్తున్న తరుణంలో పట్టు రైతులకు పెండింగ్‌లో ఉన్న ఇన్సెంటివ్‌ను మంజూరు చేయించాలని ఆ రైతాంగం తరపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.

# చంద్రగిరిలో కూటమి హయాంలో చురుగ్గా అభివృద్ధి పనులు

చంద్రగిరి, (చైతన్యరథం): పాకాల మండలం వల్లివేడు పంచాయతీలో మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి హాజరయ్యారు. పాకాల మండలం పరిధిలోని వల్లివేడు పంచాయతీకి విచ్చేసిన మహిళా నేత పులివర్తి సుధా రెడ్డికి కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు. మహిళలు హారతులు పట్టి తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో వెలసిన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో వల్లివేడు పంచాయతీలో ముస్లిం కాలనీలో ఓవర్ హెడ్ ట్యాంక్ , డ్రైనేజ్, వీధి లైట్లు మరమత్తులు జరిగాయి. ముస్లిం కాలనీలో ఓవర్ హెడ్ ట్యాంక్ మరమత్తులు చేసి .త్రాగునీటి సమస్యను పరిష్కరించారు. ముస్లిం కాలనీలో త్రాగునీరు సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే పులివర్తి నానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వల్లివేడు పంచాయతీలోని సమస్యల గురించి మహిళలను అడిగి తెలుసుకున్నారు.



# నెల్లూరుకు తలమానికంగా ఎన్టీఆర్ నెక్లెస్ ఘాట్

**నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి**




నెల్లూరు, (చైతన్యరథం): నెల్లూరు చెరువు మీద ఎన్టీఆర్ నెక్లెస్ ఘాట్ నిర్మించే అదృష్టం తనకు దక్కిందని నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. నుడా కార్యాలయంలో కోటంరెడ్డి మాట్లాడారు. మంత్రి నారాయణ సహకారంతో నుడాను నెంబర్ వన్‌గా గతంలో తీర్చిదిద్దానని, పేద ప్రజలకు సైతం అందుబాటులో ఉండేలా ఆహ్లాదకరమైన పార్క్ లను అందుబాటులోకి తెచ్చానని గుర్తు చేశారు. ప్రజాప్రతినిధుల సహకారంతో నుడాను అభివృద్ధి చేస్తామన్న అయన, తిక్కన సోమయాజులు దగ్గర నుంచి పుచ్చలపల్లి సుందరయ్య, పొనకా కనకమ్మ వంటి మహనీయులను గుర్తు చేసేలా వారి విగ్రహాలు ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని దుకాణాలు, షాపింగ్ మాల్స్, కాలేజీ, ప్రభుత్వ ఆఫీస్‌ల వద్ద ఐలవ్ నెల్లూరు బోర్డును ఏర్పాటు చెయ్యాలని కోరుతున్నట్లు కోటంరెడ్డి తెలిపారు. నెల్లూరోళ్లకు ప్రాంతీయ అభిమానం ఎక్కువగా ఉంటుందని, అందుకే ఈ బోర్డులు ఏర్పాటు చెయ్యమని కోరుతున్నామన్నారు. నెల్లూరుని శుభ్రంగా ఉంచుకుందామనే భావన అందరిలోనూ రావాలనేదే తన అభిమతమని వివరించారు.క్లీన్ అండ్ గ్రీన్‌లో, అభివృద్ధిలో నుడాను నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతామని కోటంరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కొన్ని ఆఫీస్‌లకు, ప్రభుత్వ స్కూల్స్ కి నుడా తరపునే బోర్డులు స్పాన్సర్ చేస్తామని తెలిపారు. ఎంఐజీ లేవుట్స్‌లో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. త్వరలోనే ఆ లేవుట్స్ లో తాగునీరు, కరెంట్, రోడ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వైసీపీ హయాంలో నుడాని నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ ఆనంద్, మంత్రి నారాయణ సహకారంతో నుడా తరపున ఎక్కువ ఎంఐజీ లేవుట్స్ వేస్తున్నామని తక్కువ ధరకే ప్రజలకు మంచి ప్లాట్స్‌ని అందుబాటులోకి తెస్తామని చెప్పారు. నెల్లూరు సిటీలో ట్రాఫిక్ తగ్గించేలా ఆత్మకూరు బస్టాండ్‌ను వేరే చోటుకు మారుస్తామని, మంత్రి నారాయణ ఆలోచనలు కూడా అవే అన్నారు. రోడ్లు పరిశుభ్రంగా ఉండేందుకు అవసరమైతే తానే చీపురు పట్టుకుని రోడ్డు మీదకి వస్తానని కోటంరెడ్డి స్పష్టం చేశారు. గతంలో జరిగిన తప్పులు ఇక నుడాలో జరగవని, జరగనివ్వనని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ హిమబిందు, ఏవో రాజు పాల్గొన్నారు

# అధ్యక్షా.. ఎన్టీఆర్ కలల ప్రాజెక్టులను సాకారం చేయండి

రాప్తాడు, (చైతన్యరథం): నియోజకవర్గంలో సాగు, తాగునీటి సమస్యను పరిష్కరించాలని.. అసెంబ్లీలో ఎమ్మెల్యే పరిటాల సునీత సభ దృష్టికి తీసుకెళ్లారు. జీరో అవర్ మరియు డిమాండ్స్ పై జరిగిన చర్చలో భాగంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడారు. దశాబ్దాలుగా కలలు కంటున్న నదుల అనుసంధానాన్ని నిజం చేసిన అపర భగీరథుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అన్నారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి గోదావరి-బనకచర్ల అనుసంధానం ద్వారా సీమకు జలహారం వేయాలని నిర్ణయించి కొత్త సాగునీటి ప్రాజెక్టుకు రూపకల్పన చేశారన్నారు. తమ జిల్లాలోని అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు, భైరవానితిప్ప ప్రాజెక్టుల నిర్మాణం గురించి గత ప్రభుత్వంలో పట్టించుకోని విషయాన్ని సభ దృష్టికి తీసుకెళ్లారు. అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు పూర్తయితే రాప్తాడు నియోజకవర్గంలో సుమారు 25 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందే అభివృద్ధి చెందుతుందన్నారు. హంద్రినీవా సుజల స్రవంతిలో భాగంగా రూ.804 కోట్ల వ్యయంతో జీడిపల్లి రిజర్వాయర్ నుంచి కృష్ణా జలాలను అప్పర్ పెన్నార్ ప్రాజెక్ట్ కు తీసుకొచ్చేందుకు గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు గారు శిలాఫలకం వేసిన విజయాన్ని గుర్తు చేశారు. 2014-19 మధ్య తమ అభ్యర్థన మేరకు అప్పర్ పెన్నార్ ప్రాజెక్టుకు, భైరవానితిప్ప ప్రాజెక్టుకు కృష్ణా జలాలు తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టారన్నారు. వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆగిపోయిన

**సాగు, తాగునీటి సమస్యలపై గళమెత్తిన ఎమ్మెల్యే సునీత**
**అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు, పీఏబీఆర్ పథకాలను పూర్తి చేయండి**
**36 గ్రామాల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి**



ఈ ప్రాజెక్ట్‌లు వీలైనంత త్వరగా పూర్తీ చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. రాయలసీమ ప్రజల దాహార్తిని తీర్చేందుకు, ఎండిపోయిన ప్రాంతానికి సాగునీరందించేందుకు ఆరోజు ఎన్టీఆర్ తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు-నగరి వంటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారని, ఆయన కన్న కలలు ఆశయాలు నెరవేరాలంటే ఈ ప్రాజెక్టులు పూర్తి కావాలన్నారు. హంద్రీ నీవా కాలువ లైనింగ్ పనులలో భాగంగా డిస్ట్రిబ్యూటరీలు ఏర్పాటు చేసి చెరువులకు నీరు వదలడానికి తూములు ఏర్పాటు చేయడంతో పాటు కాలువపై బ్రిడ్జిలు నిర్మించాలని, భూములిచ్చిన రైతులకు పరిహారం త్వరగా ఇవ్వాలనికోరారు. నడిమివంక కాలువకు ప్రొటెక్షన్ వాల్ నిర్మించాలన్నారు. కనగానపల్లి మండల కేంద్రంలో తీవ్ర వర్షాలకు తెగిపోయిన చెరువు మరమ్మత్తు పనులు చేపట్టడానికి నిధులు మంజూరు చేయాలని సభ దృష్టికి తీసుకొచ్చారు. మరోవైపు మార్చి మొదటి వారంలోనే ఎండలు మండిపోతున్నాయని.. అనంతపురం జిల్లాలో తాగునీటి సమస్య ఎక్కువైందన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో మొత్తం 6 మండలాలు, 94 పంచాయతీలు ఉండగా.. ఇందులో అనంతపురం జిల్లా 3మండలాలలోని 19 పంచాయితీలు.. శ్రీ సత్యసాయి జిల్లా 3మండలాలలోని 17పంచాయతీలు, మొత్తం 36 పంచాయతీల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. వేసవి దృష్ట్యా 36పంచాయతీలలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## గ్రామాభివృద్ధిలో పరిటాల మార్కు

కనకానపల్లి, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మార్క్ కనిపిస్తోందని కనగానపల్లి మండల నాయకులు పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డు సమస్యతో ఇబ్బంది పడుతున్నామని నెమలివరం గ్రామస్థులు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ దృష్టికి తీసుకెళ్లగా ఆమె వెంటనే అధికారులకు తెలియజేసి 2 కోట్ల రూపాయలతో తారు రోడ్డు మంజూరు చేయించారు. తొందరగా పూర్తి చేయాలని ఆదేశించారు అందులో భాగంగా ఈరోజు తారు రోడ్డు పనులకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించిన మండల నాయకులు. నెమలి వరం బాలేపాళ్యం ప్రజలు ఇదంతా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే పరిటాల సునీత వల్లే సాధ్యమవుతోందని హర్షం వ్యక్తం చేశారు.



# పలు సమస్యలపై వినతి పత్రాలు

## విజ్ఞప్తులపై సానుకూల హామీలు

**అమరావతిలో మంత్రులతో ఎమ్మెల్యే దగ్గుపాటి భేటీ**



అనంతపురం, (చైతన్యరథం): నియోజకవర్గంలో సమస్యలపై రాష్ట్ర మంత్రులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కలిశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో అమరావతిలో ఉన్న ఆయన జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కలిశారు. నగరంలో గత కొన్నేళ్లుగా సమస్యగా మారిన నడిమి వంక ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అనంతపురం నగరంతో పాటు రాప్తాడు నియోజకవర్గంలో భారీ వర్షాలు కురిసిన సమయంలో మరువ వంక, నడిమి వంకలకు పెద్ద ఎత్తున నీరు వస్తోందన్నారు. దీని వలన వరదనీరు కాలనీల్లోకి చొచ్చుకెళ్లి చాలా ఇళ్లు నీట మునుగుతున్నాయన్నారు. ఇప్పటికే ఇలాంటి పరిస్థితి ఇటీవల రెండు సార్లు జరిగిందన్నారు. అందుకే ఈరెండు కాల్వల చుట్టూ ప్రొటెక్షన్ వాల్ నిర్మించాలన్నారు. ఇందుకోసం మొత్తం 88కోట్ల రూపాయల వరకు రక్షణ గోడనిర్మాణానికి అవసరం అవుతుందన్నారు. ఈ మొత్తాన్ని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించారు. విధులు వెంటనే వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యల గురించి బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కలిశారు. అనంతపురము జిల్లా కేంద్రంకు జిల్లాలోని చాలా ప్రాంతాల వారు విద్యను అభ్యసించడానికి ఎక్కువ మంది పేద మధ్యతరగతి, వెనుకబడిన వర్గాలకు సంబంధించిన విద్యార్థులు వస్తున్నారన్నారు. వీరిలో ఎక్కువ మంది హాస్టల్లో ఉండి విద్యను అభ్యసిస్తున్నట్లు వివరించారు. అయితే గిల్డ్ ఆఫ్ సర్వీస్ స్కూల్లో ఆవరణములో బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్ మూడు ఉన్నాయని అయితే అక్కడ భవనాలు పురాతనమైనవి కావడంతో వర్షాకాలం ప్రారంభం కాగానే వర్షపునీరు రావడం, పై పెచ్చులు ఊడిపోవడం వంటి సమస్యలు ఉన్నట్లు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థులు సంఖ్యను దృష్టిలో ఉంచుకొని అదనపు భవనాలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా 7 నెలల నుంచి మెస్, కాస్మోటిక్ చార్జీలు పెండింగ్ లో ఉండటం వలన వలన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా పోస్ట్ మెట్రిక్ 2 కోట్ల 3 లక్షల రూపాయలు, ఫ్రీ మెట్రిక్ కోటి 11 వేల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని.. వెంటనే వాటిని మంజూరు చేసి విద్యార్థులు ఇబ్బంది పడకుండా చూడాలన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకుంటామని.. వసతి గృహాల సమస్యల పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత అన్నారు. పెండింగ్లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలు త్వరలోనే విడుదలవుతాయని మంత్రి అన్నారు.



# పనులెప్పుడు చేస్తారు.. నీళ్ళెప్పటికిస్తారు!

**అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే పల్లె సింధూర**



పుట్టపర్తి, (చైతన్యరథం): పుట్టపర్తి నియోజకవర్గంలో 6 మండలాల్లో ఉన్న 193 చెరువులు రెండు రిజర్వాయర్లు హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా ఎప్పట్లోగా పనులు పూర్తి చేసి పుట్టపర్తి, (చైతన్యరథం): నీరు ఇస్తారు తెలపాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం ద్వారా అసెంబ్లీలో రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని ప్రత్యేకంగా కోరారు. ఈ చెరువులు నింపి పుట్టపర్తి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయాలనే ఆలోచనతో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2018 లో రూ. 3 కోట్ల 40 లక్షలతో (డి పీఆర్ )డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ కోసం నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. మా నియోజకవర్గంలోని ఈ 193 చెరువులతో పాటు రెండు రిజర్వాయర్లకు నీళ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ద్వారా కేటాయించిన బడ్జెట్ ఎంత? ఎప్పటిలోగా పనులు పూర్తి చేస్తారో తెలపాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రభుత్వం ద్వారా రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఈ సందర్భంగా సమాధానం అడిగారు. వీటి పనులకు రైతుల నుంచి ఎంత భూసేకరణ చేశారు రైతులకు చెల్లించిన పరిహారం ఎంత ఇంకా ఎంతమందికి చెల్లించాల్సి ఉంది? ఆ మిగతా పరిహారం ఎప్పటిలోగా రైతులకు చెల్లిస్తారో ప్రభుత్వం ద్వారా తెలపాలని ఎమ్మెల్యే కోరారు. హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా ఈ నాలుగు జిల్లాల్లో ఉన్న సుమారు ఆరు లక్షల ఐదువేల ఎకరాలకు సాగునీరు, ప్రజలకు త్రాగునీరు అందించే ఉద్దేశంతో చేపట్టిన పథకమని అన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 3లక్షల 25వేల ఎకరాలకు సాగునీరు , ప్రజలకు త్రాగునీరు అందించే ఉద్దేశంతో వెనుకబడిన కరువు ప్రాంతమైన ఈ పుట్టపర్తి ప్రాంతానికి ఈ హంద్రీ నీవా జలాలను అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు పుట్టపర్తి ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా సాగునీరు త్రాగునీరు అందించాలని ఎంతో మంచి ఆలోచనలతో ముందుకు వెళ్తున్న ఈ ప్రభుత్వం ఏమైనా డిస్ట్రిబ్యూటర్ సెక్షన్ ఏర్పాటుకు డిపిఆర్ ప్రాజెక్టు రిపోర్టు తయారు చేశారా? వాటిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారో సమగ్రంగా తెలపాలని కోరారు. హంద్రీనీవా కాలువ చుట్టుపక్కల ప్రాంతాల్లో రైతుల పొలాలు ఉన్నాయని ఈ పొలాలకు రైతుల వెళ్లాలంటే ఐదారు కిలోమీటర్లు, సుదూరం ప్రాంతం ప్రయాణించి వెళ్లాల్సి ఉందని ఈ కాలువలపై బ్రిడ్జి నిర్మాణాలు చేపడితే రైతులకు సౌకర్యవంతంగా ఉంటుందని మంత్రి రామానాయుడు దృష్టికి తీసుకు పోయారు. తరుగువాళ్ళపల్లి బుక్కపట్నం మండలం రాజంపల్లి మారాల కొత్తచెరువు మండలం పోతులకుంట మీర్జాపురం పాత దేవరపల్లి పుట్టపర్తి పెద్ద కమ్మవారిపల్లి ప్రాంతాల్లో హంద్రీనీవా కాలువలపై బ్రిడ్జిలు నిర్మించాలని కోరారు. హంద్రీనీవా ద్వారా చెరువులు నింపడానికి కాలువల్లో సూయాజ్ గేట్లు ఏర్పాటు చేయాలని మంత్రి నిమ్మలను ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కోరిక మేరకు 193 చెరువులు తోపాటు 2 రిజర్వాయర్ల నిర్మాణం పనులకు ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకుంటుందని మంత్రి నిమ్మల వెల్లడించారు. ఈ చెరువులకు నీరు తీసుకురావాలంటే సుమారు 3800 క్యూసెక్కుల నీరు అవసరమన్నారు.ముఖ్యంగా హెచ్ ఎం ఎస్ఎస్ ద్వారా నీటిని తీసుకురావాల్సి ఉంది. ఆ పనులు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సాగుతున్నాయని మంత్రి తెలిపారు. హంద్రీ నీవా కాలువలపై బ్రిడ్జి నిర్మాణానికి మంత్రి సానుకూలత వ్యక్తం చేశారు.

## బాబా శతజయంతోత్సవాలకు రండి



పుట్టపర్తి, (చైతన్యరథం): విజయవాడ లోని మంత్రి నారా లోకేష్ నివాసం ఉండవల్లి లో ఎమ్మెల్యేలు పల్లె సిందూర రెడ్డి తోపాటు పరిటాల సునీతమ్మ, బందారు శ్రావణి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పుట్టపర్తి నియోజకర్గానికి సంబంధించిన పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పుట్టపర్తి ఎయిర్ పోర్టును అన్ని వసతులతో కూడిన ఈ ఎయిర్ పోర్టును అంతర్జాతీయ స్థాయిలో విస్తరించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఏడాది నవంబర్లో జరిగే భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతోత్సవాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. సత్య సాయి బాబా జయంతి దినాన్ని రాష్ట్ర పండుగ గుర్తించి మానవ వనరుల దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి నారా లోకేష్‌ను కోరారు. ఇంటర్ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలనిరెడ్డి విన్నవించారు. దీనికి మంత్రి నారా లోకేష్ స్పందించి సత్యసాయిబాబా జయంతి ఉత్సవాలకు ఉన్నత అధికారులు ప్రజాప్రతినిధులతో ఒక కమిటీ వేసి నిధులు ఏర్పాటుకు ప్రభుత్వం తగిన సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు

### మనవరాలి చిట్‌చాట్

# అమ్మమ్మ ఖాతా నుంచి రూ.80 లక్షల హాంఫట్

**టీచర్ సాయంతో రంగంలోకి పోలీసులు**

**ఆకతాయి యువకుల ఆటకట్టు**



హరియాణాలోని గురుగ్రామ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థిని ఒక యువకుడితో సోషల్ మీడియాలో స్నేహం చేసి మోసపోయింది. తన కుటుంబానికి భారీ ఆర్థిక నష్టాన్ని తెచ్చిపెట్టింది. ఆ కేటుగాడు విద్యార్థిని ఫొటోను ఎడిట్ చేసి అశ్లీలంగా మార్చాడు. దాన్ని చూపించి ఆమెను బ్లాక్ మెయిల్ చేశాడు. డబ్బులు ఇవ్వకుంటే, ఆ ఫొటోలను సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేస్తానన్నాడు. కేటుగాడి బెదిరింపులకు భయపడిన బాలిక తన నానమ్మ బ్యాంకు ఖాతాల నుంచి నెట్ బ్యాంకింగ్ ద్వారా డబ్బులు పంపడం ఆరంభించింది. ఇలా నెలల తరబడి సదరు బాలికను బెదిరించి, దాదాపు రూ.80 లక్షలను సదరు మోసగాడు దోచుకున్నాడు. తన బాధను ఇంట్లో ఎవరితోనూ చెప్పుకోలేకపోయిన బాధిత విద్యార్థిని, చివరకు ఈ విషయాన్ని తన ఆప్త మిత్రురాలికి తెలియజేసింది. ఆ మిత్రురాలు వెంటనే బాధిత విద్యార్థిని కుటుంబ సభ్యులకు ఈ వివరాలన్నీ చెప్పింది.

**రూ.5.13 లక్షల నగదు రికవరీ**

దీంతో బాధిత బాలిక కుటుంబ సభ్యులు 2024 డిసెంబరు 21న ఈ అంశంపై గురుగ్రామ్‌లోని సెక్టార్–10 పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాలిక సోషల్ మీడియా ఖాతాల ఛాటింగ్ హిస్టరీ, బ్యాంకు అకౌంట్ల సమాచారం ఆధారంగా దర్యాప్తు చేసిన పోలీసులు కీలక నిందితుడిని గుర్తించారు. గురుగ్రామ్‌లోని గడీ హర్‌సరూ ఏరియాలో ఉన్న హయత్‌పూర్ రోడ్ కాలనీకి చెందిన నవీన్ కుమార్‌ను సోమవారం అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి రూ.5.13 లక్షల నగదును, బాధిత బాలిక డెబిట్ కార్డును రికవర్ చేశారు. విద్యార్థినిని బ్లాక్ మెయిల్ చేసిన ఈ కేసులో ఇప్పటి వరకు ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు సెక్టార్–10 పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జి ఇన్‌స్పెక్టర్ రాంబీర్ తెలిపారు. విచారణలో అనేక ముఖ్యమైన ఆధారాలు లభించాయన్నారు. బాలికను బ్లాక్ మెయిల్ చేసిన ఈ ముఠాలో ఇంకా ఎక్కువ మంది నిందితులు ఉండొచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వారి కోసం గాలింపు కొనసాగుతోందని తెలిపారు. నిందితులందరికీ శిక్ష పడుతుందని విద్యార్థిని, ఆమె కుటుంబ సభ్యులకు పోలీసులు హామీ ఇచ్చారు.

ఈ ఉచ్చులో విద్యార్థిని ఎలా చిక్కుకుంది?

నిందితుడు నవీన్ తొలుత విద్యార్థినితో సోషల్ మీడియాలో ఛాట్ చేయడం ప్రారంభించాడు. క్రమంగా ఆమె నమ్మకాన్ని గెలుచుకున్నాడు. ఆ తర్వాత బాలిక ఫోన్ నంబర్‌ను తీసుకొని, ఛాట్‌ను వీడియో కాల్‌కు మార్చాడు. ఈ సమయంలో అతడు రహస్యంగా విద్యార్థిని ఫొటోలు తీశాడు. వాటిని అశ్లీలంగా ఉండేలా ఎడిట్ చేయించాడు. వాటిని సోషల్ మీడియాలో వైరల్ చేస్తానని బాలికను బెదిరించి డబ్బులు వసూలు చేశాడు.

పెరుగుతున్న సైబర్ నేరాల ముప్పు

పెరుగుతున్న సైబర్ నేరాల ముప్పునకు ఈ ఘటన నిదర్శనంగా నిలుస్తోంది. ముఖ్యంగా టీనేజర్లు సోషల్ మీడియా ఉచ్చులో సులభంగా చిక్కుకునే అవకాశం ఉంది. అందుకే తల్లిదండ్రులు, పెద్దలు తమ పిల్లల ఆన్‌లైన్ కార్యకలాపాలపై తప్పకుండా నిఘా ఉంచాలి. సోషల్ మీడియాలో అపరిచితులతో స్నేహం చేయకుండా ఉండాలని పోలీసులు కోరుతున్నారు.

# పెళ్లయిన రెండు రోజులకే ప్రసవం

**హతాశులై నిలదీసిన వరుడి వర్గం**



లక్నో: పెళ్లి జరిగిన రెండు రోజులకే నవ వధువు ఒక బిడ్డకు జన్మనిచ్చింది. దీంతో వరుడు, అతడి కుటుంబ సభ్యులు షాకయ్యారు. ప్రసవించిన బిడ్డకు తండ్రి ఎవరో ఆమె చెప్పాలని డిమాండ్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో ఈ సంఘటన జరిగింది. ఫిబ్రవరి 24న ఒక జంటకు చాలా గ్రాండ్‌గా పెళ్లి జరిగింది. మరునాడు నవ వధువు అత్తవారింటికి వెళ్లింది. కాగా, ఫిబ్రవరి 26న ఉదయం నవ వరుడి కుటుంబ సభ్యులకు టీ కూడా నవ వధువు ఇచ్చింది. అయితే ఆ సాయంత్రం కడుపులో తీవ్ర నొప్పితో ఆమె బాధపడింది. వరుడు, అతడి కుటుంబ సభ్యులు సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఆ మహిళకు పురిటి నొప్పులు వచ్చినట్లు డాక్టర్లు తెలిపారు. ఆ తర్వాత ఆమె ఒక బిడ్డకు జన్మనిచ్చింది. దీంతో పెళ్లైన రెండు రోజులకే నవ వధువు బిడ్డను ప్రసవించడంపై వరుడు, అతడి కుటుంబ సభ్యులు హతాశులయ్యారు. ఈ నేపథ్యంలో ఆ మహిళను భార్యగా స్వీకరించేందుకు వరుడు నిరాకరించాడు. మరోవైపు పెళ్లి సమయంలో వధువు పెద్ద లెహంగా ధరించిందని దీంతో ఆమె కడుపుతో ఉన్నట్లుగా తమకు అనుమానం రాలేదని వరుడి సోదరి తెలిపింది. శోభనం రోజున కొత్త జంట విడిగా ఉన్నారని ఆమె చెప్పింది. ఈ నేపథ్యంలో వధువు జన్మనిచ్చిన బిడ్డకు తండ్రి ఎవరో ఆమె చెప్పాలని డిమాండ్ చేసింది. కాగా, ఈ సంఘటనకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

### నైపుణ్యాభివృద్ధి, కొత్త ఆవిష్కరణలతోనే

# ఉద్యోగాల కల్పన సాధ్యం : ప్రధాని మోదీ

**ప్రోత్సాహమివ్వాలని భాగస్వామ్యపక్షాలకు పిలుపు**




ప్రజల్లో నైపుణ్యాభివృద్ధి, ప్రతిభను పెంపొందించడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడంతోనే ఉద్యోగ కల్పన సాధ్యమవుతుందని ప్రధాని మోదీ అన్నారు. అప్పుడే ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని చెప్పారు. ఇందుకు భాగస్వామ్యపక్షాలన్నీ కలిసి రావాలని, నైపుణ్యాభివృద్ధికి, ఆవిష్కరణలకు తోడ్పాటు అందించాలని కోరారు. బడ్జెట్ అనంతరం ఉద్యోగ కల్పన అంశంపై నిర్వహించిన వెబినార్‌లో ఆయన పాల్గొని బుధవారం మాట్లాడారు. 2014 నుంచి ఇప్పటి వరకు 3 కోట్ల మంది యువతకు నైపుణ్య శిక్షణ అందించామని ప్రధాని మోదీ తెలిపారు. వెయ్యి ఐటీఐలను అప్‌గ్రేడ్ చేయడంతో పాటు, ఐదు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలను నెలకొల్పాలని భావిస్తున్నామన్నారు. దేశ అభివృద్ధికి ప్రతిభ, సామర్థ్యాల పెంపు మూల స్తంభాలని పేర్కొన్నారు. దేశ విద్యా విధానం ప్రస్తుతం పరివర్తన చెందుతోందన్నారు. భారత్ ప్రస్తుతం 3.8 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉందని, త్వరలోనే 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని చెప్పారు. ఏఐ సామర్థ్యాలను పెంచుకోవడం కోసం త్వరలో నేషనల్ లార్జ్ లాంగ్వేజీ మోడల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు మోదీ తెలిపారు.

### కుంభమేళా అందరికీ ఆనందం..

# రూ.30కోట్లు సంపాదించిన పడవల యజమాని

- **బడ్జెట్ సమావేశంలో యూపీ సీఎం యోగి వెల్లడి**
- **విపక్షాల విమర్శలకు ఘాటు సమాధానం**



ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో జరిగిన ప్రపంచంలోనే అతి పెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా ఘనంగా ముగిసింది. అయితే దీని నిర్వహణపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ గట్టిగా బదులిచ్చారు. కుంభమేళా వల్ల ఎంతోమంది ఆర్థికంగా లాభపడ్డారని తెలిపారు. ఓ కుటుంబం 130 పడవలు నడిపిస్తూ ఏకంగా దాదాపు రూ.30 కోట్లు ఆర్జించిందని వెల్లడించారు. రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా యోగి ఆదిత్యనాథ్ అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ప్రయాగ్‌రాజ్‌లో పడవలు నడిపేవారు దోపిడీకి గురయ్యారని సమాజ్ వాదీ పార్టీ చేసిన ఆరోపణలపై సీఎం సభలో స్పందించారు. "పడవ నడిపే ఓ వ్యక్తి విజయగాథను నేను పంచుకోవాలని అనుకుంటున్నా. అతడి కుటుంబానికి 130 పడవలు ఉన్నాయి. కుంభమేళా సమయంలో ఒక్కో పడవతో రోజుకు రూ.50వేల నుంచి రూ.52వేల వరకు సంపాదించా రు. అంటే 45రోజులకు ఒక్కో పడవతో దాదాపు రూ.23లక్షల చొప్పున ఆదాయం సమకూరింది. అలా మొత్తంగా 130 పడవలతో రూ.30కోట్లు ఆర్జించారు" అని యోగి వివరించారు.

ఈ మహా కుంభమేళాకు దేశ విదేశాల నుంచి కోట్లాది మంది భక్తులు ప్రయాగ్‌రాజ్ చేరుకుని త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించారని సీఎం తెలిపారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా కుంభమేళా నిర్వహించామని పేర్కొన్నారు. 45 రోజుల్లో ఒక్క నేరం కూడా చోటు చేసుకోలేదన్నారు. కుంభమేళా నిర్వహణ కోసం రూ.7500 కోట్ల పెట్టుబడులు పెట్టగా.. దాదాపు రూ.3లక్షల కోట్ల వ్యాపారం జరిగిందని వెల్లడించారు. హోటల్ పరిశ్రమకు రూ.40వేల కోట్లు, ఆహారం, ఇతర నిత్యావసరాల రంగానికి రూ.33వేల కోట్లు, రవాణాకు రూ.1.5లక్షల కోట్ల మేర ఆదాయం లభించిందన్నారు. ఆర్థికంగా చూస్తే కుంభమేళా నిర్వహణ ఈ ఏడాది దేశ జీడీపీ 6.5శాతం వృద్ధికి ఇది ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు.

# ఒకరి గెలుపు కోసం మరొకరికి శిక్ష!

**- నియోజకవర్గాల పునర్విభజనపై రగులుతున్న దక్షిణాది రాష్ట్రాలు**

**- మొన్న స్టాలిన్ నిన్న కమల్ నేడు విజయ్**



లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రంలోని భాజపా, ఇతర రాష్ట్రాల్లోని పార్టీల మధ్య మాటల యుద్ధం జరుగుతున్న సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని తగ్గిస్తుందన్నారు. దీన్ని అంగీకరించమని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 'నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రం ఆయా రాష్ట్రాలకు స్పష్టమైన వివరణ ఇవ్వాలన్నారు. ఈ విభజన ప్రక్రియ తాజా జనాభా లెక్కల ఆధారంగా ఉంటే పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం గణనీయంగా తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని ఏమాత్రం అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. గత 50 ఏళ్లుగా తమిళనాడు సహా ఇతర దక్షిణాది రాష్ట్రాలు జనాభా పెరుగుదలను నియంత్రించాయని, ఈ క్రమంలో ప్రస్తుత జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాలు విభజించడం సరికాదని పేర్కొన్నారు. ఒకరి గెలుపు కోసం ఇంకొకరిని శిక్షించడం అన్యాయం. దక్షిణాది రాష్ట్రాల్లోని నియోజకవర్గాల సంఖ్య తగ్గినా, ఉత్తరప్రదేశ్, బిహార్ వంటి రాష్ట్రాల్లో ఆ సంఖ్య పెరిగినా సహించేది లేదన్నారు. అన్ని పార్టీలతో కలిసి దీనిపై పోరాడతామన్నారు. ప్రజాప్రతినిధుల కొరత సాధారణ ప్రజలకు సమస్యే కాదు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, నాణ్యమైన విద్య, వైద్యం, రోడ్లు వంటి అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ముందు వాటిపై దృష్టి సారించాలి' అని తన ప్రకటనలో విజయ్ పేర్కొన్నారు.

లోక్సభ నియోజకవర్గాల పునర్విభజన ద్వారా తక్కువ జనాభా ఉన్న రాష్ట్రాల్లో పార్లమెంట్ స్థానాలు తగ్గుతాయంటూ తమిళనాడు కొంతకాలంగా చెబుతోంది. ఈ వ్యాఖ్యలను కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కొట్టిపడేశారు. అయినప్పటికీ దీనిపై పలు రాష్ట్రాలు తమ ఆందోళనను వ్యక్తం చేస్తున్నాయి. ఇక, ఈ అంశంపై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ బుధవారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. అందులో 1971 జనాభాల లెక్కల ఆధారంగానే విభజన చేపట్టాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

# యూపీ అసెంబ్లీలో గుట్కా రేపిన గందరగోళం

**ఎమ్మెల్యే నిర్వాకానికి నిషేధం విధించిన స్పీకర్**

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే ఒక ఎమ్మెల్యే గుట్కా తిని కార్పెట్పై ఉమ్మివేయడంపై స్పీకర్ సతీశ్ మహాన్ ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయన దీని వినియోగంపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై అసెంబ్లీ ప్రాంగణంలో గుట్కా తినడంపై నిషేధం విధించారు. నిబంధనలు ఉల్లఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంగళవారం బడ్జెట్ సమావేశం జరగడానికి ముందు అసెంబ్లీలోకి వస్తున్న సమయంలో కార్పెట్పై గుట్కా గుర్తులను స్పీకర్ గమనించారు. "ఈ నిర్వాకం చేసిన ఎమ్మెల్యే ఎవరో నాకు తెలుసు. వీడియోలో నేనంతా చూశాను. కానీ, ఎవరినీ కించపరచాలని అనుకోవడం లేదు. అందుకే వారి పేరును ప్రస్తావించను. ఎవరైన ఇకపై ఇలాంటి పని చేస్తున్నట్లయితే మిగిలిన సభ్యులు దాన్ని అడ్డుకోవాలని కోరుతున్నాను. అసెంబ్లీని పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత. అలా చేసిన ఎమ్మెల్యే వచ్చి తప్పును అంగీకరిస్తే బాగుంటుంది. లేదంటే అతడిని నేనే పిలుస్తాను" అని సతీశ్ మహాన్ హెచ్చరించారు. అనంతరం దగ్గరుండి కార్పెట్ను శుభ్రం చేయించారు. ఒక వ్యక్తి చేసిన పనికి మిగిలిన వారి గౌరవం ఎందుకు దెబ్బతినాలంటూ స్పీకర్ ప్రశ్నించారు. అసెంబ్లీ ప్రజలకు చెందిందని.. ఇదేమీ వ్యక్తిగత ఆస్తి కాదంటూ మండిపడ్డారు. అసెంబ్లీలో జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన దృశ్యాలు నెట్టింట వైరల్‌గా మారాయి. అయితే.. మరోసారి ఇలాంటి తప్పిదాలు జరగకుండా అసెంబ్లీ ప్రాంగణంలో గుట్కా, పాన్ మసాలా వినియోగించడంపై ఆయన నిషేధం విధించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి రూ. 1000 జరిమానా విధించనున్నారు.

# యుద్ధమే కావాలంటే మేం సిద్ధం

## ట్రంప్ భారీ టారిఫ్‌లపై చైనా

చైనా దిగుమతులపై 20 శాతం సుంకాలు విధిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న చర్యలపై చైనా స్పందించింది. అమెరికా మొదలుపెట్టిన వాణిజ్య యుద్ధంలో చివరివరకు పోరాడటానికి తాము సిద్ధమేనని చైనా పేర్కొంది. "అగ్రరాజ్యం మాతో యుద్ధం చేయడానికి నిశ్చయించుకుంటే అది సుంకాల యుద్ధమైనా, వాణిజ్య యుద్ధమైనా మరే రకమైన యుద్ధమైనా చివరివరకు పోరాడడానికి మేము సిద్ధంగా ఉన్నాము" అని అమెరికాలోని చైనా రాయబార కార్యాలయం ప్రకటించింది. తమపై విధిస్తున్న టారిఫ్లకు ప్రతిగా అమెరికా ఉత్పత్తులపై తాము 10-15 శాతం సుంకాలు విధిస్తామని తెలిపింది.

ఫెంటనిల్ డ్రగ్స్ అక్రమరవాణాను అడ్డుకోవడంలో బీజింగ్ విఫలమవడం వల్లే టారిఫ్లను రెట్టింపు చేస్తున్నట్లు ట్రంప్ పేర్కొంటున్నప్పటికీ ఫెంటానిల్ సంక్షోభం దాని సొంత పనేనని డ్రాగన్ ఆరోపించింది. "ఈ మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకోవడానికి మేము చేస్తున్న ప్రయత్నాలను గుర్తించకుండా యూఎస్ తిరిగి మమ్మల్నే నిందిస్తోంది. సుంకాల పేరుతో ఒత్తిడి చేసి.. బ్లాక్మెయిల్ చేయడానికి ప్రయత్నిస్తోంది. ఇంతకాలం వారికి సహాయం చేసినందుకు వారు మమ్మల్ని శిక్షిస్తున్నారు" అని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ పేర్కొంది.




ప్రపంచ దేశాలపై అమెరికా అనుసరిస్తున్న సుంకాలు, బెదిరింపు వ్యూహాలు తమపై ప్రభావం చూపవని తెలిపింది.

అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి అధికారం చేపట్టిన వెంటనే ట్రంప్ ప్రపంచదేశాలపై వాణిజ్య యుద్ధాన్ని ప్రకటించారు. తమతో వ్యాపారం చేస్తున్న దేశాలపై పరస్పర సుంకాలు విధిస్తానని ప్రకటించారు. ఇందులో భాగంగానే కెనడా, మెక్సికో, భారత్, చైనాలపై సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. యూఎస్ సుంకాలపై చైనా ప్రతీకార చర్యలకు దిగింది. అగ్రరాజ్యం నుంచి దిగుమతి అవుతున్న బొగ్గు, ద్రవీకృత సహజ వాయువుపై (ఎల్ఎన్జీ) 15 శాతం సుంకం విధిస్తున్నట్లు చైనా ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రకటించింది.

ముడి చమురు, వ్యవసాయ పరికరాలు, పెద్ద ఇంజిన్ల కార్లపై 10 శాతం సుంకాన్ని వసూలు చేయనున్నట్లు తెలిపింది. బుధవారం జరిగిన అమెరికా కాంగ్రెస్ సంయుక్త సెషన్‌లో ట్రంప్ మాట్లాడుతూ.. భారత్, చైనాసహా పలు దేశాలపై ఏప్రిల్ 2 నుంచి ప్రతీకార సుంకాలు అమలుచేస్తామని వెల్లడించారు.

## భూమిపైకి వచ్చేదెప్పుడో తెలియట్లేదు



మూడోసారి రోదసిలోకి వెళ్లిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ దాదాపు తొమ్మిది నెలలుగా అంతరిక్ష కేంద్రంలోనే చిక్కుకుపోయారు. ఆమెతోపాటు వెళ్లిన బచ్ విల్మోర్ కూడా అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. అలాగే వారిని భూమిపైకి తీసుకువచ్చేందుకు బైడెన్ ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదని.. దాంతో వ్యోమగాములు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని గతంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. వీటన్నింటిపైనా ఈ వ్యోమగాములు స్పందించారు.

"మేము భూమిమీదకు తిరిగి వచ్చే విషయంలో నెలకొన్న అనిశ్చితి చాలా కష్టమైన అంశం" అని అంతరిక్ష కేంద్రం నుంచి సునీత మీడియాతో మాట్లాడారు. సుదీర్ఘంగా తాము అంతరిక్షంలో ఉండిపోవడంవల్ల వ్యక్తమవుతోన్న ఆందోళనలను తోసిపుచ్చినప్పటికీ.. భూమిపై ఉన్న ప్రజలపై ఈ ప్రభావం ఉంటుందని విలియమ్స్, విల్మోర్ అంగీకరించారు. 2030లో అంతరిక్ష కేంద్రం జీవితకాలం పూర్తయిన తర్వాత నాసా, అంతర్జాతీయ భాగస్వామ్య దేశాలు దాన్ని కక్ష్యనుంచి వేరు చేయనున్నాయి. అప్పటికంటే ముందే ఐఎస్ఎస్‌ను రిటైర్ చేయాలని ఇటీవల మస్క్ ప్రతిపాదించారు. "ఇప్పుడు అత్యున్నత దశలో ఉన్నాం. నిష్క్రమించడానికి సరైన సమయం కాదని నేను భావిస్తున్నాను" అని విలియమ్స్ అభిప్రాయం వ్యక్తంచేశారు.

ఐఎస్ఎస్‌లో చిక్కుపోయిన వారిని బైడెన్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్న విమర్శలపై విల్మోర్ స్పందించారు. "అవి రాజకీయ సంబంధమైన వ్యాఖ్యలు. అవి జీవితంలో ఒక భాగం. ఈ వ్యవహారంలో రాజకీయాలకు ఏమాత్రం జోక్యం లేదని నా అభిప్రాయం. అందరికీ డొనాల్డ్ ట్రంప్, మస్క్‌పట్ల గౌరవం ఉంది. మేం మా దేశానికి, మా నాయకులకు మద్దతు ఇస్తాం. వారికి మా కృతజ్ఞతలు" అని మాట్లాడారు.

2024 జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక 'స్టార్‌లైనర్'లో వారు ఐఎస్ఎస్‌కు చేరుకున్న విషయం తెలిసిందే. ప్రణాళిక ప్రకారం ఐఎస్ఎస్‌లో ఉన్న వ్యోమగాములు సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్‌లు వారం రోజులకే భూమిని చేరుకోవాల్సి ఉంది. అయితే స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వ్యోమగాములు లేకుండానే అది భూమిని చేరుకుంది. సునీతా విలియమ్స్, విల్మోర్ అప్పటినుంచి ఐఎస్ఎస్‌లోనే ఉంటున్నారు. వారిని తిరిగి తీసుకురావడానికి నాసా స్పేస్ఎక్స్ కలిసి పనిచేస్తోంది. ఈ ఇద్దరు వ్యోమగాములను తీసుకురావాలంటే అంతకంటే ముందు కొందరిని ఐఎస్ఎస్‌కు పంపించాల్సి ఉంటుంది. ఈ ప్రయోగం చేపట్టడానికి స్పేస్ ఎక్స్ సమయం కావాలనడంతో ఈ ఆలస్యం జరిగిందని గతంలో అధికారులు పేర్కొన్నారు. ఇక సునీత విలియమ్స్, విల్మోర్ కొన్నిరోజుల క్రితం స్పేస్‌నుంచి మీడియాతో మాట్లాడారు. తమకోసం మార్చి 12న స్పేస్ఎక్స్కు చెందిన క్రూ-10 అంతరిక్షనౌక రానుందని, నౌకలో కొత్తగా ఐఎస్ఎస్‌లోకి వచ్చే వ్యోమగాములు తమ బాధ్యతలు తీసుకోనున్నారని చెప్పారు. తర్వాత మార్చి 19న ఆ నౌకలోనే తిరిగి భూమిమీదకు తాము బయల్దేరనున్నామని తెలిపారు.

## బద్దలైన హవాయి అగ్నిపర్వతం

అమెరికాలోని హవాయి అగ్నిపర్వతం బద్దలైంది. దీంతో 100 అడుగులకు పైగా లావా ఎగసిపడుతుంది. హవాయి అగ్నిపర్వత ప్రాంతంలో ఉన్న ప్రపంచంలోని అత్యంత చురుకైన కిలోవియా శిఖరంపై బిలంనుంచి గతేడాది డిసెంబర్ 23న విస్ఫోటం మొదలైనట్లు అధికారులు తెలిపారు. క్రమంగా విస్ఫోటం పెద్ద ఫౌంటెయిన్లా మారి మంగళవారం అగ్నిపర్వతం నుంచి ఒక్కసారిగా 100 అడుగుల ఎత్తుకు లావా ఎగసిపడిందని హవాయి అగ్నిపర్వత అబ్జర్వేటరీ పేర్కొంది. ప్రస్తుతం లావా 150నుంచి 165 అడుగుల వరకు ఎగసిపడుతోందని.. మరింత ఎత్తుకు చేరే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఈ పర్వతం ఎత్తైన ప్రాంతంలో ఉన్నందువల్ల స్థానిక నివాసితులకు ఎటువంటి ముప్పు లేదని అన్నారు. అగ్నిపర్వతం వద్ద తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆ ప్రాంతాన్ని నో ఫ్లై జోన్‌గా ప్రకటించారు. పర్వత ప్రాంత సమీపంలోకి ప్రజలు ఎవరూ వెళ్లకుండా ఆంక్షలు విధించారు.



## హసీనా అప్పగింతపై స్పందించని భారత్

**అంతర్జాతీయ మీడియాతో యూనస్**

మాజీ ప్రధాని షేక్ హసీనా అప్పగింతపై భారత్‌ను అధికారికంగా సంప్రదించినట్టు బంగ్లాదేశ్ తాత్కాలిక సారథి మహమ్మద్ యూనస్ వెల్లడించారు. కానీ, భారత్ నుంచి ఇప్పటివరకు అధికారిక సమాధానమేదీ రాలేదని తెలిపారు. అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో భాగంగా ఈ విషయాన్ని వెల్లడించారు. రిజర్వేషన్ల వ్యతిరేక నిరసనల్లో పెద్దఎత్తున హింస చెలరేగిన నేపథ్యంలో గతేడాది ఆగస్టులో హసీనా దేశం విడిచి పారిపోయిన సంగతి తెలిసిందే. అప్పటినుంచి భారత్‌లో ఆమె తలదాచుకుంటున్నారు. హసీనాతోపాటు ఆమె హయాంలోని పలువురు మాజీ మంత్రులు, సలహాదారులు, పలువురు అధికారులు మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారంటూ బంగ్లాదేశ్‌కు చెందిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ వారిపై అరెస్టు వారెంట్లు జారీ చేసింది. "హసీనాతోపాటు ఆమెకు సంబంధించిన వ్యక్తులపై విచారణ జరుగుతుంది" అని యూనస్ వెల్లడించారు.

అలాగే తమ అప్పగింత అభ్యర్థనపై భారత్‌నుంచి ఎలాంటి అధికారిక స్పందన రాలేదని చెప్పారు. షేక్ హసీనాను అప్పగించాలంటూ బంగ్లాదేశ్ లేఖ రాసిన విషయాన్ని భారత్ ఇప్పటికే ధ్రువీకరించింది. "షేక్ హసీనా అప్పగింతకు సంబంధించి బంగ్లాదేశ్ హైకమిషన్ నుంచి లేఖ అందింది. ప్రస్తుత పరిస్థితుల్లో దీనిపై ఎటువంటి వ్యాఖ్య చేయలేము" అని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి పేర్కొన్న సంగతి తెలిసిందే. ఇటీవల అవామీ లీగ్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన బహిరంగ కార్యక్రమంలో.. హసీనా జూమ్‌కాల్‌లో హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె కార్యకర్తలను ఉద్దేశిస్తూ మాట్లాడారు. తాను బంగ్లాకు తిరిగి వస్తానని, పార్టీ కార్యకర్తల మరణాలకు ప్రతీకారం తీర్చుకుంటానని ప్రతిజ్ఞ చేశారు. గతంలో మాదిరిగానే అందరికీ న్యాయం చేస్తానన్నారు. మధ్యంతర ప్రభుత్వం ఏర్పడి ఇన్ని నెలలు గడుస్తున్నా.. అల్లర్లు ఆగట్లేదని అన్నారు. యూనస్ ఓ ఉగ్రవాది అని విమర్శించారు. ఆమెను తమ దేశంలోకి రప్పించడమే తమ అత్యంత ప్రాధాన్యమైన లక్ష్యమని ఆ వ్యాఖ్యలపై తాత్కాలిక ప్రభుత్వం స్పందించింది.



## మన సైనికులను చంపిన ఉగ్రవాది దొరికాడు: ట్రంప్

అఫ్గానిస్థాన్ రాజధాని కాబుల్ విమానాశ్రయంలో 2021లో ఆత్మాహుతి పేలుళ్లకు పాల్పడిన సూత్రధారి చిక్కాడు. దాడికి ప్రణాళిక రచించిన కీలక ఉగ్రవాదిని పాకిస్థాన్ సహాయంతో అరెస్టు చేశామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అమెరికా చట్టాల ప్రకారం అతడికి సత్వరమే శిక్ష విధిస్తామని పేర్కొన్నారు. 'ఆ దాడి దేశ చరిత్రలో అత్యంత అవమానకరమైన క్షణం. మూడున్నరేళ్ల క్రితం జరిగిన ఉగ్రదాడిలో 13మంది అమెరికా సైనికులు సహా పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఆ దారుణానికి ఒడిగట్టిన టెర్రరిస్టును అదుపులోకి తీసుకున్నామని ప్రకటిస్తున్నందుకు సంతోషిస్తున్నాను" అని అధ్యక్షుడు వెల్లడించారు. అరెస్టులో సహకరించిన పాకిస్థాన్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆ ఉగ్రవాది పేరు మహమ్మద్ షరీఫుల్లా అని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. 2021, ఆగస్టులో అఫ్గానిస్థాన్లో పౌర ప్రభుత్వాన్ని కూల్చి తాలిబన్లు అధికారాన్ని హస్తగతం చేసుకున్న సంగతి తెలిసిందే. వారి పాలనలో ఆంక్షలకు భయపడి ప్రాణభయంతో పలువురు దేశం విడిచివెళ్లిపోయారు. కంచెలు దాటి, విమానాన్ని పట్టుకొని వేలాడుతూ దేశం దాటేందుకు వారు చేసిన ప్రయత్నాలతో ఎన్నో హృదయ విదారక ఘటనలు చోటుచేసుకున్నాయి. ఒకవైపు ప్రజలు ప్రాణభయంతో బిక్కుబిక్కుమంటున్న తరుణంలో ఉగ్రవాదులు తమ పంజా విసిరారు. కాబుల్ విమానాశ్రయం వెలుపల, అబే గేటులోంచిలోనికి వెళ్లేందుకు జనం భారీగా గుమిగూడిన చోట ఒక పేలుడు సంభవించింది. కాసేపటికే అక్కడికి సమీపంలోని బేరన్ హోటల్ వద్ద మరో పేలుడు చోటుచేసుకుంది. దాంతో 13మంది అమెరికా సైనికులు, అఫ్గానిస్థాన్‌కు చెందిన 170మంది పౌరులు బలయ్యారు. 20 ఏళ్లపాటు అఫ్గానిస్థాన్లో సేవలు అందించిన తమ బలగాలను అమెరికా ఆకస్మికంగా ఉపసంహరించుకోవడంతోనే తాలిబన్లకు అవకాశం లభించింది. ఇది జోబైడెన్ ప్రభుత్వానికి మాయని మచ్చ అయింది. అదే విషయాన్ని తాజాగా ట్రంప్ ప్రస్తావించారు. బైడెన్ బలగాలను ఉపసంహరించుకున్న తీరు చూసే.. ఉక్రెయిన్‌పై దాడికి రష్యా అధ్యక్షుడు పుతిన్ ధైర్యం చేశారని విమర్శించారు. 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య ప్రారంభించింది. మూడేళ్లుగా సాగుతోన్న ఆ యుద్ధాన్ని ముగించేందుకు ట్రంప్ ప్రయత్నాలు మొదలుపెట్టిన సంగతి తెలిసిందే.



### సౌతాఫ్రికాని చిత్తు చేసి..

# ఫైనల్‌కు దూసుకెళ్లిన న్యూజిలాండ్





అన్ని విభాగాల్లో ఆధిపత్యం చెలాయించిన న్యూజిలాండ్ ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్‌కు దూసుకెళ్లింది. బుధవారం లాహోర్ వేదికగా ఏకపక్షంగా సాగిన రెండో సెమీఫైనల్లో న్యూజిలాండ్ 50 పరుగుల తేడాతో సౌతాఫ్రికాను చిత్తు చేసింది. బ్యాటింగ్‌లో కేన్ మామ, రచిన్ రవీంద్ర సెంచరీలతో చెలరేగితే.. బౌలింగ్‌లో మిచెల్ సాంట్నర్ తీన్మార్ బౌలింగ్‌తో సఫారీ పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లకు 362 పరుగుల భారీ స్కోర్ చేసింది. రచిన్ రవీంద్ర(101 బంతుల్లో 13 ఫోర్లు, సిక్స్‌తో 108), కేన్ విలియమ్సన్(94 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లతో 102) శతకాలతో రాణించారు. డారిల్ మిచెల్(37 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 49) , గ్లేన్ ఫిలిప్స్ (18 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 49 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. సౌతాఫ్రికా బౌలర్లలో లుంగి ఎంగిడి(3/72) మూడు వికెట్లు తీయగా.. కగిసో రబడా(2/70) రెండు వికెట్లు పడగొట్టాడు. వియాన్ మల్డర్(1/48)కు ఓ వికెట్ దక్కింది.

**ఒత్తిడికి చిత్తు**

అనంతరం సౌతాఫ్రికా నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 312 పరుగులే చేసి ఓటమిపాలైంది. కెప్టెన్ టెంబా బవుమా(71 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 56), రాసీ వాన్ డెర్ డస్సెన్(66 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 69) హాఫ్ సెంచరీలతో రాణించారు. చివర్లో డేవిడ్ మిల్లర్(67 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్లతో 100 నాటౌట్) అజేయ శతకంతో ఒంటరి పోరాటం చేశాడు. భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో సఫారీ బ్యాటర్లు ఒత్తిడికి చిత్తయ్యారు.

న్యూజిలాండ్ బౌలర్లలో మిచెల్ సాంట్నర్(3/43) మూడు వికెట్లు తీయగా.. గ్లేన్ ఫిలిప్స్(2/27), మ్యాట్ హెన్రీ(2/43) రెండేసి వికెట్లు పడగొట్టారు. మైకేల్ బ్రేస్‌వెల్(1/53), రచిన్ రవీంద్ర తలో వికెట్ తీసారు. ఈ గెలుపుతో ఆదివారం దుబాయ్ వేదికగా జరిగే ఫైనల్లో టీమిండియాతో న్యూజిలాండ్ అమీతుమీ తేల్చుకోనుంది.

**దెబ్బతీసిన సాంట్నర్..**

భారీ లక్ష్యఛేదనలో సౌతాఫ్రికాకు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఆదిలోనే ఓపెనర్ ర్యాన్ రికెల్టన్(17)ను మ్యాట్ హెన్రీ పెవిలియన్ చేర్చాడు. దాంతో బ్యాటింగ్‌కు వచ్చిన రాసీ వాన్ డెర్ డస్సెన్‌తో టెంబా బవుమా ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఈ ఇద్దరూ భారీ షాట్లతో వేగంగా పరుగులు చేశారు. 64 బంతుల్లో బవుమా.. 51 బంతుల్లో వాన్ డెర్ డస్సెన్ హాఫ్ సెంచరీలు సాధించారు. క్రీజులో ప్రమాదకరంగా మారిన ఈ జోడీని సాంట్నర్ విడదీసాడు. బవుమాను క్యాచ్ ఔట్ చేసి రెండో వికెట్‌కు నమోదైన 105 పరుగుల భాగస్వామ్యానికి తెరదించాడు. ఆ కాసేపటికే వాన్ డెర్ డస్సెన్‌ను క్లీన్ బౌల్డ్ చేసిన సాంట్నర్.. డేంజరస్ బ్యాటర్ హెన్రీచ్ క్లాసెన్(3)ను కూడా పెవిలియన్ చేర్చి సౌతాఫ్రికా పతనాన్ని శాసించాడు.

**సెంచరీతో మిల్లర్ పోరాడినా..**

ఎయిడెన్ మార్క్‌రమ్(31) కాసేపు పోరాడినా.. రచిన్ రవీంద్ర రిటర్న్ క్యాచ్‌తో పెవిలియన్ చేర్చాడు. దాంతో సఫారీ ఓటమి ఖాయమైంది. వియాన్ మల్డర్(8), మార్కో జాన్సెన్(3), కేశవ్ మహరాజ్(1), కగిసో రబడా(16) వరుసగా ఔటవ్వగా.. మరో ఎండ్‌లో డేవిడ్ మిల్లర్ ఒంటరి పోరాటం చేశాడు. కానీ చేయాల్సిన పరుగులు ఎక్కువగా ఉండటంతో సౌతాఫ్రికా ఓటమి ఖాయమైంది. అయినా మిల్లర్ ఆఖరి వరకు క్రీజులో ఉండి శతకం పూర్తి చేసుకున్నాడు.

---

### పాపం పాకిస్థాన్..

## భారత్ దెబ్బకు ఎంత కష్టమొచ్చే..!




ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ఆతిథ్యం ఇస్తున్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటుంది. ఒక్క విజయం సాధించకుండానే లీగ్ దశలోనే పాకిస్థాన్ జట్టు ఇంటి ముఖం పట్టడంతో ఈ టోర్నీ నిర్వహణ పీసీబీకి తలకు మించిన భారంగా మారింది.

పాకిస్థాన్ లేని మ్యాచ్‌లను చూసేందుకు ప్రేక్షకులు మైదానాలకు రావడం లేదు. దాంతో సౌతాఫ్రికా వర్సెస్ న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న రెండో సెమీఫైనల్ మ్యాచ్‌కు ప్రేక్షకులను రాబట్టేందుకు పీసీబీ వింత ఆఫర్‌ను ప్రకటించింది.

మ్యాచ్‌కు హాజరయ్యే ప్రేక్షకులకు ఇఫ్తార్ విందు ఇస్తామని పేర్కొంది. ఈ ఇఫ్తార్ బాక్స్‌లో డేట్స్, జ్యూస్, మినీ పిజ్జాను ఇచ్చింది. ప్రస్తుతం రంజాన్ ఉపవాసం నడుస్తుండటంతో పీసీబీ ఈ నిర్ణయం తీసుకుంది. సాయంత్రం 6 గంటల సమయంలో మ్యాచ్‌కు వచ్చిన ప్రేక్షకులకు ఈ ఇఫ్తార్ బాక్స్‌లు అందజేశారు. ఈ ప్రకటనతోనైనా ప్రేక్షకుల సంఖ్య పెరుగుతుందని పీసీబీ భావించింది. కానీ ఆశించిన స్థాయిలో ఈ మ్యాచ్‌కు ప్రేక్షకులు రాలేదు.

మరోవైపు భారత్ ఫైనల్ చేరడంతో.. తుది పోరు కూడా దుబాయ్ వేదికగా జరగనుంది. పాక్‌లో పర్యటించేందుకు టీమిండియా నిరాకరించడంతో హైబ్రిడ్ మోడల్‌లో ఈ టోర్నీని నిర్వహించిన విషయం తెలిసిందే. లీగ్ దశలోనే పాకిస్థాన్ నిష్క్రమించడం.. భారత్ ఫైనల్ చేరడంతో ఆ దేశ అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. టీమిండియా కాకుండా ఇతర జట్టు ఫైనల్ చేరి ఉంటే.. లాహోర్ వేదికగా ఫైనల్ మ్యాచ్ జరిగేది. కానీ టీమిండియా కారణంగా 29 ఏళ్ల తర్వాత నిర్వహిస్తున్న ఐసీసీ టోర్నీ ఫైనల్ కూడా నిర్వహించుకోలేని పరిస్థితి ఏర్పడింది.

మరోవైపు లీగ్ దశలోనే పాకిస్థాన్ నిష్క్రమించడం.. వర్షంతో పాకిస్థాన్ వేదికగా జరగాల్సిన మూడు కీలక మ్యాచ్‌లు రద్దవ్వడంతో బ్రాడ్‌కాస్టర్స్‌కు తీవ్ర నష్టాలు వచ్చాయి. నష్టపరిహారం చెల్లించాలని స్పాన్సర్స్ పీసీబీని డిమాండ్ చేస్తున్నారు.

---

### వరుసగా 4 ఓటములు..

## ఆర్‌సీబీ ప్లే ఆఫ్స్ చేరాలంటే..?



వుమెన్స్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్) 2025 సీజన్‌ను ఘనంగా ప్రారంభించిన డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) అనూహ్యంగా చతికిలపడింది. వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో ఓడి ప్లే ఆఫ్స్ అవకాశాలను సంక్లిష్టంగా మార్చుకుంది. బ్యాటింగ్ విభాగం మొత్తం ఎల్లిస్ పెర్రీ మీద ఆధారపడటం.. కెప్టెన్ స్మృతి మంధాన, రిచా ఘోష్ దారుణంగా విఫలమవ్వడం ఆర్‌సీబీ కొంపముంచుతోంది.

ముంబై ఇండియన్స్, యూపీ వారియర్స్ జట్లతో ఆర్‌సీబీ తృటిలో విజయాలను చేజార్చుకుంది. యూపీ వారియర్స్‌తో సునాయసంగా గెలవాల్సిన మ్యాచ్‌ను టై చేసుకున్న ఆర్‌సీబీ.. సూపర్ ఓవర్‌లో ఓటమిపాలైంది. కెప్టెన్‌గా మంధాన తీసుకుంటున్న నిర్ణయాలు జట్టుకు నష్టం చేస్తున్నాయి. గుజరాత్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన గత రెండు మ్యాచ్‌ల్లో ఆర్‌సీబీ కనీస పోటీ ఇవ్వలేకపోయింది.

**చివరి 2 మ్యాచ్‌లు గెలిచినా..?**

ఇప్పటి వరకు 6 మ్యాచ్‌లు ఆడిన ఆర్‌సీబీ 2 విజయాలు నమోదు చేసి -0.244 రన్‌రేట్‌తో పాయింట్స్ టేబుల్‌లో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. లీగ్ దశలో ఆర్‌సీబీ మరో రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడనుంది. యూపీ వారియర్స్‌తో శనివారం, ముంబై ఇండియన్స్‌తో మార్చి 11న తలపడనుంది. ఈ రెండు మ్యాచ్‌లు గెలిచినా ఆర్‌సీబీకి ప్లే ఆఫ్స్ బెర్త్ దక్కే అవకాశాలు లేవు. యూపీ, ముంబై, గుజరాత్ మ్యాచ్‌ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే ఆ జట్టు చివరి రెండు మ్యాచ్‌లు గెలవడంతో పాటు రన్‌రేట్‌ను మెరుగుపరుచుకోవాల్సి ఉంది. ఒక్క మ్యాచ్ ఓడినా.. ప్లే ఆఫ్స్ అవకాశాలు గల్లంతవుతాయి.

**ఢిల్లీ బెర్త్ ఖాయం..**

ఏడు మ్యాచ్‌ల్లో ఐదు విజయాలు నమోదు చేసిన ఢిల్లీ క్యాపిటల్స్.. టేబుల్ టాపర్‌గా కొనసాగుతోంది. ఆ జట్టు ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారు అయ్యింది. 6 మ్యాచ్‌లు ఆడి మూడేసి విజయాలు సాధించి గుజరాత్, ముంబై రెండు,మూడు స్థానాల్లో కొనసాగుతున్నాయి. లీగ్ దశ ముగిసిన తర్వాత టాప్-3లో నిలిచే జట్లు ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తాయి. అగ్రస్థానంలో నిలిచిన జట్టు నేరుగా ఫైనల్ చేరనుండగా.. రెండు, మూడు స్థానాల్లో నిలిచిన జట్ల మధ్య ఎలిమినేటర్ జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఫైనల్ ఆడుతోంది.

---

### టీమిండియాతో ఓటమి..

## వన్డేలకు గుడ్‌బై చెప్పిన స్టీవ్ స్మిత్



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో ఆస్ట్రేలియాకు షాక్ తగిలింది. భారత్ చేతిలో ఆరు వికెట్ల తేడాతో ఓటమి పాలైంది. దీంతో వన్డేలకు ఆ జట్టు సారథి స్టీవ్ స్మిత్ వీడ్కోలు పలికేశాడు. బ్యాటర్‌గా స్మిత్ (73) రాణించినా జట్టు మాత్రం విజయం సాధించలేకపోయింది. దీంతో 35 ఏళ్ల స్మిత్ అంతర్జాతీయ వన్డేలకు రిటైర్‌మెంట్ తీసుకుంటున్నట్లు ప్రకటించాడు. అయితే, టీ20లతోపాటు టెస్టుల్లో కొనసాగుతానని వెల్లడించాడు.

ప్రతి నిమిషం ఆస్వాదించా: స్మిత్

"జాతీయ జట్టు తరఫున ఆడటం ఎప్పుడూ గర్వకారణమే. వన్డేల్లో ప్రతి క్షణమూ ఆస్వాదించా. ఎన్నో అద్భుతమైన జ్ఞాపకాలు ఉన్నాయి. రెండు వరల్డ్ కప్ సభ్యుడిగా ఉన్నా. ఇప్పుడీ నిర్ణయంతో వన్డే ప్రపంచ కప్ 2027 కోసం జట్టును సన్నద్ధం చేసేందుకు ఆసీస్ మేనేజ్‌మెంట్‌కు అవకాశం వచ్చినట్లవుతుంది.

ఇప్పటికీ నాకు టెస్టు క్రికెట్ మొదటి ప్రాధాన్యం. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకున్నాం. వెస్టిండీస్, ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్లు ఉన్నాయి. టెస్టు క్రికెట్‌ను ఇంకా ఆడగలనని భావిస్తున్నా" అని స్మిత్ వెల్లడించాడు.

రెండు వరల్డ్ కప్ సభ్యుడు..

ఆస్ట్రేలియా తరఫున 2010లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన స్మిత్ ఇప్పటివరకు 170 వన్డేలు ఆడాడు. 12 సెంచరీలు, 35 అర్ధశతకాలతో 5,800 పరుగులు చేశాడు. బౌలర్గా గానూ 28 వికెట్లు పడగొట్టాడు. 116 టెస్టులు ఆడిన స్మిత్ 10,271 పరుగులు చేశాడు. 67 అంతర్జాతీయ టీ20ల్లో 1,094 పరుగులు చేశాడు. 2015, 2023 వన్డే ప్రపంచకప్లను నెగ్గిన ఆసీస్ జట్టులో స్మిత్ సభ్యుడు.

ఆసీస్ నుంచి రెండో ఆటగాడు..

ఇటీవల కాలంలో ఆసీస్ నుంచి వన్డేలకు వీడ్కోలు పలికిన రెండో ఆటగాడిగా స్మిత్ నిలిచాడు. ప్యాట్ కమిన్స్ గాయం కారణంగా స్మిత్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాడు. ఈ టోర్నీలో సెమీస్లోనే ఆసీస్ ఓటమిపాలు కావడంతో స్మిత్ ఇలాంటి నిర్ణయం తీసుకున్నాడు. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కాకముందే మార్కస్ స్టొయినిస్ అనూహ్యంగా వన్డేలకు రిటైర్‌మెంట్ ప్రకటించాడు. గాయం కారణంగా అతడు ఇలాంటి నిర్ణయం తీసుకున్నాడని అప్పట్లో వార్తలు వచ్చాయి.

చైతన్య రథం
సినిమా
గురువారం 6 మార్చి 2025 16

# ఎట్టకేలకు 'ఏజెంట్' వస్తున్నాడు!

అఖిల్ అక్కినేని హీరోగా సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఏజెంట్. సాక్షి వైద్య కథానాయిక. మమ్ముట్టి కీలక పాత్రలో నటించారు. స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన సినిమా విడుదలై సుమారు రెండేళ్లవుతోంది. ఈ సినిమా ఓటీటీ విడుదల కోసం సినీ ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు స్ట్రీమింగ్ డేట్ ప్రకటించినప్పటికీ అనివార్య కారణాల వల్ల వాయిదా వేస్తూ వచ్చారు. ఈ నేపథ్యం లోనే తాజాగా ఓటీటీ సంస్థ సోనీ లైవ్ ఏజెంట్ స్ట్రీమింగ్ డేట్స్‌పై క్లారిటీ ఇచ్చింది. మార్చి 14నుంచి తమ ప్లాట్ఫామ్ వేదికగా ఇది ప్రేక్షకులకు అందుబాటులో ఉండనుందని తెలిపింది. తెలుగుతోపాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో ప్రేక్షకులు వీక్షించవచ్చని చెప్పింది.

కథేంటంటే: రిక్కీ అలియాస్ రామకృష్ణ (అఖిల్) ఓ మధ్య తరగతి కుర్రాడు. స్పై కావడమే లక్ష్యంగా 'రా'లో చేరేందుకు మూడుసార్లు పరీక్ష రాసి విఫలమవుతాడు. చివరకు ఎథికల్ హ్యాకింగ్ నైపుణ్యాలతో ఏకంగా 'రా' చీఫ్ డెవిల్ అలియాస్ మహదేవ్ (మమ్ముట్టి) సిస్టంను హ్యాక్ చేసి.. అతని దృష్టిలో పడే ప్రయత్నం చేస్తాడు. మరోవైపు భారత దేశాన్ని నాశనం చేసేందుకు గాడ్ అలియాస్ ధర్మ (డినో మోరియా) చైనాతో కలిసి మిషన్ రాబిట్ పేరిట భారీ కుట్రకు ప్రణాళిక సిద్ధం చేస్తాడు. అయితే వీళ్ల కుట్రను చేధించి, మిషన్ రాబిట్‌ను ఢ్డుకునేందుకు మహదేవ్.. రిక్కీని రంగంలోకి దించుతాడు. రిక్కీని అంత పెద్ద మిషన్ కోసం మహదేవ్ ఎందుకు రంగంలోకి దింపాడు? ఆయన ఆదేశాల్ని పక్కకు పెట్టి రిక్కీ కొని తెచ్చుకున్న ప్రమాదాలేంటి? అసలు స్పై కావాలని రిక్కీ ఎందుకంత బలంగా కోరుకున్నాడు? అనే అంశాలతో సినిమాను నిర్మించారు.



# సెన్సార్ చిక్కుల్లో మార్కో



ఉన్ని ముకుందన్ ప్రధాన పాత్రగా వచ్చిన చిత్రం 'మార్కో'. గతేడాది థియేటర్లలో విడుదలైన సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ప్రస్తుతం ఇది ఓటీటీలోనూ అందుబాటులో ఉన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ చిత్రం చిక్కుల్లో పడింది. ఈ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్స్‌పై బ్యాన్ విధించాలని సీబీఎఫ్‌సీ రీజనల్ అధికారి నదీమ్ తుఫాలి కోరారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి సైతం విజ్ఞప్తి చేశారు.

"మార్కో' చిత్రానికి సీబీఎఫ్‌సీ (సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్) 'ఎ' సర్టిఫికెట్ ఇచ్చింది. పిల్లలు ఇలాంటి సినిమాలు చూడటానికి అనుమతించేటప్పుడు తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలనే ఉద్దేశంతో ఆ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. సర్టిఫికెట్ ఇవ్వడం వరకు మాత్రమే మా బాధ్యత. సెన్సార్‌షిప్‌తో మాకు ఎలాంటి సంబంధం లేదు. ఇది కుటుంబ ప్రేక్షకులు వీక్షించే సినిమా కాకపోవడంతో ఇప్పటికే ఈ సినిమా శాటిలైట్ హక్కులపై మేము నియంత్రణ విధించాం. దీంతో ఇది టీవీలో ప్రసారమయ్యే అవకాశం లేదు. ఓటీటీలోనూ దీనిని బ్యాన్ చేయాలని ఇప్పటికే ప్రభుత్వానికి విన్నవించాను" అని నదీమ్ మీడియాకు తెలిపారు.

ప్రతీకారం ప్రధానాంశంగా.. హింసకి పరాకాష్ట అనిపించే సన్నివేశాలతో సాగే కథతో 'మార్కో' తెరకెక్కింది. హనీఫ్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్‌గా ఇది రూపుదిద్దుకుంది. డిసెంబర్‌లో ఇది ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాలో హింసను తీవ్రస్థాయిలో చూపించారంటూ ఎన్నో విమర్శలు వచ్చాయి. దీనిపై ఉన్ని ముకుందన్ స్పందించారు. "మేము అనుకున్న దానిలో కేవలం 30శాతాన్ని మాత్రమే స్క్రీన్‌పైకి తీసుకురాగలిగాం. హింసను ప్రోత్సహించాలనుకోవడం లేదు. అనుకున్న కథను ప్రేక్షకులకు అర్థమయ్యేరీతిలో తీర్చిదిద్దాం. మానవ పరిణామంలో హింస ఎల్లప్పుడూ భాగమే. నేటి రోజుల్లో ప్రపంచ సినిమాలో హింస, యాక్షన్ భాగమైంది" అని తెలిపారు. ప్రేక్షకులు కూడా ఇలాంటి చిత్రాలను వీక్షించేందుకు ఆసక్తి చూపిస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం ఇది 'ఆహా' (తెలుగు), 'సోనీ లైవ్‌లో స్ట్రీమింగ్ అవుతోంది.

# మంచి కంటెంట్‌ను మళ్లీ మళ్లీ చూస్తారు



వెంకటేశ్, మహేశ్‌బాబు ప్రధాన పాత్రల్లో శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు'. సుమారు 12 ఏళ్ల తర్వాత మార్చి 7న మళ్లీ రీ రిలీజ్ అవుతుంది. ఈ నేపథ్యంలోనే నిర్మాత దిల్ రాజు మీడియాతో మాట్లాడుతూ.."మార్చి 7న ర్రీ రిలీజ్ చేస్తున్నందుకు సంతోషంగా ఉంది. ఇప్పటికే 10 థియేటర్లు ఫుల్ అయ్యాయి. ఓటీటీ ఫ్లాట్‌ఫామ్స్ రాణిస్తోన్న ఈ రోజుల్లో ప్రేక్షకులు థియేటర్లకు రావడానికి ఆసక్తి చూపించడం లేదనే స్టేట్‌మెంట్ ఎంతగానో ప్రచారంలో ఉన్న విషయం తెలిసిందే. మా సినిమా ఓటీటీలో, టీవీల్లోనూ ఇప్పటికే ఎన్నోసార్లు ప్రసారమైంది. అయినప్పటికీ రీ రిలీజ్‌లో వెండితెర వేదికగా దీనిని వీక్షించడానికి ప్రేక్షకులు ఆసక్తి చూపిస్తున్నారు. మంచి కంటెంట్ ఉంటే చూడటానికి ఆడియన్స్ ఎప్పుడూ ముందుంటారని దిల్ రాజు వ్యాఖ్యానించారు.

# రౌడీ జనార్ధనగా విజయ్..



టాలీవుడ్ సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ హీరోగా 12వ సినిమాని దర్శకుడు గౌతమ్ తిన్ననూరితో చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రం నుంచి రీసెంట్‌గానే వచ్చిన టైటిల్ టీజర్ 'కింగ్‌డమ్' భారీ హైప్‌ని తీసుకొచ్చింది. ఇక ఈ చిత్రం తర్వాత మరో యంగ్ దర్శకుడు రవికిరణ్ కోలతో మరో క్రేజీ ప్రాజెక్ట్‌ని విజయ్ చేయనున్నాడు. ఈ సినిమా కూడా అనౌన్సమెంట్‌తో మంచి హైప్‌ని అందుకోగా ఈ చిత్రం టైటిల్ ఇపుడు బయటకి వచ్చేసింది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత దిల్ రాజు నిర్మాణం వహిస్తుండగా తాను రీసెంట్‌గా జరిగిన ఇంటరాక్షన్‌లో విజయ్‌తో సినిమా "రౌడీ జనార్ధన" అనే టైటిల్‌తో రాబోతుంది అని రివీల్ చేసేసారు. దీనితో ఈ మాస్ అండ్ క్రేజీ టైటిల్ ఇపుడు అభిమానుల్లో సినీ వర్గాల్లో వైరల్‌గా మారింది. అలాగే అభిమానులు కూడా ఎగ్జైట్ అవుతున్నారు.

# అదే నాకు నచ్చదు..!



చాలామంది సెలబ్రిటీలు వారి జీవితాల్లో జరిగే ప్రతి విషయాన్నీ సోషల్ మీడియాలో పంచుకుంటుంటారు. వారు తినే ఆహారంనుంచి ఖాళీ సమయాల్లో ఎలా గడుపుతారన్న అంశంవరకు ప్రతీది వివరిస్తుంటారు. అయితే, యామీ గౌతమ్ మాత్రం తాను ఇందుకు పూర్తి భిన్నమని అంటోంది. మన వ్యక్తిగత జీవితం లోని ప్రతీ చిన్న విషయాన్నీ ప్రజలకు చెప్పాల్సిన అవసరం లేదంటోంది. "సోషల్ మీడియా గురించి, ప్రస్తుత పరిస్థితుల గురించి నాకు బాగా తెలుసు. నాకూ సోషల్ మీడియా అకౌంట్ ఉంది. కానీ నేను బ్రేక్‌ఫాస్ట్ ఏం చేశాను.. జిమ్‌లో గాయపడ్డాను... ఇలాంటి చిన్న విషయాలను అందరితో షేర్ చేసుకోను. నేను వ్యక్తిగత విషయాలను బయటకు చెప్పను. అలా పంచుకోవడం నాకు నచ్చదు. అంత అవసరం లేదని నా అభిప్రాయం. నా గురించి ప్రజలు ఆలోచించాలని నేను కోరుకోవడం లేదు. వాళ్లకు ఎంత తక్కువ తెలిస్తే.. నేను పోషించే పాత్రకు ప్రేక్షకులు అంత ఎక్కువ కనెక్ట్ అవుతారు" అన్నారు. తన కుమారుడి గురించి మాట్లాడుతూ.. వాడిని మీడియాకు దూరంగా పెంచాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అది తాను తీసుకున్న వ్యక్తిగత నిర్ణయమన్నారు. అతడు ఒక సెలబ్రిటీ కుమారుడిలా కాకుండా సాధారణంగా పెరగాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. టెలివిజన్లో ప్రకటనలతో ఎంతో పాపులారిటీ సొంతం చేసుకున్నారు నటి యామీ గౌతమ్. 'నువ్విలా'తో తెలుగు ప్రేక్షకులను పలకరించి, ఆ తర్వాత పలు బాలీవుడ్ సినిమాలతో హిట్లు అందుకున్నారు. అదే సమయంలో 'గౌరవం', 'యుద్ధం', 'కొరియర్ బాయ్ కల్యాణ్' చిత్రాలతో టాలీవుడ్ ప్రేక్షకులను అలరించారు.

# జైలనే అనుకున్నా..

ఈ వేసవికి అంటే మే 1న 'రెట్రో'తో ప్రేక్షకుల ముందుకురానున్నాడు హీరో సూర్య. కార్తీక్ సుబ్బరాజ్ తెరకెక్కిస్తోన్న ఆ చిత్రమే రెట్రో. ఈ నేపథ్యంలో సినిమా యూనిట్ షూటింగ్ సమయంలో జరిగిన సరదా సంఘటనలను పంచుకున్నారు. సూర్య ఎన్నోసార్లు సెట్‌ను గుర్తుపట్టలేకపోయాడట. సినిమా కోసం వేసిన జైలు సెట్ గురించి ఓ ఇంటర్వ్యూలో సూర్య మాట్లాడారు. "చైన్నైలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో రెట్రో కోసం పెద్ద జైలు సెట్ ఏర్పాటు చేశారు. లైబ్రరీ, వంటగది అన్నిటినీ ఆర్ట్ డిపార్ట్మెంట్ వాళ్లు అద్భుతంగా తీర్చిదిద్దారు. అందులో ఐదు రోజులు ఓ పాట చిత్రీకరించారు. ఆ ఐదు రోజులు నిజంగా జైల్లో ఉన్నట్లు అనిపిం చింది. ఆ పాటలో డాన్స్ మూమెంట్స్ కూడా బాగుంటాయి" అన్నారు. ఈ చిత్రంలో అన్ని భావోద్వేగాలుంటాయని సూర్య చెబుతున్నాడు. ప్రస్తుతం 'రెట్రో' నిర్మాణానంతర పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రేమ, వినోదం, యాక్షన్ అంశాలతో నిండిన ఆసక్తికర కథతో ముస్తాబైన చిత్రమిది. ఇందులో సూర్య మునుపెన్నడూ చేయని శక్తిమంతమైన పాత్రలో కనువిందు చేయనున్నారు. ఇటీవల విడుదలైన టీజర్, పాటలు ఆకట్టుకుంటున్నాయి.

